ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
08-11-2025

సంపుటి : 47 సంచిక : 15

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## మినిట్‌మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

### శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా

**కాలిఫోర్నియా:** అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్‌మ్యాన్-3' అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన

2



## రైతులకు అండగా

# కూటమి ప్రభుత్వం

రాష్ట్రంలో ఏ ఒక్కరైతూ అధైర్యపడొద్దు.. ఆత్మహత్యలు చేసుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పంటల బీమా ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వం చెల్లించలేదని ధ్వజ మెత్తారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రీమియం సకాలంలో చెల్లించామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.

- పంట నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి సాయం
- సకాంలో బీమా ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకున్నాం
- పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రత్యేక చర్యలు
- పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా
- రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసేలాచర్యలు
- కరువును శాశ్వతంగా తరిమేలా ప్రణాళికలు
- ఆచార్య ఎన్‌జి రంగా జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు



**గుంటూరు, (నినాదం):** ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతును ఆదుకునేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మొన్నటి తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం. మేం వచ్చాక పంటల బీమా చెల్లించి రైతులకు అండగా నిలిచాం. పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నాం. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తున్నాం అని వివరించారు. జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశాం. కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. తరచుగా వచ్చే తుపాన్ల వల్ల కూడా రైతులు నష్టపోతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రాజెక్టుల నిర్వాహణని గాలికొదిలేశారని, కనీసం గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. 2014 నుంచి 2019 మధ్యలో వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ 6 శాతం పైగా పెరిగిందని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్డీపీ మళ్లీ పడిపోయిందని ఆక్షేపించారు. రైతులకు పంటల బీమా చెల్లింపులో

➤2వ పేజిలో..

## విమెన్ క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారం

- గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలం
- సిఎం చంద్రబాబుతో భేటీ అయిన శ్రీచరణి, మిథాలీ
- క్రికెటర్లను అభినందించిన సిఎం చంద్రబాబు, లోకేశ్
- గన్నవరం విమనాశరయంలో మంత్రుల ఘనస్వాగతం





## నిధులు అందుబాటులో ఉన్నా

# నిర్లక్ష్యమా

### అధికారుల తీరుపై డిప్యూటి సిఎం పవన్ అసహనం

**అమరావతి (నినాదం):** తన శాఖలోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితిపై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట ప్రాజెక్టును ఈ కొత్త టెక్నాలజీకి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కీ నిధులతో ప్లలె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్ మరియు స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, గోకులాలు మరియు డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## విమానయాన రంగంపై షట్‌డౌన్ తీవ్ర ప్రభావం

- సిబ్బంది కొరతతో వందలాది విమానాల రద్దు
- గంటల తరబడి విమానాల రాకపోకలకు ఆలస్యం


➤ మిగతా 2వ పేజిలో..




## ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి,

# నా మిత్రుడు

- 2026లో భారత్‌లో పర్యటిస్తా
- వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, (నినాదం):** అమెరికా- భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు. అలాగే, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా, వచ్చే ఏడాది తాను భారత్‌ను సందర్శించే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌తో వాణిజ్య చర్చలపై విలేకరులు ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మోదీతో తన చర్చలు అద్భుతంగా సాగుతున్నాయని ట్రంప్ సమాధానం చెప్పారు. ప్రధాని మోదీ రష్యా నుంచి ఇంధన కొనుగోలును చాలా వరకు ఆపేశారు. ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం. మోదీ గొప్ప వ్యక్తి. ఆయన నాకు మిత్రుడు,

2వ పేజిలో..

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో

# క్వాంటమ్ కంప్యూటింగ్

- రూ.1,772 కోట్లతో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు!
- 1,200 క్యూబిట్ సామర్థ్యముతో నిర్మాణం
- 50 ఎకరాలు కేటాయించిన సీఆర్డీఎ
- జనవరి నాటికి కార్యకలాపాలకు సిద్ధం!?

**అమరావతి (నినాదం):** ప్రముఖ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్ స్థాపనకు శ్రీకారం చుట్టింది. ఏకంగా రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. క్వాంటం వ్యాలీ భవనానికి ఆనుకుని 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో

2వ పేజిలో..




## వెలిగొండ అసంపూర్తిపై

# మంత్రి ఆవేదన

- గతంలో ప్రాజెక్ట్ జాతికి అంకితం అంటూ జగన్ మోసం
- ఫీడర్ కెనాల్‌ను పరిశీలించిన మంత్రి నిమ్మల



2

## ఆఫ్ఘన్-పాక్ సరిహద్దులో

# కాల్పుల మోత

### ఐదుగురు పౌరుల మృతి



2

## ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా
- బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా
- విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు
- ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి
- రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు
- ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు



**హైదరాబాద్, (నినాదం)** ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు

2వ పేజిలో..


## సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్

# రాజకీయాలు

- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

**న్యూఢిల్లీ, (నినాదం):** బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్

2వ పేజిలో..



## ఆఫ్ఘన్-పాక్ సరిహద్దులో
# కాల్పుల మోత

**కాందహార్ ప్రావిన్స్:** ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరుగుతున్న తరుణంలోనే గురువారం సరిహద్దుల్లో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు ఆఫ్ఘన్ పౌరులు మరణించగా, మరో ఆరుగురు గాయపడ్డారు. ఈ కాల్పులకు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇరు దేశాలు ప్రకటనలు విడుదల చేశాయి. ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్ ప్రావిన్స్‌కు చెందిన స్పిన్ బోల్డాక్ జిల్లా ఆసుపత్రి అధికారి ఈ వివరాలను వెల్లడించారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ వైపు ప్రాణనష్టంపై తక్షణ సమాచారం అందుబాటులో లేదు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో పాకిస్థాన్‌తో మూడో విడత చర్చలు ప్రారంభమైన సమయంలోనే పాక్ దళాలు తమపై కాల్పులు జరిపాయని తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఆరోపించారు. "చర్చల బృందానికి గౌరవం ఇచ్చి, పౌర నష్టాన్ని నివారించేందుకు మా దళాలు సంయమనం పాటిస్తున్నాయి" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. "ఆఫ్ఘన్ వైపు నుంచి వచ్చిన ఆరోపణలను మేము తోసిపుచ్చుతున్నాం. ఆఫ్ఘనిస్థాన్ వైపు నుంచే కాల్పులు ప్రారంభమయ్యాయి. మా భద్రతా దళాలు బాధ్యతాయుతంగా, పరిమితంగా స్పందించాయి" అని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కాల్పులు సుమారు 10 నుంచి 15 నిమిషాల పాటు జరిగినట్లు స్థానిక అధికారులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని, కాల్పుల విరమణ అమలులో ఉందని పాకిస్థాన్ ధ్రువీకరించింది. ఇరు దేశాల మధ్య ఘర్షణలను నివారించేందుకు టర్కీ వేదికగా శాంతి చర్చలు జరుగుతున్నాయి. అయితే కాల్పుల విరమణ ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకోవడంలో గత వారం చర్చలు ప్రతిష్ఠంభనలో పడ్డాయి. పాకిస్థాన్‌లో దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) వంటి ఉగ్రవాద గ్రూపులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తోంది. గత అక్టోబర్‌లో జరిగిన ఘర్షణల్లో ఆఫ్ఘన్ వైపు 50 మంది పౌరులు మరణించగా, పాకిస్థాన్‌కు చెందిన 23 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో తాజా ఘటన మరోసారి ఆందోళన కలిగిస్తోంది.

## విమానయాన రంగంపై షట్‌డౌన్ తీవ్ర ప్రభావం

**చికాగో:** అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరగడంతో దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తమ ప్రయాణాలను రీ షెడ్యూల్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా దేశంలోని రద్దీ ఎక్కువగా ఉండే 40 ప్రాంతాల్లో విమాన సర్వీసులను 10 శాతం వరకు తగ్గించాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నాటికి 750కి పైగా విమాన సర్వీసులను ముందుగానే రద్దు చేసినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌అవేర్ వెల్లడించింది. ప్రముఖ విమానయాన సంస్థ అమెరికన్ ఎయిర్‌లైన్స్ రోజుకు 220 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించగా, డెల్టా ఎయిర్‌లైన్స్ శుక్రవారం 170 సర్వీసులను, సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ 100 సర్వీసులను నిలిపివేసినట్లు తెలిపాయి. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, విమానాశ్రయ భద్రతా సిబ్బంది సహా వేలాది మంది కీలక ఉద్యోగులకు జీతాలు అందడం లేదు. దీంతో సిబ్బంది కొరత ఏర్పడింది. చాలామంది అనారోగ్య కారణాలతో సెలవులు పెడుతుండటంతో ఏటీసీ సేవలకు అంతరాయం కలుగుతోంది. ఇప్పటికే గురువారం 6,400కు పైగా విమానాలు ఆలస్యంగా నడవగా, 200 సర్వీసులు రద్దయ్యాయి. బోస్టన్, నెవార్క్ విమానాశ్రయాల్లో ప్రయాణికులు రెండు గంటలకు పైగా, షికాగో, వాషింగ్టన్ ఎయిర్‌పోర్టుల్లో గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చింది. "ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందే మేల్కోవడం మంచిదని భావిస్తున్నాం. పరిస్థితులు దిగజారకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం" అని ఎఫ్ఏఏ అడ్మినిస్ట్రేటర్ బ్రయాన్ బెడ్‌ఫోర్డ్ తెలిపారు. కొన్ని వారాల్లో థ్యాంక్స్‌గివింగ్ సెలవులు రానున్న నేపథ్యంలో ప్రయాణాల రద్దీ మరింత పెరగనుంది. ఈ సమయంలో విమానాల రద్దు ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయనుంది. అట్లాంటా, డెన్వర్, చికాగో, హ్యూస్టన్, లాస్ ఏంజిల్స్ వంటి ప్రధాన విమానాశ్రయాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. అయితే, విమాన ప్రయాణాలు సురక్షితమేనని, ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రవాణా శాఖ కార్యదర్శి సీన్ డఫీ భరోసా ఇచ్చారు. కాగా, తన 35 ఏళ్ల సర్వీసులో ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని, ప్రభుత్వ షట్‌డౌన్‌ల విషయంలో ఇది ఒక కొత్త అనుభవమని బెడ్‌ఫోర్డ్ వ్యాఖ్యానించారు.

## వెలిగొండ అసంపూర్తిపై
# మంత్రి ఆవేదన

**ఒంగోలు:** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి 1996లో సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారని, 30 ఏళ్లుగా ప్రాజెక్టు నిర్మాణం జరగడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ప్రతి 15 రోజులకి ఒక సారి సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణంపై రివ్యూ చేస్తున్నారని, 2026 కల్లా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం అని చెప్పారు. నేడు ఇటీవల మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును వైఎస్ జగన్ జాతికి అంకితం అంటూ ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చేశారని ఆయన విమర్శించారు. ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు. మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి మంత్రి నిమ్మల ఈరోజు పరిశీలించారు. ప్రాజెక్టు పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జంట సొరంగాల్లోకి వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని, ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణం డిజైన్స్ అప్రూవల్ చేయాలని సూచించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, 3 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం రూ.456 కోట్లతో టెండర్లు పిలిచాం అని, ఈ నెలలో ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నాం అని మంత్రి నిమ్మల తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు పగలు, రాత్రి పనులు జరుగుతున్నాయి. వెలిగొండ నిర్మాణం పూర్తి కాకుండానే గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ ప్రారంభించారు. తల్లినీ, చెల్లిని మోసం చేసిన ఆయనకి ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చెయ్యడం లెక్కకాదు. జగన్ చర్యలు హాస్యాస్పదం. జగన్ మానసిక పరిస్థితి విచిత్రంగా ఉంది. జగన్ ప్రభుత్వంలో నిర్వాసితులకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. హంద్రీనివా రాయలసీమకి జీవనాడి. 2025లోనే హంద్రీనివా ప్రాజెక్టు పూర్తి చేశాం' అని మంత్రి నిమ్మల గుర్తు చేశారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ఇబ్బంది లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. కౌలు రైతులు ఎక్కువ భూమిలో వ్యవసాయం చేస్తున్నారని.. నష్టాలు వస్తే ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతితో పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు ఒకే రోజు రావటం చరిత్ర అని అభివర్ణించారు. ఆచార్య ఎన్జీ రంగా 33 ఏళ్ల వయస్సులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. 1964లో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్‌లో ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని కీర్తించారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగుచోట్ల ఎంపీగా గెలిచిన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగాది అని ప్రశంసించారు. స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొన్న ప్రముఖుల్లో ఎన్జీ రంగా ఒకరని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు. కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్‌తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగు పార్లమెంట్ స్థానాల్లో ఎంపీగా గెలిచిన అరుదైన వ్యక్తి ఎన్జీ రంగా అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పీహెచ్డీ కోసం పని చేశామని ఉద్ఘాటించారు. దేశం కోసం పిల్లలు వద్దనుకుని జీవించిన రంగా దంపతులు ఆదర్శనీయులని కొనియాడారు. తాను మొదటి సారి మంత్రి అయిన సందర్భంగా ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రజల కోసం రైతు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. తాను ఐటీని ప్రోత్సహించి ఎందరో రైతు బిడ్డలను ఐటీ ఉద్యోగాల వైపు వెళ్లేలా చేశానని నొక్కిచెప్పారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం పెంచటంపై పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు ఆదాయం పెరగాలంటే ఖర్చులు తగ్గాలి, దిగుబడి పెరగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం కోసం రూ.3 వేల కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు

ఆయన నన్ను అక్కడికి రావాలని ఆహ్వానించారు. నేను తప్పకుండా వెళ తాను. పర్యటనను ఖరారు చేస్తామని అన్నారు. తాను భారత్‌కు వెళతానని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో వచ్చే ఏడాది వెళ్లే అవకాశం ఉందా? అని విలేకరులు అడిగారు. దీనికి ట్రంప్ బదిలిస్తూ ' అవును, వచ్చే ఏడాది ఉండొచ్చు' అని సమాధానం చెప్పారు. వాస్తవానికి భారత్?లో జరగాల్సిన క్వాడ్ మీటింగ్‌కు ట్రంప్ రావాల్సి ఉంది. అయితే ట్రంప్ ఇకపై క్వాడ్ సమ్మిట్ కోసం భారత్‌కి రాకపోవచ్చని అన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక వ్యాసంలో పేర్కొంది. భారత్‌తో వాణిజ్య సుంకాల (టారిఫ్) వివాదాల నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు ఆ రిపోర్ట్ తెలియజేసింది. అయితే ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ సానుకూల దిశలో సాగుతున్నాయనే సంకేతంగా భావించవచ్చు. ప్రస్తుతం భారత్ – అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్నాయి. ఈ క్రమంలో ట్రంప్ నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అదనంగా 25 శాతం సుంకాలని విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాను ఆర్థికంగా ఒంటరి చేయాలని భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలను విధించారు. అయితే, తాజాగా భారత్ రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఇటీవల ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతే కాకుండా, ఆగిపోయిన వాణిజ్య చర్చలు కూడా ఫలప్రదంగా సాగుతున్నట్లు వెల్లడించారు. దీపావళి రోజు కూడా మోదీకి కాల్ చేసి ట్రంప్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రష్యా చమురు కొనుగోలు, వాణిజ్యంపై చర్చించినట్లు ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. అధ్యక్షుడు ట్రంప్ భారత్-అమెరికా సంబంధాలపై సానుకూలంగా ఉన్నారని, వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడారని ధృవీకరించారు. అయితే రష్యా నుంచి భారత్ ఇంధన కొనుగోళ్లను తగ్గించుకుంటుం దన్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నెల ప్రారంభంలో స్పందించింది. తమ దేశం ఇంధన విధాన నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలు, వినియోగదారుల సంక్షేమం ఆధారంగా మాత్రమే ఉంటాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్

ఉన్న ప్రత్యేక భవనంలో మైక్రోసాఫ్ట్ ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి, ఈ భవనానికి క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ 50 ఎకరాలు కేటాయించింది. ప్రభుత్వ ప్రకటన మేరకు క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ జనవరి 1, 2026 నాటికి కార్యకలాపాలకు సిద్ధంగా ఉంటుంది. ఇది దేశీయ, విదేశీ క్లయింట్‌లకు సేవలందించడానికి దశలవారీగా 90,000 చదరపు అడుగుల అంతర్నిర్మిత ప్రాంతంలో సూపర్ కంప్యూటర్‌లను ఉంచనుంది. 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ఇప్పటికే ఐబీఎం సంస్థ ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.'అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్'ను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూపొందించింది. ఇది జనవరి 1, 2029 నాటికి ఈ రంగంలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటం టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, సిలికాన్ వ్యాలీ తరహాలో శక్తివంతమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై దృష్టి సారించడానికి అమరావతిని దేశంలోని మొట్టమొదటి క్వాంటం వ్యాలీగా మార్చడం ఈ ప్రకటన లక్ష్యం. మరోవైపు క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్ని సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. జపాన్‌కు చెందిన ఫుజిసు 64 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ కింద అందించే నిధులకు మరో 50 శాతం వెచ్చించి ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తెచ్చింది. క్వాంటమ్ వ్యాలీలో పరిశోధనలకు దశల వారీగా 90 లక్షల చదరపు అడుగుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వం యోచిస్తుంది. ప్రస్తుతం నిర్మించనున్న ఐకానిక్ టవర్ వల్ల 40 వేల చదరపు అడుగులు అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు దేశంలోనే మొట్టమొదటి ఫుల్ స్టాక్ క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌ను స్థాపించడానికి ప్రభుత్వంతో సహకరించడానికి ఐబీఎం ఇప్పటికే తేసీఎస్, ఎల్ఎన్టీ లతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ఇటీవల జరిగిన క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్‌లో ఐబీఎం దాని తాజా 156-క్విట్ హెరాన్ ప్రాసెసర్ మోడల్‌ను కూడా ప్రదర్శించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటం సైన్స్, దాని అనువర్తనాలపై అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి ఇప్పటికే 2025 ను అంతర్జాతీయ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ సంవత్సరంగా ప్రకటించింది. క్వాంటం అనేది గేమ్-ఛేంజింగ్ టెక్నాలజీ. ఇది 2030 నాటికి వేగంగా అభివృద్ధి చెందనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.

# సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్‌ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ÷-లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రోజుకో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తరాలు రాస్తున్నారని.. సొంత ప్రభుత్వంపై ముఖ్యమంత్రికి పట్టు లేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ హయాంలో క్రైం రేటు పెరిగిందన్నారు. కమిషన్ల కోసం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో సీఎం సమీక్షలు చేస్తున్నారని మాజీమంత్రి ఆరోపించారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. నవీన్ యాదవ్ తమ్ముడు వెంకట్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని ఆరోపించారు. ప్రధాని చెప్పిన ఆర్ఆర్ టాక్స్‌పై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎప్పుడు వచ్చింది? ముస్లింలు ఎప్పుడు నుంచి ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ లేకుంటే.. ముస్లింలు లేరన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ అన్యాయమన్నారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

# వ్యోమగామి శిక్షణకు ఎంపికైన నిడదవోలు యువతి

### 2029లో అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్న కైవల్య - ఫ్లోరిడాలో నాలుగేళ్ల పాటు కొనసాగనున్న శిక్షణ

అమరావతి: ఏపీకి చెందిన ఓ యువతి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కుంచల కైవల్య రెడ్డి, అమెరికాలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణకు ఎంపికైంది. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా, కేవలం 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఒకరిగా నిలవడం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్ల పాటు కొనసాగనుంది. దీనిని విజయవంతంగా పూర్తి చేసిన వారు 2029లో అంతరిక్ష యాత్రకు వెళ్లనున్నారు. ఈ యాత్రలో భాగంగా వ్యోమగాములు భూమి నుంచి 300 కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలో పరిభ్రమించనున్నారు. మొత్తం 5 గంటల పాటు సాగే ఈ మిషన్‌లో సుమారు 3 గంటల పాటు జీరో గ్రావిటీలో గడుపుతారు. కైవల్యకు నాసా మాజీ వ్యోమగామి, 224 రోజులు అంతరిక్షంలో గడిపిన విలియం మెక్‌ఆర్థర్, బ్రెజిల్ తొలి వ్యోమగామి మార్కోస్ పోంటెస్ వంటి ప్రముఖ నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. కైవల్య రెడ్డి తండ్రి కుంచాల శ్రీనివాసరెడ్డి, నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

ఆమె తల్లి విజయలక్ష్మి గృహిణి. తనకు చిన్నప్పటి నుంచే అంతరిక్షం, ఖగోళ శాస్త్రంపై ఆసక్తి ఉండేదని కైవల్య తెలిపింది. భవిష్యత్తులో జర్మనీలో ఆస్ట్రోఫిజిక్స్ చదివి ఖగోళ శాస్త్రవేత్త కావాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది. 17 ఏళ్లకే ఈ ఘనత సాధించిన కైవల్య, గతంలోనూ తన ప్రతిభను చాటుకుంది. 2023లో నాసా ఆధ్వర్యంలో జరిగిన 'అంతర్జాతీయ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం' కు కూడా ఎంపికైంది. ఆ కార్యక్రమంలో భాగంగా ఆమె అమెరికాలోని అలబామాలో 15 రోజుల పాటు శిక్షణ పొందింది. సైన్స్ పట్ల ఆమెకున్న ఆసక్తి, పట్టుదలే ఈ అరుదైన అవకాశాలను అందిస్తున్నాయని పలువురు అభినందిస్తున్నారు.

## విమెన్ క్రికెటర్ శ్రీచరణికి
# రూ.2.5 కోట్ల నగదు పురస్కారం


**అమరావతి:** వన్డే ప్రపంచకప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం, మహిళా క్రికెటర్ శ్రీచరణిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారాన్ని ప్రకటించింది. ఆమెకు గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది. ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ శుక్రవారం ఉదయం సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారు కలిశారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఇరువురికి మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం, మంత్రి అభినందించారు. ఆపై శ్రీచరణి, మిథాలితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీచరణి పంచుకున్నారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళలు సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ టీమ్ విన్నర్ శ్రీచరణికి ఘన స్వాగతం లభించింది. శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీలు, మంత్రులు, శాప్ ఛైర్మన్ కలిసి శ్రీచరణి, మిథాలి రాజ్‌ను వెంటపెట్టుకుని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అయితే గన్నవరం నుంచి బెంజ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఏసీఏ మొదట భావించింది. ముఖ్యమంత్రితో భేటీ నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీని రద్దు చేశారు. చంద్రబాబును కలిసిన తర్వాత మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంను సందర్శించేందుకు శ్రీచరణి బయలుదేరి వెళ్లారు. అలాగే.. నేడు సొంత జిల్లా కడపకు శ్రీచరణి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రక్రికెట్ అసోషియేషన్ సౌజన్యంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్.. శ్రీచరణిని ఘనంగా సత్కరించనుంది. క్రికెటర్ శ్రీచరణి శుక్రవారం ఉదయం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అందరి అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. కుటుంబం నుంచి నాకు చక్కటి ప్రోత్సాహం ఉంది. మా మామ నన్ను క్రికెట్ ఆడించేవారు. నేను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందాను. ఇది మొదటి అడుగు మాత్రమే.. ముందు చాలా ఉంది. ప్రధాని మోదీని కలిసినప్పుడు భవిష్యత్ కార్యాచరణపై సలహాలిచ్చారని అన్నారు.

# మినిట్‌మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది. ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని, ఇందులో ఎలాంటి అణు వార్‌హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించబోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు. మినిట్‌మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించగలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోంది. ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇది ఒక నగరంపై పడితే 10-15 కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదైపోతుంది. ఇటీవల, ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 100-400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్-3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు.అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మోసే నడపండని సీఎం అన్నారు.



BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా KODADA బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 07.02.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, Door No.12-1/1/A/3,
Beside NRI College, Sanath Nagar,
Miryalaguda Road, Kodada,
Suryapet District, Telangana State,
Pin – 508206.
Phone No - 08683250150.
Email id : mgkod2142@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ఖాళీ చేయు ప్రకటన

... ఆస్తి షెడ్యూల్: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం వద్ద సర్వే నెం.111లోని 105.60 చ.గ.ల విస్తీర్ణం, ప్లాట్ నెం.2 దక్షిణ భాగంలోని భాగంపై ఇం.నెం.10-104/10/6 యొక్క యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ 2 దక్షిణ భాగంలోని ఒక భాగం, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ 2 దక్షిణ భాగంలోని ఒక భాగం.

తేదీ : 06/11/2025
ప్రదేశం : హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు

IN THE COURT OF THE HON'BLE XIX SENIOR CIVIL JUDGE,
CITY CIVIL COURT AT SECUNDERABAD
O.S.No. 358 of 2025
(UNDER ORDER XXXVII CIVIL PROCEDURE CODE)

Between:
Sri Tadepalli Venkata Ramesh
Partner in M/s. T.V.N.Enterprises ........Plaintiff
AND
M/s.Servomax Ltd,
Rep by its Directors and others ............Defendants

To,
D1. M/s.Servomax Ltd,Rep by its Directors,
D2. Sudhir Bobba S/o. Late Sivaji Rao, Aged about 48 years, Occ: Director of Servomax Ltd
D3. Reena Gorle D/o.Balaji Babu Aged about 32 years, Occ: Director of Servomax Ltd
D4. Udaya Bhaskar Bobba S/o.Not Known, Aged about Major, Occ: Director of Servomax Ltd
All Having office at Plot No. 1269, 4th Floor, Road No.36, Jubilee Hills, Hyderabad-500033.

Notice/Summon

Please take notice that my client/plaintiff have filed the above suit for recovery of money and interest under Order XXXVII r/w Sec.26 of C.P.C against all of you. That by the order of the Hon'ble Court dated:- 31.10.2025, it is informed to all the defendants that the above case stands posted to 01-12-2025 and all of you are required to appear either in person or through Counsel before the Hon'ble Court on 01-12-2025 at 10:30 A.M.

Please learn that if none appears, the Hon'ble court may decide the matter on merits in your absence.

Hence, this notice as per direction of Hon'ble Court."

YOGESH AGARWAL , ADVOCATE
#111, Renuka Shakti Apartment,
Opp.Bharatiya Vidya Bhavan,
King Koti Road, Hyderabad- 500029
Phone No. 9293100653
agarwalyogesh106@gmail.com

IN THE COURT OF THE HON'BLE I Addl. SENIOR CIVIL JUDGE, AT KUSHAIGUDA MEDICHAL MALKAJGIRI DISTRICT
O.S. No. 781 OF 2025

BETWEEN
1. Sri Shavagoni Venkatesh Goud s/o late Shavagoni Bikshapathi aged 50 years Occ: business R/o H No. 12-50/1, Beerappagadda uppal Hyderabad - 500039, Telangana, Aadhaar NO. 9316 8078 8495
2. Smt. Ch Vijaya Laxmi w/o CH Nagaraju aged about 53 years Occ: house hold R/o 12-1-/C/53/54 Satya Nagar, Lalapet secunderabad Hyderabad Telangana -500017
3. Shavagoni Bharathama w/o late Bikshapathi aged 70 years Occ: house hold R/o 2-12-97/D, Beeappagadda Uppal, Hyderabad -500039 ...Plaintiffs
And
All concerned. And MRO Uppal mandal .... Defendants

Please take notice that the above plaintiffs ( son, daughter, wife) herein has filed a suit for declaring the plaintiffs as legal heir of LATE Sri. Shavagoni Bikshapathi s/o late Sri S. Ettaiah instituted against all concerned the court hereby summoned all concerned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 02nd December, 2025 at 10:30 O' clock in the forenoon to answer the claim, and further your all are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense; Take notice that in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence.

///By order of the Hon'ble Court///
P N Praveen Kumar & B Mukesh Goud, Advocates/Partners
Juslex Lawfirm, Advocates Office at Flat No. 514 B Block, Royal Pavillon Apartment, Ameerpet Road, Punjagutta Colony, Hyderabad 500016 Telangana and also at H No. 7-1-277/336-70/C Sanjeev Reddy Nagar Colony Hyderabad 500038 cell No. 9848949008., praveenvakil@gmail.com, juslex.lawfirm@gmail.com

HINDUJA HOUSING FINANCE LIMITED
CIN U65922TN2015PLC100093, www.hindujahousingfinance.com
అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
ప్రదేశం: కరీంనగర్, తేది: 08.11.2025
సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

SMFG Grihashakti
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన
(https://BidDeal.in and https://www.grihashakti.com) సాయి రామ్, మొబైల్ నెం.7032999880, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.com కు సంప్రదించవచ్చును.
ప్రదేశం: వరంగల్, తెలంగాణ
తేది: 04.11.2025
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Bank of India BOI
ఆర్మూర్ బ్రాంచ్
అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
తేది: 07.11.2025
ప్రదేశం: ఆర్మూర్
సం/- అధీకృత అధికారి, (బ్యాంక్ ఆఫ్ ఇండియా)

Bank of Baroda
మెహదీపట్నం బ్రాంచ్
ఫోన్: 040-23421651, 23421652, ఇ-మెయిల్: mehdip@bankofbaroda.com
స్వాధీనతా నోటీసు
తేది: 03.11.2025
ప్రదేశం: హైదరాబాద్
చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అర్బన్ బ్యాంక్ చైర్మన్

**కరీంనగర్, నవంబర్ 7(నినాదం) :** ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్, జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కర్ర రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించగా, కర్ర రాజశేఖర్ బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా , వినియోగదా రులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించా లని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల కాంపౌండ్‌కు అడ్డంకులు

**పరిశీలించిన కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**
**ప్రభుత్వ భూమి అంటున్న అధికారులు**
**తమకు పట్టాలు ఉన్నాయ్ అంటున్న ప్రైవేట్ వ్యక్తులు**
**పోలీసుల సహాయంతో ట్రంచ్ కొట్టిన అధికారులు**

**మహాదేవపూర్, నవంబర్7 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అడ్డంకులు వచ్చాయి. 463 సర్వేనంబర్ ప్రభుత్వ భూమిని అధికారులు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ట్రంచ్ కొట్టిస్తుండగా 464 సర్వే నెంబర్ వ్యక్తులు ఇది మా భూమి అని తమకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయని మా భూముల్లో ఎలా ట్రంచ్ కొడతారని స్థానిక తహసిల్దార్ ను నిలదీయగా తహసిల్దార్ కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ కు విషయం తెలుపగా అక్కడికి చేరుకున్న సబ్ కలెక్టర్ డాక్యుమెంట్లను పరిశీలించి ఇది 463 సర్వే నెంబర్ అని ఇది ప్రభుత్వ భూమి అని మీది 464 సర్వేనెంబర్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ఉన్నాయని ఈ భూమిపై మీకు ఎలాంటి హక్కులు లేవని ఏదైనా ఉంటే మీరు ఖితపూర్వకంగా దరఖాస్తు చేస్తే పరిశీలిస్తామని బాధితులకు వివరించారు. స్థానిక సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెండవ ఎస్ ఐ సాయి శశాంక్ తో పాటు పోలీసులు కస్తూర్బా పాఠశాల వద్దకు చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రత ఏర్పాట్లు చేశారు

**ప్రభుత్వ భూమిపై ప్రైవేటు వ్యక్తుల పొజిషన్**

463 సర్వేనంబర్ ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉండి సర్వేయర్ తో గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలించడం ఆ భూమిలో 464 సర్వే నెంబర్ వ్యక్తులు పొజిషన్లో ఉండటం గమనార్హం. కస్తూర్బా పాఠశాల కాంపౌండ్ నిర్మాణానికి ప్రభుత్వ భూమిలో తాము కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ట్రంచ్



చేపడుతున్నామని ఇట్టి భూమిపై మీకు ఎలాంటి హక్కులు లేవని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు .464 సర్వే నెంబర్ భూమికోసం మీరు అర్జీ పెట్టుకోమని లేదా కోర్టు ద్వారా తేల్చుకోవాలని సూచించారు.

**తహసీల్దార్ కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్లు**

తాము స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్ చేసుకున్నామని తమకు ఎలా రిజిస్ట్రేషన్ చేశారని అధికారులను పట్టాదారులు ప్రశ్నించారు. తహసిల్దారు రిజిస్ట్రేషన్ చేస్తేనే తాము ఇట్టి భూమిని కొనుగోలు చేసుకున్నామని తమకు ఇబ్బందులు కలిగించకూడదని వారు అధికారులకు మొరపెట్టుకున్నారు.

**లబ్ధి పొందేది ఒకరు నష్టపోయేది మరొకరు ఒకరు**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని బట్టి కొట్టు 463 సర్వేనంబర్ ప్రభుత్వ భూమిగా అధికారులు చెబుతుండగా ఇట్టి భూమిలో 464 సర్వే నెంబర్ వ్యక్తులు పొజిషన్లో ఉండటం గమనార్హం. ఇట్టి భూమిపై కొంత మంది వ్యక్తులు భూములు అమ్మి సొమ్ము చేసుకోగా ప్రస్తుతం కొంతమంది



వ్యక్తులు ఇట్టి భూమిలో పొజిషన్‌లో ఉండి నష్టపోతుండటం గమనార్హం.

**భూమి లేకుండా రిజిస్ట్రేషన్**

బట్టి కొట్టు భూమిలో కొంతమంది వ్యక్తులు భూమి లేకున్న తమ పేరు మీద పట్టాలు సృష్టించుకుని ధరణి సమయంలో పట్టాకెక్కి ప్రభుత్వ పథకాలను అందుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండలానికి చెందిన ఒక వ్యక్తి ఏడెకరాల భూమి ఉన్నట్టు రికార్డుల్లో ఉండగా అందులో నుండి కొంత భూమిని స్థానిక పిఎసిఎస్ కు అమ్ముకొని సొమ్ము చేసుకున్నాడని. అందులోనుండి చిన్న కాళేశ్వరం పైపులైన్ వెళ్ళాగా పిఎసిఎస్ కు రావలసిన నష్టపరిహారం అతని ఎకౌంటుకు వెళ్లిందని ఆరోపించారు. ఇట్టి విషయమై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు అసహనం వ్యక్తం చేశారు.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
(అనుబంధం-4) (లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన) (రూల్ 8(1) చూడుము) (స్థిరాస్తి కొరకు)
... 290, మల్లెమడుగు రెవెన్యూ పరిధి, ప్లాట్ నెం. 28 లో 311.11 చ॥గ॥ల భూమి విస్తీర్ణముతో గల నివాస ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 29, తూర్పు: ప్లాట్ నెం. 33, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు.
తేది: 07/11/2025
ప్రదేశం: ఖమ్మం
సం/- అధీకృత అధికారి
మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున

## నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం





**విద్యార్థుల మేధాశక్తే ఒక ప్రయోగశాల..**
**శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యసాధన భయం, అలసటను అధికమించండి**
**శాతవాహన విశ్వవిద్యాలయ రెండో స్నాతకోత్సవంలో**
**తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కులపతి జిష్ణు దేవ్ వర్మ**

**కరీంనగర్, నవంబర్ 7(నినాదం) :** నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాతవాహన విశ్వవిద్యాలయ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, కులపతి జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుండి 23 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని, విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో, దృఢ నిశ్చయంతోఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో, ఉన్నతమైన విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యారంగం, బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని సాంకేతికతతో, పోటీ తత్వంతోముందుకు సాగాలని, సాంకేతిక అభ్యాసం భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు. ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని, ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చు కోవాలని శాతవాహన యూనివర్సిటీలో ఏర్పాటు, చేసిన కార్యక్రమంలో అన్నారు. అనంతరం కలెక్టరేట్ చేరుకున్న గవర్నర్ మొదటగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, డిపార్ట్మెంట్ వారిగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. తదుపరి వందేమాతర గేయంతో కార్యక్రమాన్ని ప్రారంభించగా తదనంతరం బాలభవన్ విద్యార్థుల శాస్త్రీయ నృత్యం, అంధ విద్యార్థుల పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరి దానకిషోర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ లు అశ్విని తానాజీ వాకాడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

పంకజ్ పాలీమర్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 'ఇ' బ్లాక్, 5వ అంతస్తు, 105, సూర్య టవర్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ.
టెలిఫోన్ నెం. 040-27897743, 27897744, 27815895, ఇ-మెయిల్: info@pankajpolymers.com,
వెబ్‌సైట్: www.pankajpolymers.com, CIN: L24134TG1992PLCO14419 (రూ. లక్షలలో)

30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధసంవత్సరపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశము

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | అర్ధసంవత్సరపు ముగింపు | | సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.06.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 31.03.2025 (ఆడిట్‌అయినవి) |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 257.29 | 64.98 | 19.30 | 322.27 | 69.37 | 227.36 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్నుకు పూర్వము, మరియు మినహాయించిన ఐటమ్స్) | 212.05 | (11.37) | (6.32) | 200.68 | (12.15) | (13.54) |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన ఐటమ్స్ తర్వాత) | 212.05 | (11.37) | (6.32) | 200.68 | (12.15) | (13.54) |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన ఐటమ్స్ తర్వాత) | 225.07 | (17.31) | (6.08) | 207.76 | (11.70) | (12.94) |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి (లాభం/(నష్టం) పన్ను తర్వాత మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తర్వాత కలిగివుంటాయి) | 225.07 | (17.31) | (6.08) | 207.76 | (11.70) | (12.94) |
| ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) | 554.39 | 554.39 | 554.39 | 554.39 | 554.39 | 554.39 |
| ఇతర ఈక్విటీ | | | | | | 537.77 |
| ప్రస్తుతకాలమునకు ఒక్కో వాటాకు ఆదాయములు (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) | | | | | | |
| -బేసిక్ & డైల్యూటెడ్: (రూ. లలో) | 4.06 | (0.31) | (0.11) | 3.75 | (0.21) | (0.23) |

గమనికలు:
1. 30 సెప్టెంబర్, 2025 నాటికి పైన తెలిపిన త్రైమాసికపు మరియు అర్ధసంవత్సపు ముగింపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. ఆడిటర్ రిపోర్ట్‌తో పాటు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.pankajpolymers.com వద్ద కూడా లభ్యమగును.
2. 30 సెప్టెంబర్, 2025 నాటి ఆరు నెలల ముగింపు ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడిన మరియు 07 నవంబర్, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్‌ల బోర్డ్‌చే ఆమోదించబడినవి. పై ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లచే సమీక్షించబడినవి.

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 07.11.2025
ఫలితాలను వీక్షించుటకు QR కోడ్ ను స్కాన్ చేయండి

పంకజ్ పాలీమర్స్ లిమిటెడ్ తరపున
పంకజ్ గోయెల్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00010059

## బీసీ గురుకులం...
# వసూళ్ల కలకలం

ఔట్ సోర్సింగ్ పోస్టింగుల్లో బాస్ చేతివాటం..



కలెక్టర్, కమిషనర్ ఆర్డర్స్ లేకుండానే పోస్టింగ్..!?
ఫ్యాకల్టీ కన్ఫర్మేషన్..విత్ అవుట్ నోటిఫికేషన్..
ఒక్కో పోస్టింగ్ కు రూ.లక్షల వసూళ్లు..
భయంతో కొత్త ఏజెన్సీ ముందుకురాని వైనం..!?

**ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 6(నినాదం):** ఖమ్మం జిల్లాలోని బిసి గురుకులాల్లో పోస్టింగ్ లు అంగట్లో సరుకుల్లా అమ్ముకున్నారా..?? అంటే అవుననే సమాధానాలు బలంగా వినిపిస్తున్నాయి. పైసలు ఇస్తే కలెక్టర్, సంబంధిత కమిషనర్ ఆదేశాలు లేకుండానే ఎంచక్కా దొడ్డిదారిన నియామకాలు చేపట్టి బిసి గురుకులాల్లో ఉన్నత స్థాయి అధికారి రూ.లక్షల్లో దండుకొని జేబులు నింపుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఉన్న 47 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో కొన్ని పోస్టుల నియామకాల్లో ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండానే చేపట్టారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్ లేకుండానే ఉన్నతస్థాయి అధికారి కనుసన్నల్లో అక్రమంగా నియామకాలు చేపట్టినట్లు వార్తలు వినవస్తున్నాయి. అందుకు సదరు అధికారి రూ.లక్షల్లో వసూళ్లు చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి.

**నోటిఫికేషన్ లేకుండానే గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం..**

సాధారణంగా మహాత్మా జ్యోతిభా పూలే బిసి గురుకులాల్లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు చేపట్టాలంటే ముందుగా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అంతేకాదు గురుకులాల ఆర్సీవో నోటిస్ బోర్డులో సైతం పెట్టాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను సెలక్షన్ కమిటీ మెరిట్ ఉన్న వారికి మార్కులు కేటాయించాలి. అందులో అకడమిక్ మార్కులు, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా ప్రతిభ కలిగిన వారిని గుర్తించి వారికి ఉద్యోగం ఇవ్వాలి. కానీ ఈ ప్రక్రియను పక్కన పెట్టి ఎటువంటి నోటిఫికేషన్ లేకుండానే రూ.లక్షల్లో వసూలు చేసి కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీని నియామకం చేపట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తతంగం మొత్తం బిసి గురుకులాల్లో కీలక అధికారి కనుసన్నల్లో జరిగినట్టు విమర్శలు వస్తున్నాయి. దీనిమూలంగా ఎంతో ప్రతిభ అర్హత కలిగిన వారికి కాకుండా పైసలు ఇచ్చిన వారికే జాబ్ లు వచ్చాయని, అందుకు సదరు అధికారికి దండిగానే ముట్టజెప్పారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

**ఔట్ సోర్సింగ్ జాబ్ లకు కలెక్టర్, కమిషనర్ అథారిటీ లేకుండానే..**

ఔట్ సోర్సింగ్ కింద బిసి గురుకులాల్లో చేపట్టిన నియామకాలకు కలెక్టర్ అపాయింట్ మెంట్ ఆర్డర్ కానీ, కమిషనర్ అథారిటీ కానీ లేకుండానే నియామకాలు చేపట్టినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. అందుకు ఈ అధికారే కీలకంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. పోస్ట్ ను బట్టి రేటు ఫిక్స్ చేసి ఈ అక్రమ నియామకాలు చేపట్టారన్న వాదనలు బలంగానే ఉన్నాయి. జిల్లాలో ఉన్న 47 మందికి సంబంధించిన జీతభత్యాలు చెల్లించడంతో పాటుగా వారికి సంక్షేమానికి పనిచేసే ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కూడా ఈ అక్రమ నియామకాల మూలంగా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యి బ్లాక్ లిస్ట్ లోకి వెళ్లే ప్రమాదం ఉందని భావించి లాటరీలో దక్కించుకున్నప్పటికీ వారు ముందుకు రావట్లేదన్న వాదనలు సైతం లేకపోలేదు. ఈ బిసి గురుకులాల్లో వసతుల కల్పనలో కూడా అధికారుల అలసత్వం కూడా కొరవడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా చేపట్టిన నియామకాలపై జిల్లా కలెక్టర్, ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీదుకోవడంతో పాటుగా అర్హత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## నెలాఖరు నాటికి చేప పిల్లల విడుదల పూర్తి చేయండి...

### అరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన ఇంచార్జ్ కలెక్టర్ శ్రీజ





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం):** జిల్లాలో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని నవంబర్ నెలాఖరు నాటికి లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని చేప పిల్లల పంపిణీ డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌ను ఆమె పరిశీలించారు అనంరం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కమిటీల ఆధ్వర్యం లో చేప పిల్లల పంపిణీ, విడుదల కార్యక్రమాలు సజావుగా సాగాలని సూచించారు.ఆరెంపుల బారుగూ డెం చెరువులో మొత్తం 28,800 చేప పిల్లలను రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాలుగా విడుదల చేసినట్లు తెలిపారు.
ఖమ్మం రూరల్ మండ లంలోని 38 చెరువుల్లో 9.5 లక్షల చేప పిల్లలను విడతల వారీగా నెలాఖరు నాటికి విడుదల చేయాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె. రవికుమార్, ఎంపీవో శ్రీదేవి, ఫిషరీస్ ఇన్‌చార్జ్‌లు నవీన్, లక్ష్మణ్, సరిత, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ లెవల్ పోటీలు








**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం) :** నారాయణ స్కూల్స్ ఆధ్వర్యంలో నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్పీఎల్) జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నిజామాబాద్‌లోని ఓల్డ్ కలెక్టర్ గ్రౌండ్‌లో గురువారం ఆదిలాబాద్ జోన్, నిజామాబాద్ జోన్‌ల నారాయణ స్కూల్స్ జోనల్ స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి అశోక్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ స్కూల్స్ ఆధ్వర్యంలో నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ లెవల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి దోహదపడుతాయన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహిస్తున్న నారాయణ పాఠశాలను అభినందించారు. ఏజీఎం శివాజి మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి, జట్టుకృషి, ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎన్ పీఎల్ లో వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నారాయణ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించారన్నారు. కార్యక్రమం గ్రాండ్‌గా విజయవంతమైందని, విద్యార్థుల నిర్వహణ, ఉత్సాహాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ప్రసాద్, హై స్కూల్ ఆర్ డీ హెడ్ అశోక్, చాంప్స్ ఆర్ డీ హెడ్ స్వాతి, ఈ కిడ్జ్ ఆర్ డీ హెడ్ సంగీత, కోఆర్డినేటర్లు రాకేష్, అజీమా, కల్పన, నరేష్, కళ్యాణి, ఆదిలాబాద్, నిజామాబాద్ జోన్ల ప్రిన్సిపాల్స్ చందన, రజని, కిషోర్, నిర్మల్ ప్రిన్సిపాల్ పార్వతి ,భైంసా ప్రిన్సిపాల్ ప్రభు, ఆదిలాబాద్ ప్రిన్సిపాల్ స్వర్ణలతలు హాజరయ్యారు. కరణ్ నేతృత్వంలోని క్రీడా బృందం, సాఫ్ట్ స్కిల్స్ బృందం, స్పోర్ట్స్ ఇంచార్జ్ పవన్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రీమియం లీగ్ లో పాల్గొన్నారు.

### గౌడ సంఘం అధ్యక్షుడిని సన్మానించిన మున్నూరుకాపు ప్రముఖులు



ఖమ్మం, నవంబర్ 7(నినాదం): ఖమ్మం జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి నెహ్రూను మున్నూరు కాపు సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు ఆకుల గాంధీ తదితర ప్రముఖులు సన్మానిం చారు. ఉపాధ్యాయుడిగా సమాజానికి సేవలందించిన నెహ్రూ ఇటీవల పదవీ విరమణ చేశాక గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. గాంధీ-నెహ్రూలు ఇద్దరు చిన్ననాటి మిత్రులు. ఆయన గౌడ సంఘం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసి గాంధీ మున్నూరుకాపు సంఘం 51వ,52 డివిజన్ల అధ్యక్షులు పెద్దినేని శరత్ బాబు,దాసరి మధు,50వ డివిజన్ కార్యదర్శి గొట్టం శ్రీనివాస రావులతో కలిసి శుక్రవారం నిర్మల్ హృదయ్ పాఠశాల పక్కన ఉన్న నెహ్రూ నివాసాన్ని సంద ర్శించారు.ఈ సందర్భంగా వారు నెహ్రూ, ఆయన సతీమణి విజయకుమారిల చేత పరస్ప రం పూలదండలు మార్పించి,శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమేసాధ్యం

### జూబ్లీహిల్స్ ప్రచారంలో కోరం కనకయ్య, మల్లిబాబు యాదవ్

ఖమ్మం, నవంబర్ 07(నినాదం): రాజకీయాలు వర్గాల కతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ పార్టీలోనే నిజ మైన రాజకీయ ప్రజాస్వామ్యం ఉందని, కావున బీసీ బిడ్డ నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయంగా వేడెక్కిస్తుంది. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు అగ్నిపరీక్ష గా మారింది. కేవలం మూడు రోజుల్లో మాత్రమే ప్రచారం ముగియనుండగా అధికార ప్రతిపక్షాల మధ్య ప్రచార హోరు విమర్శల హోరు కొనసాగుతూ ఉంది. అన్ని పార్టీల ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గము నుండి ఎమ్మెల్యే కోరం కనకయ్య, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫతే మహమ్మద్ లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఎందుకు ఓటెయ్యాలి అనే విషయాన్ని ప్రచారం చేయడం జరిగింది. శుక్రవారం నాడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రెహమత్ నగర్, బోరబండ కృష్ణానగర్, ఎర్రగడ్డ ఏరియా లో జరిగిన ప్రచారం సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన్ యాదవ్



గెలుపు సునాయాసమని, గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్, వారి తండ్రిగారు చిన్న శ్రీశైలం యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య ధనియాకుల హనుమంతరావు, దేగల రాజు, వేల్పుల కుమార్, మూల మధుకర్ రెడ్డి, వీరబాబు, గుజ్జర్లపూడి రాంబాబు, చింటూ, శివ, రేళ్ల పద్మ,, నల్లమోతు లక్ష్మయ్య,ముసలయ్య రంగారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

### దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు



పాలేరు నవంబర్. 07.( నినాదం ): నేలకొండపల్లి మండలం లో ఇటీవల వచ్చిన మొంథా తుపాను కారణంగా రైతులు పండించిన వరి పంట పడిపోయి పూర్తిగా దెబ్బతిన్నది.దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల తో రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో దెబ్బతిన్న పంట నష్టం అంచనా కోసం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటారన్నారు.పంట దెబ్బతిన్న రైతులు ఎవరూ అధైర్య పడవద్దని వారికి భరోసా ఇచ్చారు.వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వారికి అన్ని రకాలుగా న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు.వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన సమయంలో రైతులు వారి పాస్ బుక్ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.


## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో వందేమాతర గేయ వేడుకలు



**ఖమ్మం, నవంబర్ 7 (నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్‌లో స్వాతంత్ర్య సమరంలో ఒక మంత్రంగా భారత జాతిని చైతన్యవంతంగా చేసిన వందేమాతర గేయం నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వందేమాతర గేయ ఆలాపన చేసి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని వందేమాతర జాతీయ గేయాన్ని ఆలాపన చేసిన తదనంతరం మాట్లాడుతూ వందేమాతర గేయం బ్రిటీష్ సామ్రాజ్య వాదుల నిరంకుశ పరిపాలన నుండి భరతమాతకు స్వేచ్ఛను కల్పించుటకు భారతజాతి సమైక్యత కొరకు ఒక మంత్రంగా పనిచేసిందని తెలియజేస్తూ బకించంద్ర చటర్జీకి జరిగిన ఒక అవమానానికి ప్రతిఘటనగా భరతమాత గొప్పతనాన్ని కీర్తిస్తూ జాతిని సమైక్యపరిచేలా తన ఆనంద్ మఠ్ బెంగాలీ నవలలో సంస్కృత భాషలో నవంబర్7, 1875లో బంకించంద్ర ఛటర్జీ వందే మాతర గేయం రాశారని భారత రాజ్యాంగ పరి షత్తుచే 1950లో జాతీయగేయంగా తీర్మానించబడి భారత ప్రభుత్వంచే ఆమోదించబడిరదని తెలియజేశారు. వందేమాతర గేయ ,స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన విద్యలను అభ్యసించి దేశాభివృద్ధికి పాటుపడాలని దేశ ఔన్నత్యాన్ని ఛాటిచెప్పాలని విద్యార్థులకు తెలియజేసి సామాజిక బాధ్యతతో విద్యార్థుల అభివృద్ధే దేశాభివృద్ధిగాస్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ చక్కటి ప్రణాళికతో కూడిన నాణ్య మైన విద్యను అందిస్తుందని తెలియజేసి అందరికి 150వ జాతీయగేయ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత

### తిరుమలాయపాలెం మండలంలోని 28 గ్రామాల్లో 60 కుటుంబాలకు ఆర్థికసాయం
### ప్రతి కుటుంబానికి రూ.10 వేలు చొప్పున అందజేత






పాలేరు నవంబర్. 07.( నినాదం): తిరుమలాయపాలెం మండలంలో మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ కారణాల వల్ల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ట్రస్ట్ తరపున శుక్రవారం సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో నడుస్తున్న పీఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ నెలలో మండలంలో మరణించిన ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసింది.28 గ్రామాల్లో 60కుటుంబాలకు సాయం పంపిణీ ఈ సహాయం పంపిణీ చేసిన గ్రామాల జాబితాలో వెదుళ్లచెర్వు,పిండిప్రోలు, తెట్టెలపాడు. దమ్మాయిగూడెం, జింకలగూడెం, గోల్ తండా, పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి, హైదర్ సాయిపేట, పడమటి తండా, చింతల తండా (చంద్రు తండా),మేడిదపల్లి, ఇస్లావత్ తండా,సుబ్లేడు, హస్నాబాద్, రఘునాధపాలెం, మంగలిబండ తండా, కాకరవాయి, ఏనుకుంట తండా, సోలీపురం, పైనంపల్లి, బచ్చోడు తండా, బచ్చోడు, బీరోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలు ఉన్నాయి. మొత్తం 28గ్రామాల్లోని 60 కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం అందింది. కాంగ్రెస్ నాయకులు, అభిమానుల సానుభూతి,ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మృతుల కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

### ఐడీఓసీలో "వందేమాతరం" సామూహిక గేయాలాపన



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం) : వందేమాతరం జాతీయ గేయాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గేయాలాపనలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు విధానాన్ని
## పరిశీలించిన మార్కెటింగ్ అధికారులు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం):** ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఎ. అలీమ్ శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి పరిధిలోని భాగ్యలక్ష్మి కాటన్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ తరుపున రైతుల వద్ద నుండి పత్తిని సేకరించి కొను గోలు చేస్తున్న విధానాన్ని ప్రత్య క్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు సాంకే తిక కారణాలతో ఎదుర్కొంటున్న సమస్య లను గుర్తించి, సాఫ్ట్‌వేర్ టెక్నికల్ పర్సన్‌ను సంప్ర దించి పరిష్కరించారు. అలాగే మిల్లు యాజమా న్యం, సీసీఐ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ సిబ్బందికి కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

### వందేమాతరం ప్రతి ఒక్క భారతీయుడి
## గుండెల్లో దేశభక్తిని రగిలిస్తుంది: ఎస్సై హరిబాబు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం) :** వందేమాతరం అనే పదం ప్రతి ఒక్క భారతీయుడి గుండెల్లో దేశభక్తిని రగిలిస్తుందని 3వ టౌన్ ఎస్సై హరిబాబు అన్నారు. నగరంలోని 3వ టౌన్ పరిధిలోని చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి సిఐ శ్రీనివాస్ రాజు, ఎస్సై హరిబాబు, పోలీసు సిబ్బంది వందేమాతరం గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిబాబు మాట్లాడుతూ బంకించంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భం మనందరికీ గర్వకారణం అన్నారు. "వందేమాతరం " అని ఆలపించడం కేవలం ఒక గీతం పాడడం కాదు, అది మన తల్లి దేశానికి ఇచ్చే గౌరవ ప్రదమైన ప్రమాణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను మోసం చేస్తున్న ఇసుక సొసైటీలు

### గుండ్ల సింగారం పేరుతో భారీ మోసం: అక్షర మహిళ మండలి ఆరోపణ



**మణుగూరు నవంబర్ 7 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో ఇసుక సొసైటీలు భారీ మోసానికి తెరదించిందని రేణుక చౌదరి అక్షర మహిళా మండలి ఆరోపించారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు ఆరోపిస్తూ.. మణుగూరు మండలంలో గుండ్ల సింగారం అనే గ్రామము గత 15 సంవత్సరాల క్రితమే సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల పేరుతో గ్రామం తొలగించబడిందని వారు పేర్కొన్నారు. తొలగించబడిన గ్రామం పేరుతో ఇసుక సొసై టీలు ఆదివాసి సమాజాన్ని ఏజెన్సీ చట్టాలను మోసం చేస్తూ ఇసుక సొసైటీలకు అనుమతులు ఎలా ఇచ్చారని వాళ్ళు ప్రశ్నించారు. దీని వెనుక పెద్ద కుట్ర దారులు సూత్రధారులు కర్త కర్మ క్రియ లంబాడి సామాజిక వర్గానికి చెందిన వారే దీనికి ప్రధాన కారుకులని వారు ఆరోపించారు. దీనిపై ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా మండలి డిమాండ్ చేసింది. గుండ్ల సింగారం గ్రామం 20సంవత్సరాల క్రితమే సింగరేణి ఓసీల కింద తీసుకొని ల్యాండ్ లూజర్స్‌కి ప్యాకేజీలు కూడా ఇవ్వటం జరిగిందని వారు పేర్కొన్నారు. లేని ఊరిని సృష్టించి కొన్ని వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను భారీ యంత్రాలతో డంపింగ్ చేస్తున్నా రని వారు ఆరోపించారు. అసలు గూగుల్ మ్యాప్ లో లేని గ్రామాన్ని చూపిస్తూ ఇసుకకు అనుమ తులు ఎలా ఇచ్చారని వారు అధికారులను నిలదీస్తున్నారు. దీనికి సంబంధించి అధికారులు అయినా టీజీఎం డి సి, రెవెన్యూ అధికారులు ఇసుక కోరి గుత్తిదారులకు అనుమతులు ఎలా ఇస్తారని వారి సందర్భంగా పేర్కొన్నారు. 1996 అమెండ్మెంట్ యాక్ట్ ప్రకారం 2011 పిసాచట్ట ప్రకారం ఆ గ్రామాన్ని సందర్శించార? గ్రామస్తు లతో పిసా చట్టం సమావేశాలు నిర్వహించార? అని మహిళా మండలి ప్రశ్నిస్తుంది. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన మైనింగ్ రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారు దానిపై సరైన వివరణ ఇవ్వాలని మహి ళా మండలి డిమాండ్ చేస్తుంది. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తే సర్వే భవన్ నుండి మ్యాపులు తెప్పించి సదరు అధికారులపై హైకోర్టులో కేసులు వేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజాత, కన్నాపురం వసంత, కన్నా పురం శైలజ, రెడ్డి బోయిన రేణుక, సౌజన్య బాడిస పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల కోసం రగడ..!





రెండు సొసైటీ సభ్యుల మధ్య వైరం
మంత్రి అండతో గుత్తేదారులు ఇష్టారాజ్యం.!
గుత్తేదారుల కనుసన్నలతో ఒక సొసైటీకే కొమ్ముకాస్తున్న అధికారులు
న్యాయం చేయాలని కె.కొండాపురం శ్రీ సీతారామ సొసైటీ సభ్యుల ఆందోళన
కలెక్టరేట్ ఎదుట బైటాయించి నిరసన..
జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి.. తగిన చర్యలు తీసుకుంటామని హామీ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్ 6(నినాదం):** వఇసుక క్యారీల కోసం రగడ మొదలైంది. ఓ వర్గానికి గుత్తేదా రులు వంతపాడుతూ.. అధికారులతో పావులు కదుపుతూ ఇసుక క్యారీని తమకు కాకుండా చేయాలని చూస్తూ గిరిజనుల ఆస్తిని కొల్లగొట్టాలని చూస్తు న్నారని మరో వర్గం ఆందోళనకు దిగా రు.తమకు న్యాయం చేయాలని కోరు తూ మణుగూరు మండలం కె.కొండాపురం గ్రామనికి చెందిన శ్రీ సీతారామ సొసైటీ సభ్యులు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.శ్రీసీతారామసొసైటీ అధ్యక్షురాలు లావణ్య మాట్లా డుతూ.. గుత్తేదారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని, సొసైటీ రిజిస్ట్రే షన్ మా సొసైటికి చేసి ఆరు నెలలు అవుతున్నా ఇసుక క్యారీని కేటాయించకుండా 2 వారాల కిందట అక్రమ మార్గంలో సరైన పత్రాలు లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న సొసైటికి కేటాయింపులు చేశారని ఆరోపించారు. మా సంఘంపై ఉద్దేశపూర్వకంగా లేనిపోని అభాండాలు వేస్తూ ఎంక్వైరీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని, మా సొసైటీకి అన్ని అర్హతలు ఉన్నా గుత్తేదారుల కనుసన్నల్లో అధికారులు పనిచేస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని, సొసైటీకి రాజీ నామా చేసిన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ రెండు సంఘాలలో కొనసాగుతున్నామని తప్పుడు పత్రాలు ద్వారా ఇసుక క్వారీ మాకు కాకుండా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ ముత్యాలమ్మ ఇసుక క్వారీ పాలక వర్గం రిజిస్ట్రేషన్ లో కె.కొండాపురంతో పాటు అన్నారం గ్రామాల పేరుతో చేశారని, కానీ రెవెన్యూ పంచాయతీలు వేరని, కానీ అధికారులు గుత్తేదారుల డబ్బులకు లొంగి కె.కొండాపురం గ్రామానికి చెందిన మాకు కాదని ఇతర గ్రామాలకు, ప్రభుత్వం ఉద్యోగం ఉన్న వారు సభ్యులుగా చేసి రిజిస్ట్రేషన్ చేశారని, ఎంక్వైరీ ఆఫీసర్ స్వప్న ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమకు అన్యాయం చేస్తోందని తెలిపారు. అనం తరం జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు.కార్యక్రమంలో వెంకటనర్సమ్మ, జయలక్ష్మి, భారతి, నాగలక్ష్మి, యర్రమ్మ, నర్సమ్మ, వెంకటరమణ, భద్రమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో.. క్వాంటమ్ కంప్యూటింగ్

## రూ.1,772 కోట్లతో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు!

**1,200 క్యూబిట్ సామర్థ్యంతో నిర్మాణం**

**50 ఎకరాలు కేటాయించిన సీఆర్డీఏ**

**జనవరి నాటికి కార్యకలాపాలకు సిద్ధం!?**




అమరావతి, నవంబర్ 7(నినాదం): ప్రముఖ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్ స్థాపనకు శ్రీకారం చుట్టింది. ఏకంగా రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. క్వాంటం వ్యాలీ భవనానికి ఆనుకుని 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రత్యేక భవనంలో మైక్రోసాఫ్ట్ ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ భవనంలోని క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ 50 ఎకరాలు కేటాయించింది. ప్రభుత్వ ప్రకటన మేరకు క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ జనవరి 1, 2026 నాటికి కార్యకలాపాలకు సిద్ధంగా ఉంటుంది. ఇది దేశీయ, విదేశీ క్లయింట్లకు సేవలందించడానికి దశలవారీగా 90,000 చదరపు అడుగుల అంతర్నిర్మిత ప్రాంతంలో సూపర్ కంప్యూటర్లను ఉంచనుంది. 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ఇప్పటికే ఐబీఎం సంస్థ ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 'అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్'ను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూపొందించింది. ఇది జనవరి 1, 2029 నాటికి ఈ రంగంలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమీకరించడాని లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటం టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, సిలికాన్ వ్యాలీ తరహాలో శక్తివంతమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై దృష్టి సారించడానికి అమరావతిని దేశంలోని మొట్టమొదటి క్వాంటం వ్యాలీగా మార్చడం ఈ ప్రకటన లక్ష్యం. మరోవైపు క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్ని సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. జపాన్‌కు చెందిన ఫుజిసు 64 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ కింద అందించే నిధులకు మరో 50 శాతం వెచ్చించి ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది. క్వాంటమ్ వ్యాలీలో పరిశోధనలకు దశల వారీగా 90 లక్షల చదరపు అడుగుల్లో మౌలిక సదుపాయాలను కల్పించడాని ప్రభుత్వం యోచిస్తుంది. ప్రస్తుతం నిర్మించనున్న ఐకానిక్ టవర్ వల్ల 40 వేల చదరపు అడుగుల అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు దేశంలోనే మొట్టమొదటి ఫుల్ స్టాక్ క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌ను స్థాపించడానికి ప్రభుత్వంతో సహకరించడానికి ఐబీఎం ఇప్పటికే టీసీఎస్, ఎల్‌ఎన్టీ లతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ఐబీఎల వంటిగా క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్‌లో ఐబీఎం దాని తాజా 156-క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ మోడల్‌ను కూడా ప్రదర్శించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటం సైన్స్, దాని అనువర్తనాలపై అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి ఇప్పటికే 2025 ను అంతర్జాతీయ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ సంవత్సరంగా ప్రకటించింది. క్వాంటం అనేది గేమ్-ఛేంజింగ్ టెక్నాలజీ. 2030 నాటికి వేగంగా అభివృద్ధి చెందనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ ) (రూల్ 8(6)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల మెయిన్ గేట్ దగ్గర, విజయవాడ-520008 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి దరం వెంకటరమణమ్మ భర్త డి. జయ ప్రసాద్ ....రుణగ్రహీత 2. శ్రీ డి. జయ ప్రసాద్ తండ్రి డి. నాగన్న అందరి నివాసం: ఇంటి నెం. 5/56, మిలిటరీ కాలనీ, నందనపల్లె (గ్రా॥), కర్నూలు జిల్లా, పిన్ కోడ్: 518452. రుణ ఖాతా నెం. AP/KUR/KURL/A000000793. | 30.10.2024 & రూ. 7,72,906/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 11-09-2025 / 06-11-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,05,256/- | రూ. 14,04,000/- ఐయానా (ఇఎండి) రూ. 1,40,400/- | 21-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు / బయానా చివరి తేది 28-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు / ఇ-వేలం తేదీ/సమయం: 29-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. మరియు ఆర్.ఓ. కర్నూలు, కర్నూలు మం॥, నందనపల్లి గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, రుద్రవరం మజర, సర్వే నెం. 226 లో 91.66 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 5-56సి (అసెస్‌మెంట్ నెం. 210) యావదాస్తి. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 13573/2022లో పేర్కొనబడిన సరిహద్దులు: తూర్పు: జె. రంగస్వామి ఇల్లు, పడమర: రాస్తా, ఉత్తరం: డి. సుబ్బన్న ఇల్లు, దక్షిణం: పురుషోత్తం ఇల్లు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPKURKURLA793, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. శ్రీ ఈడిగ రామ కృష్ణ గౌడ్ తండ్రి పుల్లయ్య గౌడ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఈడిగ పుల్లమ్మ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 201/53, కొత్త బిల్డింగ్, సెకునాల గ్రా॥, ఓర్వకల్ మం॥, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518010, ఇంకా ఇక్కడ కూడా: నివాసం: ఇంటి నెం. 7-53, వార్డు నెం. 7, బి.సి. కాలనీ, సెకేనాల గ్రా॥, ఓర్వకల్ మం॥, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518101. రుణ ఖాతా నెం. AP/KUR/KURL/A000000645. | 16-02-2024 రూ. 9,90,560/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | భౌతిక స్వాధీనతా 04-01-2025 / 06-11-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 12,99,984/- | రూ. 11,98,628/- ఐయానా (ఇఎండి) రూ. 1,19,862/- | 21-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు / బయానా చివరి తేది 28-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు / ఇ-వేలం తేదీ/సమయం: 29-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్.ఓ. కర్నూలు & ఎస్.ఆర్.ఓ. ఓర్వకల్, కర్నూలు జిల్లా, ఓర్వకల్ మం॥, శకునల గ్రా॥ & జిపి, వార్డు నెం. 7 వద్ద సర్వే నెం. 727/1 లో 145.2 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 7-53 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి. మద్దిలేటి ఇల్లు, పడమర: జి. మద్దిలేటి ఇల్లు, ఉత్తరం: రాస్తా, దక్షిణం: గొల్ల నాగరత్నమ్మ ఇల్లు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPKURKURLA645, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 3 | 1. శ్రీ ఆర్ మాల మద్దిలేటి తండ్రి శ్రీ ఆర్. మధన్న ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఆర్ మాల కుమారి, ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 1-15, గోవర్ధనగిరి, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518216 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 83/23, వార్డ్ నెం. 83, ప్లాట్ నెం. 715 పైకి, ఎస్ షరీన్‌నగర్, కల్లూరు మండలం, ప్రస్తుతం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, కర్నూలు జిల్లా. రుణ ఖాతా నెం. AP/KUR/KURL/A000000609. | 16-02-2024 రూ. 7,96,229/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 06-01-2025 / 28-05-2024 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,50,494/- | రూ. 12,16,800/- ఐయానా (ఇఎండి) రూ. 1,21,680/- | 21-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు / బయానా చివరి తేది 28-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు / ఇ-వేలం తేదీ/సమయం: 29-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్.ఓ. కర్నూలు & ఎస్.ఆర్.ఓ. కల్లూర్, కర్నూలు జిల్లా, ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కల్లూరు మం॥, షరీన్ నగర్ వద్ద సర్వే నెం. 546/1 లో ప్లాట్ నెం. 715పై 52.77 చ॥గ॥ల విస్తీర్ణము, వార్డు నెం. 83, ఇంటి నెం. 83/23 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అదే ప్లాట్‌లోని మిగిలిన స్థలం, పడమర: బాష స్థలం, ఉత్తరం: ఇతరుల స్థలం, దక్షిణం: 30' రోడ్డు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPKURKURLA609, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 4 | 1. శ్రీ మొలక ప్రసాద్ తండ్రి ఎం. పుల్లయ్య, (మరణించారు) ...రుణగ్రహీత, 2. శ్రీమతి మొలక పద్మావతి భర్త ఎం. మొలక ప్రసాద్ ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ మొలక విజయ్ చంద్ర తండ్రి ఎం. మొలక ప్రసాద్ ....చట్టపరమైన వారసుడు (గార్డియన్‌గా తల్లి ద్వారా ప్రాతినిధ్యం వవహిస్తారు), 4. శ్రీమతి మొలక వర్ష తండ్రి ఎం. మొలక ప్రసాద్ ...చట్టపరమైన వారసురాలు (గార్డియన్ తల్లి ద్వారా ప్రాతినిధ్యం వహిస్తారు) అందరి నివాసం: నెం. 3-58, రుద్రవరం, జూటూరు, ఆత్మకూర్ (మం॥), కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-518401. మరియు ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నం: 3, (ఉత్తర భాగం), నం: 902, కె.జి. రోడ్డు, వెంకటేశ్వరస్వామి ఆలయం దగ్గర, చైతన్య పాఠశాల ఎదురుగా, గరీబ్‌నగర్, ఆత్మకూర్ పట్టణం, కర్నూలు జిల్లా -518401. రుణ ఖాతా నెం. (AP/KUR/KURL/ A0000000194)& (AP/KUR/KURL/A000000587) | 26/08/2022 రూ. 36,08,239/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 30-01-2025 / 06-11-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 49,41,153/- | రూ. 40,50,000/- ఐయానా (ఇఎండి) రూ. 4,05,000/- | 21-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు / బయానా చివరి తేది 28-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు / ఇ-వేలం తేదీ/సమయం: 29-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ కర్నూలు జిల్లా & ఆత్మకూర్ సబ్ రిజిస్ట్రేషన్ పరిధి, కర్నూలు జిల్లా, అత్మకూర్ టౌన్, సర్వే నెం. 902 పైకిలో ప్లాట్ 03 భాగముపై కొత్తగా నిర్మించబడిన గృహము యావదాస్తి. కొలతలు: తూర్పు- పడమర: 71 అడుగులు, ఉత్తరం - దక్షిణం: 15.25 అడుగులు, విస్తీర్ణం: 120.30 చ॥గ॥లు. సరిహద్దులు: తూర్పు: 50 లింకులు వెడల్పు రాస్తా, పడమర: సర్వే నెం. 903, ఉత్తరం: ప్లాట్ నెం. 2, దక్షిణం: వెంకట రమణ స్థలం. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPKURKURLA194, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 5 | 1. శ్రీ రంగారెడ్డి గారి రాఘవేంద్ర రెడ్డి ...రుణగ్రహీత, 2. శ్రీమతి రంగారెడ్డి గారి స్వప్న ...సహ-రుణగ్రహీత, నివాసం: 1-47, మెయిన్ రోడ్డు, మెయిన్ రోడ్డు, గుడిపాడు, సెమీఅర్బన్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 518466 రుణ ఖాతా నెం. AP/KUR/KURL/A000000586. | 18.12.2023 రూ. 9,84,902/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 01-09-2025 / 06-11-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 12,19,716/- | రూ. 12,96,000/- ఐయానా (ఇఎండి) రూ. 1,29,600/- | 21-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు / బయానా చివరి తేది 28-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు / ఇ-వేలం తేదీ/సమయం: 29-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్.ఓ. కర్నూలు & ఎస్.ఆర్.ఓ. గూడూరు, కర్నూలు జిల్లా, గూడూరు మం॥, గుడిపాడు గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, వార్డు నెం. 1 వద్ద సర్వే నెం. 149 లో 150.00 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 1-47 యావదాస్తి. రిజిస్ట్రేషన్‌లో పేర్కొన్న సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2634/2009 సరిహద్దులు. ఉత్తరం: చాకలి చంద్రన్న ఇల్లు, దక్షిణం: రాస్తా, తూర్పు: రాస్తా, పడమర: చిన్న రామలింగం ఇల్లు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPKURKURLA586, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 6 | 1.శ్రీ వడ్డే పెద్ద మద్దిలేటి తండ్రి వడ్డే లక్ష్మన్న ...రుణగ్రహీత, 2. శ్రీమతి వడ్డే సుజాత భర్త వడ్డే పెద్ద మద్దిలేటి ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇంటి నెం. 3-294, ఎన్‌టిఆర్ కాలనీ, సి బెలగల్ (గ్రా॥), కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్: 518462. రుణ ఖాతా నెం. AP/KUR/YMGR/A000000016, AND CO/CPC/CPOF/A000001724 | 27/07/2024, రూ. 10,01,093/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16-05-2025 / 06-11-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 11,03,188/- | రూ. 18,48,960/- ఐయానా (ఇఎండి) రూ. 1,84,896/- | 21-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు / బయానా చివరి తేది 28-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు / ఇ-వేలం తేదీ/సమయం: 29-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. మరియు ఆర్.ఓ. కర్నూలు, ఎస్ఆర్ఓ గూడూరు, కర్నూలు జిల్లా, సి. బెలగల్ మం॥, బురోన్‌దొడ్డి గ్రా॥, ఎన్‌టిఆర్ కాలనీ, వార్డు నెం. 3 వద్ద సర్వే నెం. 367 లో 146.66 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 3-437ఎ యావదాస్తి. 1000 చ॥అ॥లకు సరిహద్దులు: రిజిస్టర్ పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 4278/2021లో పేర్కొనబడిన సరిహద్దులు: తూర్పు: రాస్తా, పడమర: రోడ్డు, ఉత్తరం: వడ్డే సుంకన్న స్థలం, దక్షిణం: వడ్డే చిన్న మద్దిలేటి స్థలం. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPKURYMGRA16, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 7 | 1. శ్రీ బుగిడె రాఘవేంద్ర తండ్రి బి. నాగేంద్రప్ప ...రుణగ్రహీత, 2. శ్రీమతి బుగిడె రోజ భర్త బి. రాఘవేంద్ర ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇంటి నెం. 9/1185, ఎన్‌టిఆర్ కాలనీ, ఎమ్మిగనూరు (గ్రా॥), కర్నూలు జిల్లా, పిన్ కోడ్: 518360. రుణ ఖాతా నెం. AP/KUR/YMGR/A000000014, AND CO/CPC/CPOF/A000001527. | 30/10/2024, రూ. 11,10,706/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 02-05-2025 / 06-11-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 14,78,262/- | రూ. 15,28,390/- ఐయానా (ఇఎండి) రూ. 1,52,839/- | 21-నవంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు / బయానా చివరి తేది 28-నవంబర్-2025న సా. 5 గం॥ల వరకు / ఇ-వేలం తేదీ/సమయం: 29-నవంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్.ఓ. కర్నూలు, ఎస్ఆర్ఓ ఎమ్మిగనూర్, కర్నూలు జిల్లా, ఎమ్మిగనూర్ టౌన్ & మం॥, వార్డు నెం. 9లో సర్వే నెం. 92/ఎ2 పైకి, 65.84 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 349లోని ఇంటి నెం. 9/1185 (దక్షిణ భాగము) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఫాతిమ ఇంటి నెం. 9/1184, పడమర: సయ్యద్ మొహమ్మద్ ఇంటి నెం. 9/1186, సి షెడ్యూల్‌లో తెలిపిన వాటా, ఉత్తరం: సి షెడ్యూల్ మరియు రోడ్డు ప్రకారం రాజు ఇల్లు, దక్షిణం: నర్సన్న ఇంటి నెం 9/1168. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPKURYMGRA14, డి) IFSC Code: HDFC0004989. | | | | |

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:** 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు, మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com, 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 28-నవంబర్-2025న లేదా అంతకుముందు చెల్లించాలి. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల దగ్గర, మెయిన్ గేట్, విజయవాడ -520008 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో 28-నవంబర్-2025న సా. 05.00 గం॥లోగా సమర్పించాలి. సీల్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. 9. బయానాతో బిడ్డను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్డను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్డను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 10. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు' బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 11. ఒకసారి వేసిన బిడ్డను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 12. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: శ్రీ సి. నాగ నరసింహులు, 9885649400, నివాసం: డోర్ నెం. 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, విద్యుత్ భవన్ ఎదురుగా, యూనియన్ బ్యాంక్ పైన, కర్నూలు టౌన్ మరియు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518002 మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. 13. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. 14. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. 15. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 16. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టీడిఎస్ కింద చెల్లించాలి మరియు టీడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టీడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 17. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. 18. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నుల/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 19. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 20. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. 21. అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. 22. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 23. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి సి. నాగ నరసింహులు, 9885649400 ను సంప్రదించవలెను. 25. ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: కర్నూలు, తేది: 08.11.2025 — సం/- (అధీకృత అధికారి) -హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

# వ్యోమగామి శిక్షణకు ఎంపికైన నిడదవోలు యువతి

**2029లో అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్న కైవల్య**

**ఫ్లోరిడాలో నాలుగేళ్ల పాటు కొనసాగనున్న శిక్షణ**




అమరావతి, నవంబర్ 7 (నినాదం): ఏపీకి చెందిన ఓ యువతి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కుంచల కైవల్య రెడ్డి, అమెరికాలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణకు ఎంపికైంది. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా, కేవలం 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఒకరిగా నిలవడం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్ల పాటు కొనసాగనుంది. దీనిని విజయవంతంగా పూర్తి చేసిన వారు 2029లో అంతరిక్ష యాత్రకు వెళ్తున్నారు. ఈ యాత్రలో భాగంగా వ్యోమగాములు భూమి నుంచి 300 కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలో పరిభ్రమించనున్నారు. మొత్తం 5 గంటల పాటు సాగే ఈ మిషన్‌లో సుమారు 3 గంటల పాటు జీరో గ్రావిటీలో గడుపుతారు. కైవల్యకు నాసా మాజీ వ్యోమగామి, 224 రోజులు అంతరిక్షంలో గడిపిన విలియం మెక్లార్త్, బ్రెజిల్ తొలి వ్యోమగామి మార్కోస్ పొంటెస్ వంటి ప్రముఖ నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. కైవల్య రెడ్డి తండ్రి కుంచాల శ్రీనివాసరెడ్డి, నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆమె తల్లి విజయలక్ష్మి గృహిణి. తనకు చిన్నప్పటి నుంచే అంతరిక్షం, ఖగోళ శాస్త్రంపై ఆసక్తి ఉండేదని కైవల్య తెలిపింది. భవిష్యత్తులో ఇస్రోలో ఆస్ట్రోఫిజిక్స్ చేసి ఖగోళ శాస్త్రవేత్త కావాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది. 17 ఏళ్లకే ఈ ఘనత సాధించిన కైవల్య, గతంలోనూ తన ప్రతిభను చాటుకుంది. 2023లో నాసా ఆధ్వర్యంలో జరిగిన 'అంతర్జాతీయ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం' కు కూడా ఎంపికైంది. ఆ కార్యక్రమంలో భాగంగా ఆమె అమెరికాలోని అలబామాలో 15 రోజుల పాటు శిక్షణ పొందింది. సైన్స్ పట్ల ఆమెకున్న ఆసక్తి, పట్టుదలే ఈ అరుదైన అవకాశాలను అందిపుచ్చుకునేలా చేశాయని పలువురు అభినందిస్తున్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో రణనినాదంగా వందేమాతరం

**ప్రతి ఒక్కరూ వందేమాతరం గీతాన్ని ఆలపించాలి**

**జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన**



అమరావతి, నవంబర్ 7(నినాదం): భారత స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన 'వందేమాతరం' గేయం స్ఫూర్తి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ చారిత్రక గేయం రచించి శుక్రవారంతో 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ దీనిని ఆలపించాలని ఆయన పిలుపునిచ్చారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం, కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య పోరాటంలో ఒక రణనినాదంలా పనిచేసిందని పవన్ కొనియాడారు. సమరయోధులకు మనోబలాన్ని, దేశ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిందని గుర్తుచేశారు. ఈ గేయం ప్రాముఖ్యతను, దాని ఘన చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకే సమయంలో ఈ గేయాన్ని ఆలపించాలని నిర్ణయించిందని ఆయన వివరించారు. "శుక్రవారం ఉదయం 10 గంటలకు మనమందరం వందేమాతరం గేయాన్ని ఆలపిద్దాం. మన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని సజీవంగా నిలుపుకుందాం" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

పంట నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి సాయం
సకాలంలో బీమా ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకున్నాం
పంటలకు గిట్టుబాటు ధరలు
వచ్చేలా ప్రత్యేక చర్యలు
పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా
ఆచార్య ఎన్జీ రంగా జయంతి వేడుకల్లో
సీఎం చంద్రబాబు



గుంటూరు, నవంబర్ 7(నినాదం): రాష్ట్రంలో ఏ ఒక్క రైతు ఆధైర్యపడొద్దు.. అత్యుత్తమ సేవలందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పంటల బీమా ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వం చెల్లించలేదని ధ్వజమెత్తారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రీమియం సకాలంలో చెల్లించడంతోపాటు నష్టపరిహారం కూడా ఇచ్చామని సీఎం చంద్రబాబు. ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతును ఆదుకునేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మొన్నటి తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం. మేం వచ్చాక పంటల బీమా చెల్లించి రైతులకు అండగా నిలిచాం. పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నాం. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తున్నాం అని వివరించారు. జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశాం. కరువును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. తరచూ వచ్చే తుపాన్ల వల్ల కూడా రైతులు నష్టపోతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రాజెక్టుల నిర్వాహణను గాలికొదిలేశారని, కనీసం గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. 2014 నుంచి 2019 మధ్యలో వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ 6 శాతం పైగా పెరిగిందని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్డీపీ మళ్లీ పడిపోయిందని ఆక్షేపించారు. ప్రతి రైతుకు పంటల బీమా చెల్లించాలని ఇబ్బంది లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. కౌలు రైతులు ఎక్కువ భూమిలో వ్యవసాయం చేస్తున్నారని.. నష్టాలు వస్తే ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతితో పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు ఒకే రోజు రావటం చరిత్ర అని అభివర్ణించారు. ఆచార్య ఎన్జీ రంగా 33 ఏళ్ల వయస్సులో ఆంధ్ర రైతాంగ ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. 1964లో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్‌లో ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని కీర్తించారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగుచోట్ల ఎంపీగా గెలిచిన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగాదని అని ప్రశంసించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రముఖుల్లో ఎన్జీ రంగా ఒకరని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు. రైతులకు శిక్షణ పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం రైతుల సంక్షేమం కోసం ఉంటూండని నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పెద్ద విభాషణతో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టామని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగు పార్లమెంట్ స్థానాల్లో ఎంపీగా గెలిచిన అరుదైన వ్యక్తి ఎన్జీ రంగా అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పై పీహెచ్ డీ కోసం పని చేశామని ఉద్ఘాటించారు. దేశం కోసం పిల్లలు వద్దనుకుని జీవించిన రంగా దంపతులు ఆదర్శనీయులని కొనియాడారు. తాను మొదటి సారి మంత్రి అయిన సందర్భంలోనూ ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. తాను ఐటీని ప్రోత్సహించి ఎందరో రైతు బిడ్డలను ఐటీ ఉద్యోగుల వైపు వెళ్లేలా చేశామని నొక్కిచెప్పారు. వ్యవసాయంలో ఖర్చులు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు ఆదాయం పెరగాలనేది ఖర్చులు తగ్గడం, దిగుబడి పెరగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకూ రూ.14 వేల కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## రైతులపై జగన్‌కు అకస్మాత్తు ప్రేమ

ఒంగోలు, నవంబర్ 7(నినాదం): వైఎస్ జగన్‌పై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. జగన్‌కు రైతులపై అకస్మాత్తుగా ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఒక్క రైతుని కూడా ఆయన పరామర్శించలేదు. మొంథా తుఫాను ఎదుర్కొనేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమించారు. తుఫాను సమయంలో ప్రభుత్వం చక్కగా పని చేసిందని ప్రజలంతా ప్రశంసిస్తున్నారు. అయితే దీనికి కోర్టోవాలనుకుంటే భయంతో వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వ నేత అర్హత కూడా జగన్ సంపాదించుకోలేక పోయారని ఆనం విమర్శించారు. ప్రభుత్వం పని చేయకపోతే అసెంబ్లీలోకి వచ్చి చర్చించాలని.. జగన్ ప్రభుత్వంలో చేసిన పనులు, కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులు అసెంబ్లీలో చర్చిస్తే ప్రజలకు స్పష్టత వస్తుందని తెలిపారు మంత్రి ఆనం.. వైఎస్ జగన్ పార్టీలో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను ప్రజలు కూడా మర్చిపోయారని వ్యాఖ్యానించారు. ఇప్పుడు కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పని చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తుది నిర్ణయం తీసుకుంటారని ఆనం చెప్పారు.

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (లు) లపేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ వెంకటేశ్వరరావు అంగదాల (రుణగ్రహీత), 2. శ్రీమతి సుధారాణి అంగదాల (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 11-218, రామనగరం, రామనగరం, లక్ష్మీపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521126. రుణ ఖాతా నెంలు. AP/VWD/GDVD/A000000035. | 20-06-2025 రూ. 22,31,314/- | 03-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): కృష్ణా జిల్లా, చల్లపల్లి ఎస్ఆర్ఓ, చల్లపల్లి మండలం, లక్ష్మీపురం పంచాయతీ ఏరియా, లక్ష్మీపురం గ్రామం, రామ నగర్ రెవెన్యూ, డోర్ నెం. 11-135 దగ్గర, లక్ష్మీపురం, హెచ్/ఓ. రామ నగరం, ఆర్.ఎస్. నెం. 551-1, దీనిలో 242 చ॥గ॥ల ఆస్తిలో 183 చ॥గ॥ల (దక్షిణ వైపు) విస్తీర్ణము మరియు అన్ని సౌకర్య హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వెడల్పు ఉమ్మడి రోడ్డు 37.5 అడుగులు, దక్షిణం: పోలమల విజయ లక్ష్మి స్థలం 45 అడుగులు, పడమర: గోరిపర్తి పోతురాజు స్థలం 37 అడుగులు, ఉత్తరం: అంగదల శ్రీ లక్ష్మి స్థలం 44 అడుగులు. | | |
| 2 | 1. శ్రీ గిరిబాబు కొనకళ్ల (రుణగ్రహీత), 2. శ్రీమతి మాధవి కొనకళ్ల (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 4-82, యుపి స్కూల్ దగ్గర, బంటుమిల్లి మండలం, అర్ధమూరు, కృష్ణ, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్ - 521369. రుణ ఖాతా నెంలు. AP/VWD/VJDA/A000000307. | 23-06-2025 రూ. 9,16,824/- | 06-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): కృష్ణా జిల్లా, బంటుమిల్లి మండలం, అర్తమూరు గ్రామము మరియు గ్రామ పంచాయతీ, డోర్ నెం. 2-150ఎ వద్ద ఆర్.ఎస్. నెం. 427-3సిలో 169.4 చ॥గ॥లు లేదా 141.63 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో ఆర్‌సిసి డాబా, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: యార్లగడ్డ వర్ధన రావ్ నుండి ఇతరులకు అమ్మిన ఆస్తి, దక్షిణం: కొనకళ్ళ అర్జునరావు ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: వీరంకి భద్రాచలం ఆస్తి. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసుల ను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 3 | 1. శ్రీమతి పోలేరమ్మ పాలపర్తి (రుణగ్రహీత), 2. శ్రీ వంశీరామ్ పాలపర్తి (సహ-రుణగ్రహీత), 3. శ్రీ గోవిందు పాలపర్తి (సహ-రుణగ్రహీత), అందరి నివాసం: 11-20, ఎస్‌టి కాలనీ, పసుమర్రు, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్ - 522616. రుణ ఖాతా నెంలు. AP/VWD/VJDA/A000000859. | 10/07/2025 రూ. 9,89,649/- | 06-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మండలం, పసుమర్రు గ్రామ పంచాయతీ పరిధి, పసుమర్రు గ్రామం, సర్వే నెం. 212/సి1లో 339.44 చ॥గ॥ల స్థలంలో 935 చ॥అ॥ల ఆర్‌సిసి డోర్ నెం. 9-25 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ - 47 అడుగుల, దక్షిణం: పాలపర్తి కోటేశ్వరరావు ఇంటి స్థలం - 65 అడుగులు, పడమర: సీతన్న కాల్వ- 47 అడుగులు, ఉత్తరం: పాలపర్తి హనుమంతరావు స్థలం - 65 అడుగులు. | | |
| 4 | 1. శ్రీ వెంకటేష్ బసరాజుపల్లి (రుణగ్రహీత), 2. శ్రీ శ్రీనివాసరావు బసరాజుపల్లి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం. 6-176, వార్డ్ 15, రైతు బరోసా కేంద్రం దగ్గర, వోడ్రై సెంటర్, పసుమర్రు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522616. రుణ ఖాతా నెంలు. AP/VWD/VJDA/A000000647. | 10/07/2025 రూ. 6,03,608/- | 06-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ప్రస్తుతం పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఎస్ఆర్ఓ, చిలకలూరిపేట మండలం, పసుమర్రు గ్రామము, పసుమర్రు గ్రామ పంచాయతీ ఏరియా, 126 చ॥గ॥లు లేదా 105.34 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడుతున్న గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన భూమి మరియు సగం పూర్తైన ఆర్‌సిసి భవనము డి.నెం. 688-1, డోర్ నెం. 5-131, అసెస్‌మెంట్ నెం. 931, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహాయావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు 27 అడుగులు, దక్షిణం: పాటిబండ్ల సౌభాగ్యం కు చెందిన ఆస్తి - 42 అడుగులు, పడమర: గొట్టిపాటి హనుమంతరావు కు చెందిన ఆస్తి - 27 అడుగులు, ఉత్తరం: రోడ్ - 42 అడుగులు. | | |
| 5 | 1. శ్రీ రామి రెడ్డి ఈమని (రుణగ్రహీత), 2. శ్రీమతి ఈమని లక్ష్మీ సౌజన్య (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 4-108/ఏ, తుములూరు గ్రామం, కొల్లిపర మండలం, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522304. రుణ ఖాతా నెంలు. AP/GNT/GNTR/A000000107. | 10/07/2025 రూ. 16,35,903/- | 06-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కొల్లిపర ఉప జిల్లా, తుమ్మలూరు పంచాయతీ ఏరియా, తుములూరు గ్రామ సర్వే నం. 443/ఎ2, ఆస్తి డోర్ నెం. 4-104, అసెస్‌మెంట్ నెం. 684, 202 చ॥గ॥ల స్థలం, ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 4 గజాల వెడల్పు మార్గం, దక్షిణం: గుంటూరు నుండి హనుమాన్‌పాలెం రోడ్డు, పడమర: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉత్తరం: దాత యొక్క మిగిలిన స్థలం (ఈమని రామి రెడ్డి మరియు ఇతరులు). పైన పేర్కొన్న సరిహద్దులలో 292.2 చ॥గ॥లు లేదా 244.14 చ॥మీ॥ల స్థలం ఆర్‌సిసి డాబా ఇల్లు. | | |
| 6 | 1. శ్రీమతి నాగమణి అత్తలూరి (రుణగ్రహీత), 2. శ్రీ రామ కోటేశ్వరరావు మాలెంపాటి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 15-14ఎ, అట్లులూరివారిపాలెం, దుగ్గిరాల, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522308. రుణ ఖాతా నెంలు. AP/VWD/VJDA/A000000933. | 16/07/2025 రూ. 8,33,025/- | 06-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, అట్లలూరిపాలెం గ్రామపంచాయతీ, వల్లభపురం శివారు, కొల్లిపర ఎస్ఆర్ఓ, వల్లభపురం గ్రామం, డోర్ నెం. 15-13/1లో ఉన్న డిమార్కేషన్ నెం. 396/1, బ్లాక్ నెం. 15, అసెస్‌మెంట్ నెం. 24లోని ఆర్‌సిసి భవనంతో సహా 412.0 చ॥గ॥లు లేదా 344.47 చ॥మీ॥ల ఖాళీ స్థలం, అన్ని సౌలభ్య హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దుల: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: మేదర మెట్ల శ్రీనివాసరావు మరియు ప్రసాద్ ఆస్తి, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: మాలెంపాటి సాంబశివరావు ఆస్తి | | |
| 7 | 1. శ్రీ మౌలాలి షేక్ (రుణగ్రహీత), 2. శ్రీమతి సైదా బీ షేక్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం. 1-56, కొమ్ములపాడు రోడ్, బిసి కాలనీ, ఉర్దు స్కూల్ దగ్గర, సంతమాగులూరు, ఆంధ్రప్రదేశ్ - 523302. రుణ ఖాతా నెంలు. AP/GNT/CHRL/A000000573. | 23-06-2025 రూ. 10,24,400/- | 07-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట ఎస్ఆర్ఓ, సంతమాగులూరు మండలం, కొప్పరం గ్రామం, డి.నెం. 223 వద్ద 193.6 చ॥గ॥ల విస్తీర్ణము మరియు దానిలోని నిర్మాణాలు గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: షేక్ అల్లీషా ఆస్తి, దక్షిణం: షేక్ సైదా ఆస్తి, పడమర: పటాన్ మస్తాన్ షరీఫ్ ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు. | | |
| 8 | 1. శ్రీ చింతపల్లి మహమ్మద్ (రుణగ్రహీత), 2. శ్రీమతి జాన్ బి చింతపల్లి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 1-00, నబీద్ సెంటర్, మాచవరం గ్రామం, మాచారం మండలం, పల్నాడు జిల్లా, తంగెడ, ప్రభుత్వ పాఠశాల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522414. రుణ ఖాతా నెంలు. AP/GNT/GNTR/A000000193. | 10/07/2025 రూ. 9,45,069/- | 07-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్ జిల్లా, మాచవరం మండలం, మహావరం గ్రామ పంచాయతీ ఏరియా, మాచవరం గ్రామం, సర్వే నెం. 248, డోర్ నెం. 3-102, అసెస్‌మెంట్ నెం. 1256, 82.5 చ॥గ॥లు లేదా 69.98 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి డాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అట్లూరి సాంబశివరావుకు చెందిన ఇల్లు - 15'51", దక్షిణం: షేక్ సుబానీకి చెందిన స్థలం - 48'84", పడమర: పంచాయతీ రోడ్డు - 14'85", ఉత్తరం: అట్లూరి సాంబశివరావుకు చెందిన ఇల్లు - 48'84". పైన పేర్కొన్న సరిహద్దులలో 82.5 చ॥గ॥లు లేదా 69.98 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి డాబా ఇల్లు. | | |
| 9 | 1. శ్రీమతి మాదాసు వీరాంజమ్మ (రుణగ్రహీత), 2. శ్రీ మాదాసు సాంబశివరావు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: గోపాలపురం గ్రామం, ఎడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా, అంగనవాడి స్కూల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522529. రుణ ఖాతా నెంలు. AP/GNT/GNTR/A000000332. | 10/07/2025 రూ. 7,30,667/- | 07-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నరసరావుపేట (ఆర్‌డి) - నరసరావుపేట ఎస్ఆర్ఓ - బాపట్ల జిల్లా - సంతమాగులూరు మండలం హెచ్/ఓ. కొప్పారం- పత్తేపురం గ్రామ పంచాయతీ ఏరియా - కొప్పారం గ్రామం - డి.నెం. 826 - డోర్ నెం. 9-319- అసెస్‌మెంట్ నెం. 100 - 121 చ॥గ॥ల స్థలం విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొమరగిరి కోటేశ్వరరావు ఆస్తి 65 అడుగులు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, 18 అడుగులు, పడమర: కొమరగిరి యోగమ్మ ఆస్తి, 65 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, 18 అడుగులు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 08.11.2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

## స్వాతంత్రోద్యమంలో
# ప్రేరణ మంత్రం వందేమాతరం !



ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృభూమి..అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమాతరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్ధత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరుగయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్యనూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగు తోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్థనాగీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగించింది. స్వాతంత్ర్య ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లు తోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తంగా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడింది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజనాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టపడరు. ఇది మనదేశ దౌరభాగ్యంగా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమాలకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉద్యమంలో పాటే పరవళ్లు తొక్కపోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందేమాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమంతటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడమే కాదు, సాంస్కృతిక జాతీయవాదానికి బీజం వేసింది. భారతదేశమంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభావాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబోధించింది. మహర్షి అరవిందుడు వర్ణించినట్లు–బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు సంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైంది. అణువణువునా మాతృభూమిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమాతరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు

రక్తమోడుతున్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగుబాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరించారు. మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలిసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉ ద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానాలకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది. భారతదేశపు ఆత్మ నుంచి జనించిన ఈ గీతం అజరామజరంగా నిలుస్తుంది. తరతరాలకు ఉత్తేజమిస్తుంది. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి... నిరంతరం స్ఫూర్తి పొంది... సదా కార్యాచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానంగా వందేమాతరం నిరంతర స్మరణ కావాలి. పాలకులు దీన్ని ప్రేరణగా తీసుకుని భారత పునరుజ్జీవానికి అంకితం కావాలి. కేవలం గీతాలాపనతో సరిపుచ్చక భారత ఉజ్వల భవిష్యత్‌కు ప్రేరణగా తీసుకోవాలి. దేశముందు వందనం చేయడంతో పాటు, సంకల్ప సిద్ధి కోసం వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. దేశీయంగా స్వయం సమృద్ధి సాంధించేందుకు నేటికీ ఇది ప్రేరణ మంత్రంగా నిలవాలని ఆశిద్దాం.

# ఔను..భారత్ పర్యటనకు వెళ్ళే ఆలోచన ఉంది

### మోడీ మంచి మిత్రుడు..వాణిజ్య చర్చలు సాగుతున్నాయి
### నా ఒత్తిడితో రష్యా నంచి చమరు కొనుగోళ్లు ఆపారు
### స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**న్యూఢిల్లీ,నవంబర్7(నినాదం):** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది భారత్ పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మంచి మిత్రుడని చెప్పిన ట్రంప్.. భారత్‌తో వాణిజ్య చర్చలు అద్భుతంగా సాగుతున్నాయన్నారు. త్వరలో భారత్–అమెరికా వాణిజ్య చర్చలు కొలిక్కివస్తాయని ట్రంప్ తెలిపారు. భారత్‌లో పర్యటనకు సిద్ధమవు తున్నారు. వచ్చే ఏడాదిలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉంది. ఈ విషయంపై స్వయంగా హింట్ ఇచ్చిన ట్రంప్.. ప్రధాని మోదీ పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్– అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. బరువు తగ్గించే మందుల ధరలను తగ్గించడానికి సంబంధించి కొత్త ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీతో వాణిజ్య చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని తెలిపారు. రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోళ్లను భారీగా తగ్గించిందని కూడా ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. ఇరు దేశాల వ్యాపార ఒప్పందాల నేపథ్యంలో తాను త్వరలో భారత్‌ను సందర్శిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీ గొప్ప మిత్రుడని, మహానుభావుడని కీర్తించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు భారత్ దాదాపు ఆపేసిందని, ఇది తన ఒత్తిడికి ఫలితమని కూడా ట్రంప్ అన్నారు. ఇలా ఉండగా, రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌ల నేపథ్యంలో రెండు దేశాలు మార్చి



నుంచి ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందం కోసం ఇప్పటికి ఐదు రౌండ్ల చర్చలు జరిపాయి. మా మధ్య చర్చలు జరుగుతున్నాయి. నేను అక్కడికి రావాలని ఆయన కోరుకుంటున్నారు. మేము దాన్ని పరిశీలిస్తున్నాం. నేను వెళ్తాను. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి' అని ట్రంప్ అన్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది భారత్ లో పర్యటించాలని మీరు ప్లాన్ చేస్తున్నారా? అని ఓ విలేకరి ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'అలా కావొచ్చు. అవును' అని పేర్కొన్నారు. కాగా.. ట్రంప్ పర్యటనపై వైట్‌హౌస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇదిలావుంటే ప్రముఖ ఊబకాయం మందుల ధరల తగ్గింపు లక్ష్యంగా పలు ఫార్మా కంపెనీలతో ట్రంప్ కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం గురించి వైట్‌హౌస్‌లో విలేకరులకు వివరిస్తుండగా.. అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ట్రంప్ పక్కన ఉన్న.. ఓ ఫార్మాస్యూటికల్ ఎగ్జిక్యూటివ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కార్యక్రమానికి కొంతసేపు అంతరాయం కలిగింది. పడిపోయిన వ్యక్తి నోవో నార్డిస్క్ ఎగ్జిక్యూటివ్ గోర్డాన్ ÷రైడ్లేగా తెలుస్తోంది. ఈ సంఘటనపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ మాట్లాడుతూ.. ఆయన స్పృహ తప్పారని వెల్లడించారు. వైట్‌హౌస్ వైద్యబృందం వెంటనే స్పందించి ఆయనకు చికిత్స అందించినట్లు తెలిపారు.

# వందేమాతరం – 150 ఏళ్ల జాతీయ గీతం వైభవం

భారత స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణం పోసిన జాతీయ గీతం "వందేమాతరం". ఈ రెండు పదాలు భారతమాతపై ఉన్న భక్తి, గౌరవం, త్యాగం, జాతీయ చైతన్యం కలగలసిన మంత్రంలా దేశమంతా మార్మోగాయి. 2025లో ఈ గీతం ఆవిర్భవించి 150 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యం. ఇది కేవలం గీతం కాదు, ఒక యుగ ప్రవాహం. స్వాతంత్ర్య ఉద్యమానికి దీప్తిమంతమైన జ్యోతి. బంగాళా దేశభక్త కవి బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ 1875 ప్రాంతంలో రచించిన ఈ గీతం, 1882లో ప్రచురితమైన ఆయన మహత్తర నవల 'ఆనందమఠం'లో చోటు పొందింది. అందువల్ల వందేమాతరం భారతీయ జాతీయ చైతన్యానికి మూల ప్రేరణగా నిలిచింది. బంకిమ్ చంద్రుడు బ్రిటిష్ పాలనలో ఉద్యోగం చేస్తూనే జాతి గౌరవాన్ని కాపాడే తపనతో జీవించాడు. ఆయన సాహిత్యం జాతీయ ఆత్మ విశ్వాసానికి ప్రతిబింబం. 'ఆనంద మఠం' నవలలో సన్యాసులు దేశమాతను దేవతగా దర్శించి, ఆమె విముక్తి కోసం త్యాగ యజ్ఞం చేస్తారు. ఆ సందర్భంలో వారు పాడిన గీతమే "వందేమాతరం". అందువల్ల ఈ గీతం ఆధ్యాత్మికత, భక్తి, దేశభక్తి, త్యాగం అన్నింటికీ సంకేతంగా నిలిచింది. వందేమాతరం కవితా నిర్మాణం సంస్కృత, బంగ్లా భాషల సమ్మేళనంగా రూపుదిద్దుకుంది.




వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలామ్ సస్యశ్యామలాం మాతరం" అన్న పంక్తులు భౌగోళిక సౌందర్యం, ప్రకృతి సంపద, మాతృభూమి సౌభాగ్యాన్ని ప్రతిబింబిస్తాయి. తదుపరి చరణాలలో ఆమెను దుర్గా రూపిణిగా, భక్తి శక్తిగా, భారత మాతగా దర్శించారు. బంకిమ్ చంద్రుడు భూదేవిని ఆరాధించే ఆధ్యాత్మిక స్ఫూర్తిని దేశభక్తి రూపంలో వ్యక్త పరిచాడు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా




దేశమంతా ఉప్పొంగుతుండగా, వందేమాతరం స్వరమే ప్రజల్లో చైతన్యాన్ని రగిలించింది.

1905లో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతానికి స్వరరచన చేశారు. అదే సంవత్సరం బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో ఆయన స్వయంగా ఈ గీతాన్ని ఆలపించారు. సభ మొత్తం ఉత్సాహభరితమైంది. ఆ సమయంలో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశమంతా ఉప్పొంగుతుండగా, వందేమాతరం స్వరమే ప్రజల్లో చైతన్యాన్ని రగిలించింది.

సుభాష్ చంద్రబోస్, అరబిందో ఘోష్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్ వంటి నాయకులు దీన్ని స్వాతంత్ర్య యాత్ర యొక్క జాతీయ నినాదంగా మార్చారు. విద్యార్థుల నుండి విప్లవకారుల దాకా ప్రతి ఒక్కరి పెదవులపై "వందేమాతరం" ప్రతిధ్వనించింది. ఆ ధ్వని జైళ్లలోనూ, వీధులలోనూ, సభలలోనూ మార్మోగి బ్రిటిష్ పాలకులకు భయాన్ని కలిగించింది. బ్రిటిష్ ప్రభుత్వం ఈ గీతాన్ని విప్లవ నినాదంగా భావించి నిషేధించింది. దానిని పాడిన వారిపై కేసులు, అరెస్టులు జరిగాయి. కానీ ప్రజల గళాన్ని ఎవరూ ఆపలేక పోయారు. వందేమాతరం భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రజల గుండెల్లో జ్వాలగా మిగిలింది. 1911లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సభలో వందేమాతరాన్ని జాతీయ గీతంగా ఆమోదించారు. స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగ సభలో దీనిపై విస్తృత చర్చ జరిగింది. చివరగా 1950 జనవరి 24న రాజ్యాంగ సభ నిర్ణయించింది %–% "జనగణమన"ను జాతీయ గానంగా, "వందేమాతరం"ను జాతీయ గీతంగా సమాన గౌరవంతో గుర్తించబడుతుంది అని. ఈ విధంగా రెండు గీతాలు భారతదేశ జాతీయ ఆత్మను ప్రతిబింబించే ద్విప్రతీకాలుగా నిలిచాయి. కాలక్రమేణా కొంతమంది మతపరమైన కారణాలతో వందేమాతరంపై అభ్యంతరాలు తెలిపారు. దేవతారూప ఆరాధన వలె ఉన్నందున దీనిని పాడడం మతపరంగా సమ్మతం కాదని కొందరు భావించారు. కానీ జాతీయ నాయకులు దీనిని రాజకీయ, ఆధ్యాత్మిక, జాతీయ గీతంగా నిర్వచించారు. వందేమాతరం అంటే మాతృభూమికి వందనం అని, ఇది మతపరమైనది కాదు, జాతీయ గౌరవానికి చిహ్నమని వారు స్పష్టంచేశారు. వందేమాతరం గీతం స్వాతంత్ర్యం అనంతరం కూడా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచింది. విద్యాసంస్థల్లో, జాతీయ పండుగల సందర్భంగా, సైనిక శిబిరాల్లో, సభల్లో ఈ గీతం ప్రతిధ్వనిస్తుంది. సినిమాల్లో, నాటకాల్లో, సంగీత ప్రదర్శనల్లో దీని స్వరాలు తరతరాలను ప్రేరేపిస్తున్నాయి. లతా మంగేష్కర్, హేమంత్ కుమార్, ఏ.ఆర్. రెహ్మాన్ వంటి గాయకులు దీనికి కొత్త ఊపిరి పోశారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వేళ ఈ గీతం వినిపించినపుడు ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో నిండిపోతుంది. "వందే మాతరం" అంటే మాతృభూమికి నమస్కారం. ఈ గీతం మన తల్లి అయిన భూమిని, ఆమె నీటిని, పంటలను, ప్రజలను, గాలి, ప్రకృతిని స్మరించే ఆధ్యాత్మిక గానం. బంకిమ్ చంద్రుడు తన కలం ద్వారా భారత మాతను దేవతగా, దేశాన్ని ఆలయంగా చూశాడు. ఆయన దృష్టిలో దేశప్రేమ అంటే పూజబీ త్యాగం అంటే స్వాతంత్ర్య సాధన. వందేమాతరం 150 ఏళ్ల చరిత్ర అంటే భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర. ఇది భారత సాహిత్య, సంగీత, సంస్కృతీ చైతన్యాల సమ్మేళనం. నేడు యువత ఈ గీతంలోని భావాన్ని లోతుగా గ్రహించి దేశ సేవలో నిమగ్నమవ్వడం నిజమైన గౌరవం. దేశభక్తి అనేది నినాదం కాదు, నిబద్ధత. వందేమాతరం ఆ నిబద్ధతకు ప్రతీక. సుజలం సుఫలం మలయజ శీతలమ్ శస్యశ్యామలం మాతరం %–% వందే మాతరం.

**–రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్టు,**
**కాలమిస్టు...9440595494**

## టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ
### తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం



న్యూయార్క్,నవంబర్7 (నినాదం): ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితిలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ మరో ఘనత సాధించేందుకు సిద్ధమవుతున్నారు. టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ ఇచ్చేందుకు కంపెనీ వాటాదారులు అంగీకరించారు. దీంతో త్వరలోనే ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశాలు కన్పిస్తున్నాయి. టెస్లా ఇప్పటికే భారత్‌లోనూ అడుగిడింది. టెస్లా కార్లకు ఇక్కడా గిరాకీ ఏర్పడింది. దీనికితోడు ఎగిరే కార్లను ప్రవేశ పెడతానని అన్నారు. గురువారం టెస్లా (కంపెనీ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలో మస్క్‌కు భారీ ప్యాకేజీ ఇచ్చేందుకు 75 శాతం మందికి పైగా షేర్ హోల్డర్స్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్యాకేజీ ప్రకటన వెలువడిన అనంతరం మస్క్ ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలో రోబోతో కలిసి వేదికపై డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ క్రమంలో మస్క్ మాట్లాడుతూ.. తనకు మద్దతుగా ఓట్లు వేసిన వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ ప్రకటన నేపథ్యంలో టెస్లా షేర్లు పెరిగినట్లు రాయిటర్స్ పేర్కొంది. మస్క్ కనీసం ఏడున్నర సంవత్సరాలు టెస్లాలో ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా తాజా ప్యాకేజీని ప్రకటించినట్లు తెలుస్తోంది. సెప్టెంబరులో దీన్ని ప్రవేశపెట్టినప్పుడు టెస్లాలో మస్క్ వాటా 12 శాతంగా ఉంది. అది ఇప్పుడు 25 శాతానికి పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా అయితే ఆయన వేతనం రోజుకు 237 మిలియన్ డాలర్లకు చేరుతుంది. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద వేతన డీల్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. మస్క్ ప్యాకేజీని పెంచే విషయంపై టెస్లా బోర్డు వాటాదారులకు కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. దీనికి మద్దతిచ్చేందుకు తిరస్కరిస్తే.. ఆయన కంపెనీ నుంచి వైదొలగవచ్చని పేర్కొంది.

# పీఈఎస్ఇ చట్టం ఖూనీ..
## తెలంగాణలో ఆదివాసీల స్వయం పాలనపై సర్కార్ దాడి!
### జల్–జంగల్–జమీన్ వర్సెస్ సర్కార్.. అధికారం గ్రామ సభదా, ప్రభుత్వానిదా!

తెలంగాణ ప్రభుత్వం అయిదో షెడ్యూల్ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ/గిరిజనేతరులు) కేటాయింపులు (రిజర్వేషన్లు) అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం, రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభానికి దారి తీసింది. గ్రామ సభదే తుది నిర్ణయం అని చెప్పే పంచాయతీల విస్తరణ (PESA - 1996) చట్టం స్ఫూర్తిని, రాష్ట్రపతి అధికారాలను కాలరాస్తూ ప్రభుత్వం చేస్తున్న ఈ చట్ట విరుద్ధ చర్యపై ఆదివాసీలు ఉగ్రరూపం దాల్చారు. ఈ చర్య గిరిజనుల రాజ్యపు హక్కులపై జరిగిన కుట్రపూరిత దాడిగా ఆదివాసీ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.


PESA చట్టం – ఎవరి ఆదేశాలు చెల్లుబాటు కావాలి?

భారతదేశంలో పల్లె ప్రజల స్వపరిపాలన కోసం వచ్చిన 73వ రాజ్యాంగ సవరణను ప్రత్యేక గిరిజన ప్రాంతాలకు విస్తరిస్తూ తెచ్చిన చట్టమే PESA (పంచాయతీల విస్తరణ చట్టం). ఈ చట్టం గిరిజనులకు తమను తాము పాలించుకునే హక్కు (Self-Governance) ను కల్పించింది. దీని ప్రధాన ఉద్దేశం, రాజధాని నుండి వచ్చే ప్రభుత్వ ఆదేశాల కంటే, గ్రామ స్థాయిలో గ్రామ సభ (Gram Sabha) నిర్ణయాలకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం. PESA చట్టం స్పష్టంగా, గ్రామ సభకు 'నీరు, అడవి, నేల' (జల్, జంగల్, జమీన్) వంటి సహజ వనరులపై, వడ్డీ వ్యాపారంపై, చిన్నపాటి వ్యాపారాలపై నియంత్రణాధికారం (Control) ఇచ్చింది. అయితే, ఇప్పుడు ప్రభుత్వం PESA చట్టాన్ని పట్టించుకోకుండా, తమ ఇష్టానుసారం కేటాయింపుల విధానాన్ని మార్చివేసింది. PESA చట్టంలోని నిబంధన 4(g) ప్రకారం, గిరిజనులకు మొత్తం స్థానాలలో సగం (50%) కేటాయింపులు ఉండాలి. ఇప్పుడు గిరిజనేతరులైన ఓబీసీలకు కేటాయింపులు పెంచడం ద్వారా ఈ 50% నిబంధన పూర్తిగా ఉల్లంఘించబడింది. నిజంగా షెడ్యూల్ ప్రాంతాలలో అధికారం గ్రామ సభదా? లేక ప్రభుత్వ పెద్దలదా? అనే ప్రధాన ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నమవుతోంది. ప్రభుత్వంPESA చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామ సభల అధికారాలను బలహీనపరుస్తోంది. ఈ విధంగా చట్టంలోని మౌలిక అంశాలనే పాలకుల తమ రాజకీయ లబ్ధి కోసం మార్చివేసే ప్రయత్నం చేయడం, ఆదివాసీల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.

రాజ్యాంగ అతిక్రమణ, రాష్ట్రపతి అధికారాలను విస్మరించడం

PESA చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా కొత్త నియమాన్ని అమలు చేయాలంటే, రాజ్యాంగంలోని అయిదో షెడ్యూల్ యొక్క నిబంధనలను తప్పక పాటించాలి. ఆర్టికల్ 244(1) ప్రకారం, ఈ ప్రత్యేక ప్రాంతాలకు సంబంధించిన ఏ చట్టంలో మార్పు చేయాలన్నా, భారత రాష్ట్రపతి యొక్క ఆమోదం తప్పనిసరి. గవర్నర్, రాష్ట్రపతికి నివేదిక (రిపోర్ట్) సమర్పించాలి.

అయితే, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనేతరులకు కేటాయింపులు ఇవ్వడానికి రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ, రాష్ట్రపతి అనుమతి లేకుండానే ఆదేశాలు జారీ చేసిందనేది ఆదివాసీల ప్రధాన ఆరోపణ. ఇది కేవలం న్యాయపరమైన లోపం కాదు, దేశ రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి అధికారాలపై ప్రభుత్వం చేసిన దాడిగా పరిగణించాలి. తమకు అనుకూలంగా రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ నిబంధనలను విస్మరించడం అనేది పాలకుల అధికార దుర్వినియోగానికి పరాకాష్ట. ఈ చర్య రాజ్యాంగ పవిత్రతను




భంగపరుస్తోంది అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. చట్టాన్ని రక్షించాల్సిన ప్రభుత్వమే చట్టాన్ని అతిక్రమించడం ద్వారా, ఆదివాసీల హక్కుల పరిరక్షణలో తన వైఫల్యాన్ని నిరూపించుకుంది.

భూమి ఆక్రమణలకు దారి – వలసల ఆహ్వానం

పాలనలో గిరిజనేతరుల జోక్యం పెరిగితే, అది నేల ఆక్రమణ (Land Alienation) కు దారితీస్తుందని ఆదివాసీలు తీవ్రంగా భయపడుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో నేల బదిలీలను నిషేధించే గిరిజన నేల రక్షణ చట్టాలు (POTయాక్ట్‌లు) ఉన్నప్పటికీ, పాలక స్థానాల్లోకి గిరిజనేతరులు వస్తే, ఆ చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తారు. ఫలితంగా, పరోక్షంగా అక్రమంగా నేల ఆక్రమణలకు పాల్పడే అవకాశం పెరుగుతుంది. ఇది గిరిజనేతరుల వలసలకు దారితీసి, గిరిజనులను వారి సొంత నేలలోనే అస్తిత్వం (Identity) కోల్పోయేలా చేస్తుంది. నేలపై తమ నియంత్రణను కోల్పోతే, తమ సంస్కృతి, జీవనాధారం మొత్తం నాశనమవుతుందని ఆదివాసీలు ఆవేదన చెందుతున్నారు. పాలకుల ఈ చర్య కుట్రపూరితమైనది అని గిరిజన పెద్దలు ఆరోపిస్తున్నారు.

ఉద్యమానికి సన్నద్ధం

ప్రభుత్వం యొక్క ఈ నిర్ణయం చట్ట విరుద్ధమైనది మరియు గిరిజన హక్కులను హరించేది. ప్రభుత్వం తక్షణమే రాజ్యాంగ విరుద్ధమైన ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ సంఘాలు అల్టిమేటం జారీ చేశాయి. %భాజుభూా% చట్టం మరియు అయిదో షెడ్యూల్ నిబంధనలను కాపాడటానికి, తమ హక్కుల పరిరక్షణ కోసం కోర్టుల్లో చట్టపరమైన పోరాటం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని గిరిజన నాయకులు హెచ్చరించారు. ఈ ఉద్యమం, కేవలం కేటాయింపుల గురించి కాదుబీ ఆదివాసీల అస్తిత్వం, ఆత్మగౌరవం మరియు స్వయం పాలన హక్కుల పరిరక్షణ గురించి. రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిన పాలకులకు, గిరిజనులు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని గిరిజన పెద్దలు గట్టిగా హెచ్చరిస్తున్నారు.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



# పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు
## ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా

మాస్కో,నవంబర్7(నినాదం):పాకిస్థాన్‌కు చెందిన పత్రికల తీరుపై మాస్కో మండిపడ్డది. వ్యతిరేక, అసత్య కథనాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ది ఫ్రాంటియర్ పోస్టు అనే ఆంగ్ల భాషా దిన పత్రికపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. మాస్కోకు వ్యతిరేకంగా ఈ పత్రిక కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు పాక్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ది ఫ్రాంటియర్‌లో రష్యన్ వ్యతిరేక కథనాలను మేం గమనించాం. ఈ పత్రికకు సంబంధించిన ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున దీన్ని పాకిస్థానీ అని పిలువలేము. పత్రిక తన సంపాదకీయంలో నిరంతరం రష్యా విదేశాంగ విధానం, నాయకత్వాన్ని విమర్శిస్తూ కథనాలు ప్రచురిస్తుందని పేర్కొంది. ఇతర దేశాల అజెండాపై కథనాలను ఎంపిక చేసే విషయంపై అమెరికనైజ్ బృందం బాధ్యత వహిస్తుందని.. అది రష్యా విదేశాంగ విధానాలకు, అధ్యక్షుడు పుతిన్ విమర్శకులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించింది. తమ దేశానికి సానుకూలంగా ఉండే ఒక్క కథనం కూడా ఈ పత్రికలో రాలేదని పేర్కొంది. అఫ÷–గాన్ వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే ఈ వార్తా పత్రిక.. మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్‌ను పూర్తిగా విస్మరించడం గమనార్హం అని వెల్లడించింది. ఈ సందర్భంగా యూఎస్‌కు చెందిన ఫ్రాంటియర్ పత్రిక జర్నలిస్టులు.. రష్యా ఆర్థిక



పతనం అంచున ఉన్న దుర్భల దేశంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. తమ దేశ ఆర్థికవ్యవస్థను సమర్థించింది. ఏ దేశ చరిత్రలోనూ ఇంతకుముందు లేనివిధంగా.. బయట ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నా తమ ఆర్థికవ్యవస్థ స్థిరమైన పురోగతిలో ఉందని వెల్లడించింది. 2024లో రష్యా జీడీపీ 4.1 శాతం పెరిగిందని పేర్కొంది. ఇలాంటి కథనాలు ప్రచురించే ముందు నిజాలు తెలుసుకోవాలని సూచించింది.

# తెలంగాణలో వ్యవసాయ రంగ సామర్థ్యం.. ప్రాధాన్యతలు

భారతదేశంలో తెలంగాణ నేలలకు భూసార పరిరక్షణ నిర్వహణకు చక్కని అనుకూల పరిస్థితులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రకాల పంటలకు నేలలు అనువైనవిగా ఉన్నాయి. ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పప్పులు, పండ్లతోటలు, పచ్చిక పొలాలు అడవులు మొదలైనవి అనేక రకాల పచ్చదనానికి ఈ నేలలు అనుకూలమైనవి. వ్యవసాయ పరిశోధనలు అత్యున్నత స్థాయి గల అనేక సంస్థలు ఇక్కడ నెలవై ఉన్నాయి. ఉదాహరణకు ఐ సి ఏ ఆర్ తో పాటు డిఆర్‌ఆర్డిఓఆర్, ఎన్ఐపిహెచ్ఎం, ఇంకా ఎం ఏ ఏ, నార్మమ్ ,ఎం ఆర్ ఎంఎన్ ఐ, ఆర్ డి ఎన్ ఎఫ్ డి బి, సి ఆర్ ఐ డి ఏ, ఎన్ఆర్సిఎస్, లాంటి ప్రఖ్యాత సంస్థలు వ్యవసాయం దాని అనుబంధ రంగాల వృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయి.

తెలంగాణలో వ్యవసాయ రంగ నిరోధకాలు: రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందో అన్ని అవరోధాలు కూడా ఉన్నాయి. తెలంగాణలోని నిలకడ లేని వర్షపాతం వల్ల కొన్ని సందర్భాల్లో వరదలు రావడం వల్ల ఉత్పత్తికి తీవ్ర ప్రభావం పడుతుంది. అకాల వర్షపాతం వల్ల నేలలో సేంద్రియ పదార్థం అభివృద్ధి తగ్గి నత్రజని శాతం తగ్గి తీవ్ర నష్టం కలుగుతుంది. వ్యవసాయంలో 63 శాతం వర్షాధారమే కాబట్టి వ్యవసాయ రంగాన్ని ఇది తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. రైతులకు 50 శాతం ఆదాయం తగ్గి ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యవసాయదారుల్లో సుమారు 85% సన్నకారు చిన్న కారు రైతులే. అంతేకాకుండా వారందరూ నిరుపేద సామాజిక ఆర్థిక వర్గానికి చెందినవారు కావడంతో వీరు వ్యవసాయం కోసం రుణాలు చేయడంతో రుణగ్రస్తులై అనేక విధాలుగా మానసిక వత్తుడులకు గురవుతున్నారు.

తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి సూచనలు: సరైన పంటలు రకరకాలను ఎంపిక చేసుకోవడం వర్షం కురిసే సమయంలోనే పంట ఫలన దశకు వచ్చే అవకాశం ఉంటుంది. పంట ద్వారా లభించే ఉత్పత్తి పెరగడమే కాకుండా పంటల సాగుకు ప్రయోజనకరంగా ఉండేలా చేయాలి. తేమ ఒత్తిడి కొనసాగే పరిస్థితులతో పాటు పొడి నేలలు మంచి దిగుబడి ఇచ్చే సామర్థ్యం గల పంటరకాన్ని ఎంపిక చేసుకోవాలి. మరో మాటలో చెప్పాలంటే స్వల్ప వ్యవధి కరువు తట్టుకోగల శక్తి హెచ్చు దిగుబడి వర్షం కురిసే కాలంలోనే పంట చేతికి రావడం రుతుపవనాలు తదనంతర కాలంలో ఏదైనా పంటలకు హాని కలగని శక్తి లాంటి లక్షణాలు గల పంట రకాలను ఎంపిక చేసుకోవాలి. నేలలోతు భూసారం తేమ లక్షణాలు వర్షం



కురిసే పరిణామం దాని పంపిణీ మొదలైనవి పంటల ఎంపికలో ప్రధాన పాత్రను పోషిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రతికూలతలు ఉన్నప్పటికీ అందుబాటులో ఉన్న సాంకేతిక విజ్ఞానంతో వ్యవసాయాన్ని సామర్థ్యాన్ని పెంచవచ్చు. వ్యవసాయ ఉత్పత్తికి కావలసిన భవిష్యత్ అవసరాల దృష్టిలో ఉంచుకొని తెలంగాణ వ్యవసాయ ప్రణాళిక రూపొందించుకోవాలి. ముఖ్యంగా తెలంగాణ రైతాంగానికి విత్తనాల నిర్వహణలో రైతులు సాధికారతను సాధించేలా చూడడం. వారు సకాలంలో మంచి నాణ్యమైన విత్తనాలను సరసమైన రేటుకు సమకూర్చుకొనేలా చేయడం ప్రధాన విషయం. దానికోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం పర్యావరణహితంగా మార్చేలా రైతుల సాధికారకత పెంచడం హెచ్చుతగ్గులు అధికమించేలా వ్యవసాయ అభివృద్ధికి కొత్త ప్రయత్నాలు చేయడం. బిందు సేద్యం తుంపర సేద్యం లాంటి విధానాల ద్వారా సరైన నీటి యాజమాన్య నిర్వహణ విధానాలు అవలంబించడం. మార్కెట్ సమాచారం వాతావరణ సమాచారం రైతులకు అందించడం. రైతులకు వివిధ ప్రదర్శనలు శిక్షణ అందించడం. సరైన పోషక నిర్వహణ ద్వారా ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవడం. అలా చేయడం పంటల ఉత్పత్తి ఉత్పాదనలో వెనుకబడిన ప్రాంతాల్లో సాంకేతిక విజ్ఞానం ద్వారా ఆలోటును భర్తీ చేయించడం. రైతుల వద్దకు పంట పొలాల వద్దకు సాంకేతిక వినియోగం కోసం సిబ్బందిని (ఏవోలు, ఏఈఓ) పంపించే ఏర్పాటు చేసి సేవలను అందించాలి. సమర్థవంతమైన భూసారం జలవరుల నిర్వహణకు వీలుగా భూమిని అభివృద్ధి చేయాలి. సేద్యం చేసే భూమి విస్తీర్ణం పెంచేలా ఉపరితల భూగర్భ జల అవకాశాలను ఉపయోగించాలి. సాంకేతిక కృషి అవసరం భూమిలో నీటి శాతాన్ని పెంచడానికి చెక్ డాంల నిర్వహణ ప్రతి నీటిబిందువును వృధాగా పోకుండా భూమిలోనే ఇంకే ఏర్పాట్లు చేయాలి. పంట మార్పిడి విధానాన్ని అవలం బించి రైతులు నష్టపోకుండా వ్యవసాయ రంగాన్ని తీర్చిది ద్దాలి. దానికి తగిన సలహాలు సకారాలు అందించాలి. వ్యవసాయం వాణిజ్యపరంగా గిట్టుబాటు అయ్యే ప్రభుత్వ విధానం ప్రభుత్వం ప్రకటించాలి. వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలి. రైతులకు అన్ని విధాలుగా బాసటగా నిలవా ల్సిన అవసరం ఉంది. ఆహా ర సమస్య ఏర్పడకుండా ఉండాలంటే అన్నదాత ఆయన రైతు సుభిక్షంగా ఉండాలి. రైతు బాగుపడ్డప్పుడే మనం అన్ని సమస్యలు అధికమించగలము. అందుబాటులో ఉన్న నీటి వనరులను వాడుకొని వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించాలి. అందువల్ల మన విధానకర్తలు వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వ సంస్థలు రైతులకు రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగాన్ని ప్రాధాన్యతను గుర్తించి తగిన విధంగా వ్యవహరించాలి. రైతులకున్న సాంప్రదాయ పరిజ్ఞానం మిశ్రమ పంటల విధానం ద్వారా భారీగా పంటల సాగులో వైవిధ్యం ప్రవేశపెట్టడం లాంటివి వర్షాధార ప్రాంతాల బహుముఖ సమస్యలకు సరైన పరిష్కారం చూపగలుగుతాయి. తెలంగాణ ప్రభుత్వ విధానాలు సాగును ప్రోత్సహించేటట్టు చేయడం. అదేవిధంగా ఆయా ప్రాంతాల లక్షలాది ప్రజల జంతువుల జీవనోపాధి ఆహారం మేత పౌష్టిక భద్రతకు సరైన భరోసా కల్పించాలి. ఈ విధంగా తెలంగాణ వ్యవసాయ రంగంలో నూతన వరవడిని సృష్టించి విప్లవాత్మకమైన విధానాల ద్వారా తెలంగాణ వ్యవసాయ రంగాన్ని నూతన వరవడితో సస్యశ్యామలంగా, ఎమ్మెస్ స్వామినాథన్ చెప్పినట్టు పంటల రంగంలోనూ పచ్చని పొలాలుగా తెలంగాణ ఒక వెలుగు వెలగాలని పచ్చని పైరుతో పాడి పంటలతో తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానం ఆక్రమించాలని కోరుకుందాం.

**పందిరి శ్రీనివాసులు**
**ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ**
**ఎంసీజే (జర్నలిజం)**
**పిజిడిసిజే (జర్నలిజం)**
**ఉస్మానియా యూనివర్సిటీ**



## వెలిగొండ అసంపూర్తిపై మంత్రి ఆవేదన

### గతంలో ప్రాజెక్ట్ జాతికి అంకితం అంటూ జగన్ మోసం

### ఫీడర్ కెనాల్‌ను పరిశీలించిన మంత్రి నిమ్మల

**ఒంగోలు (నినాదం):** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి 1996లో సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారని, 30 ఏళ్లుగా ప్రాజెక్టు నిర్మాణం జరగడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ప్రతి 15 రోజులకి ఒక సారి సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణంపై రివ్యూ చేస్తున్నారని, 2026 కల్లా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం అని చెప్పారు. నేడు ఇటీవల మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు పెండిరగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును వైఎస్ జగన్ జాతికి అంకితం అంటూ ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చేశారని ఆయన విమర్శించారు. ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు. మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి మంత్రి నిమ్మల ఈరోజు పరిశీలించారు. ప్రాజెక్టు పెండిరగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జంట సొరంగాల్లోకి వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని, ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణం డిజైన్స్ అప్రూవల్ చేయాలని సూచించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, 3 కి.వీరీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం రూ.456 కోట్లతో టెండర్లు పిలిచాం అని, ఈ నెలలో ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నాం అని మంత్రి నిమ్మల తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు పగలు, రాత్రి పనులు జరుగుతున్నాయి. వెలిగొండ నిర్మాణం పూర్తి కాకుండానే గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ ప్రారంభించారు. తల్లినీ, చెల్లిని మోసం చేసిన ఆయనకి ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చెయ్యడం లెక్కకాదు. జగన్ చర్యలు హాస్యాస్పదం. జగన్ మానసిక పరిస్థితి విచిత్రంగా ఉంది. జగన్ ప్రభుత్వంలో నిర్వాసితులకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. హంద్రీనివా రాయలసీమకి జీవనాడి. 2025లోనే హంద్రీనివా ప్రాజెక్టు పూర్తి చేశాం' అని మంత్రి నిమ్మల గుర్తు చేశారు.

## విమెన్ క్రికెటర్ శ్రీచరణికి

# రూ.2.5 కోట్ల నగదు పురస్కారం

### గ్రూప్ 1 ఉద్యోగంతో పాటు.. కడపలో ఇంటి స్థలం

### క్రికెటర్లను అభినందించిన సీఎం చంద్రబాబు, లోకేశ్

### గన్నవరం విమానాశ్రయంలో మంత్రుల ఘనస్వాగతం

**అమరావతి (నినాదం):** వన్డే ప్రపంచకప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం, మహిళా క్రికెటర్ శ్రీచరణిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారాన్ని ప్రకటించింది. ఆమెకు గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది. ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ శుక్రవారం ఉదయం సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారు కలిశారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఇరువురికి మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం, మంత్రి అభినందించారు. ఆపై శ్రీచరణి, మిథాలితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీచరణి పంచుకున్నారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళలు సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ టీమ్ విన్నర్ శ్రీచరణికి ఘన స్వాగతం లభించింది. శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీలు, మంత్రులు, శాప్ ఛైర్మన్ కలిసి శ్రీచరణి, మిథాలి రాజ్‌ను వెంటపెట్టుకుని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అయితే గన్నవరం నుంచి బెంజ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఏసీఏ మొదట భావించింది. ముఖ్యమంత్రితో భేటీ నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీని రద్దు చేశారు. చంద్రబాబును కలిసిన తర్వాత మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంను సందర్శించేందుకు శ్రీచరణి బయలుదేరి వెళ్లారు. అలాగే.. నేడు సొంత జిల్లా కడపకు శ్రీచరణి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రక్రికెట్ అసోషియేషన్ సౌజన్యంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్.. శ్రీచరణిని ఘనంగా సత్కరించనుంది. క్రికెటర్ శ్రీచరణి శుక్రవారం ఉదయం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. అనంతరం విరీడియాతో మాట్లాడారు. అందరి అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. కుటుంబం నుంచి నాకు చక్కటి ప్రోత్సాహం ఉంది. మా మామ నన్ను క్రికెట్ ఆడిరచేవారు. నేను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందాను. ఇది మొదటి అడుగు మాత్రమే.. ముందు చాలా ఉంది. ప్రధాని మోదీని కలిసినప్పుడు భవిష్యత్ కార్యాచరణపై సలహాలిచ్చారని అన్నారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ ) (రూల్ 8(6)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల మెయిన్ గేట్ దగ్గర, విజయవాడ-520008 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ పుల్లగూర శేఖర్ 2. శ్రీ పుల్లగూర ఆనందరావ్, 3. శ్రీమతి పుల్లగూర అంజలి, నివాసం: 2-58-1, ఎస్‌సి కాలనీ, మెయిన్ రోడ్, వాటర్ ట్యాంక్, చందవరం గ్రా॥, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్- 522549. రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000090. | 30/04/2024 & రూ. 8,24,378/-<br>బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 25-08-2025<br>07-11-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,36,924/- | రూ. 17,20,624/-<br>బయానా (ఇఎండి) రూ. 1,72,062/- | 20-11-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 28-11-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేది/సమయం: 29-11-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట ఉప జిల్లా, నాదెండ్ల మండలం, చందవరం గ్రామ పంచాయతీరియా, చందవరం గ్రామం, డి.నం. 165, దీనిలో ఎ. 1.33 సెంట్ల విస్తీర్ణంలో ఎ. 0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥లు లేదా 202.312 చ॥మీ॥ల విస్తీర్ణంలో సగం పూర్తైన ఆర్‌సిసి డాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గారపాటి కోటి స్వామికి చెందిన ఇల్లు - 66 అడుగులు, పడమర: పంచాయతీ బజారు - 66 అడుగులు, ఉత్తరం: గారపాటి లక్ష్మయ్యకు చెందిన ఇల్లు - 33 అడుగులు, దక్షిణం: సుదర్శనం నాగేశ్వరమ్మకు చెందిన ఇల్లు - 33 అడుగులు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPGNTGNTRA90, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. శ్రీ పోటుగంటి నాగరాజు తండ్రి నాగేశ్వర రావ్, 2. శ్రీమతి పోటుగంటి లక్ష్మి, నివాసం: డి.నెం. 1-55/7, క్రోసూరు గ్రా॥, మార్కెట్ యార్డు దగ్గర, క్రోసూర్, క్రోసూర్ మం॥, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522410. రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000057 | 05-01-2024 & రూ. 7,84,601/-<br>బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 30-04-2025<br>11-05-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,38,958/- | రూ. 9,27,827/-<br>బయానా (ఇఎండి) రూ. 9,27,827/- | 20-11-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 28-11-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేది/సమయం: 29-11-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్‌ఆర్‌ఓ క్రోసూర్, క్రోసూర్ మండలం, క్రోసూర్ గ్రామము, క్రోసూర్ గ్రామ పంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నెం. 584, కొత్త డోర్ నెం. 1-55/7, పాత డోర్ నెం. 1-55/1, డి.నెం. 584 వద్ద 96.8 చ॥గ॥లు లేదా 81.31 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన భూమి మరియు ఆర్‌సిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: ఆర్‌సిసి 450 చ॥అ॥లు: తూర్పు: పంచాయతీ సిసి రోడ్డు, దక్షిణం: పంచాయతీ బజారు, పడమర: పంచాయతీ బజారు, ఉత్తరం: ధీకొండ విజయ లక్ష్మి కి చెందిన ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPGNTGNTRA057, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 3 | 1. శ్రీ దుర్గ శ్రీధర్ ఏద్పుగంటి, 2. శ్రీమతి ఏద్పుగంటి మణికుమారి నివాసం: డోర్ నెం. 99-1-91, వల్లభనేని, వల్లభనేని, జంగంగూడెం, నూజివీడు మం॥, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్- 521201. రుణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000008 | 26.09.2024 రూ. 6,46,923/-<br>బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 30-10-2025<br>26.09.2024 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 6,46,923/- | రూ. 13,03,000/-<br>బయానా (ఇఎండి) రూ. 1,30,300/- | 02-12-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 12-12-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేది/సమయం: 13-12-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఏలూరు జిల్లా, ఎస్‌ఆర్‌ఓ నూజివీడు, నూజివీడు మం॥, జంగంగూడెం గ్రా॥, జంగంగూడెం గ్రామ పంచాయతీ, ఆర్‌ఎస్. నెం. 141/3 లో 314 చ॥గ॥లు లేదా 284.6 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన ఆర్‌సిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వల్లభనేని సాయి బాబు స్థలం 76 లింకులు, దక్షిణం: కొడాలి కనక రత్నం కు చెందిన స్థలం 91 లింకులు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPVWDGDVDA008, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 4 | 1. శ్రీ రమేష్ తడికమల్ల, 2. శ్రీమతి స్వాతి తడికమల్ల, నివాసం: డోర్ నెం. 1-363, జొన్నలగడ్డ, జొన్నలగడ్డ గ్రా॥, నందిగామ మం॥, ఎన్‌టిఆర్ జిల్లా, అర్బన్, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521185. రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A0000000832 | 20-11-2024 రూ. 7,71,137/-<br>బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 25-10-2025<br>29-10-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,17,482/- | రూ. 13,60,670/-<br>బయానా (ఇఎండి) రూ. 1,36,067/- | 02-12-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 12-12-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేది/సమయం: 13-12-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఎన్.టి.ఆర్. జిల్లా, నందిగామ సబ్ జిల్లా, నందిగామ మండలం, జొన్నలగడ్డ గ్రామ పంచాయతీ ఏరియా, జొన్నలగడ్డ గ్రామం, ఆర్.ఎస్. నెం. 60/1 లో 242 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: బజార్, పడమర: కేసపోగు భూషి ఆస్తి, ఉత్తరం: గద్దం రామనాథం ఆస్తి. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPVWDVJDAA832, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 5 | 1. శ్రీ వినోద్ మల్ల తండ్రి పెద్ద మురళి, 2. శ్రీమతి రమ్య శ్రీ మల్ల, నివాసం: ఇం. నెం. 8-2, తిమ్మారావ్ గూడెం, చేతపర్రు పంచాయతీ, ఏలూరు మం॥, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534004. రుణ ఖాతా నెం. AP/VWD/ELRU/A000000157. | 23-12-2024 రూ. 9,48,976/-<br>బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 13-05-2025<br>23-12-2024 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,48,976/- | రూ. 16,06,986/-<br>బయానా (ఇఎండి) రూ. 1,60,698/- | 02-12-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 12-12-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేది/సమయం: 13-12-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఏలూరు జిల్లా, ఏలూరు ఎస్‌ఆర్‌ఓ, ఏలూరు మండలం, చాటపర్రు గ్రామ పంచాయతీ, చాటపర్రు గ్రామములో ఉన్న ఆర్‌ఎస్ నెం. 129/2 లో 144 చ॥గ॥ల స్థలం భూమి విస్తీర్ణముతో ఆర్‌సిసి గృహము డి.నెం. 9-138 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దారం కుమారి కి చెందిన ఆర్‌సిసి ఇల్లు, దక్షిణం: కోనల భాస్కర రావ్ కి చెందిన ఆర్‌సిసి ఇల్లు, పడమర: సిమెంటు రోడ్డు, ఉత్తరం: కాకర్ల నాగరాజు కు చెందిన ఆర్‌సిసి ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPVWDELRUA157, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 6 | 1. శ్రీ అరవింద్ చల్లా తండ్రి అప్పారావ్, 2. కుమారి సువర్ణ చల్లా, నివాసం: డోర్ నెం. 84-18-1410, శ్రీనివాసరావ్‌పేట, గుంటూరు, అర్బన్, ఆంధ్రప్రదేశ్- 522004 రుణ ఖాతా నెం. AP/VWD/IBPT/A0000000182. | 20-11-2024 రూ. 22,41,942/-<br>బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16-10-2025<br>09-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 26,24,714/- | రూ. 27,29,340/-<br>బయానా (ఇఎండి) రూ. 2,72,934/- | 20-11-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 28-11-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేది/సమయం: 29-11-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** గుంటూరు జిల్లా, కోరిటిపాడు ఎస్‌ఆర్‌ఓ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామము, అసెస్‌మెంట్ నెం. 139397, డోర్ నెం. 6-16 వద్ద ఉన్న 96.8 చ॥గ॥లు లేదా 80.93 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణముతో ఆర్‌సిసి డాబా డి.నెం. 469/3సి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తురక నాగేశ్వర రావ్ ఆస్తి - 40.75 అడుగులు, దక్షిణం: బజారు - 21.3 అడుగులు, పడమర: నేలపాటి సుదర్శనం ఆస్తి - 40.75 అడుగులు, ఉత్తరం: ఆర్‌సిఎం చర్చి ఆస్తి - 21.3 అడుగులు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPVWDIBPTA182, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 7 | 1. శ్రీ చంద్రశేఖర్ శ్రీపల్లి తండ్రి సాయి బాబు, 2. శ్రీమతి వరలక్ష్మి శ్రీపల్లి, నివాసం: డోర్ నెం. 3బి-18-11, పడమర వీధి, దొంగల మండపం దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్- 534001. రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000137. | 20-11-2023 రూ. 30,68,296/-<br>బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 18-12-2024<br>06-11-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 37,77,790/- | రూ. 26,10,362/-<br>బయానా (ఇఎండి) రూ. 2,61,036/- | 20-11-2025న 1100 గం॥లు-1400 గం॥లు<br>బయానా చివరి తేది 28-11-2025న సా. 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేది/సమయం: 29-11-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఎస్‌ఆర్‌ఓ ఏలూరు పరిధి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు బ్లాక్ నెం. 1, వెంకటాపురం గ్రామపంచాయతీ వద్ద ఆర్.ఎస్. నెంలు. 270, 271, 274 లలో లేఅవుట్ ప్రొసీడింగ్స్ నెం. 13/2003 లోని డోర్ నెం. 14-286 దగ్గర ఉన్న ప్లాట్ నెం. 75లోని ఉత్తరం వైపు 126 చ॥గ॥7లు, ప్లాట్ నెం. 26 లోని దక్షిణ వైపున 7.33 చ॥గ॥లలో 133.33 చ॥గ॥ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించిన భూమి మరియు ఆర్.సి.సి. భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 34, 35, దక్షిణం: ప్లాట్ నెం. 75 లో మిగిలిన స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 26లో మిగిలిన స్థలం. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPVWDVJDAA137, డి) IFSC Code: HDFC0004989. | | | | |

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు: 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com. 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో క్ర.సం. 1, 2, 6 & 7ల కొరకు 27-11-2025 & క్ర.సం. 3, 4 & 5 ల కొరకు 12-డిసెంబర్-2025 లేదా అంతకు ముందు చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల దగ్గర, మెయిన్ గేట్, విజయవాడ -520008 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో క్ర.సం. 1, 2, 6 & 7ల కొరకు 27-11-2025న సా. 05.00 గం॥లోగా & క్ర.సం. 3, 4 & 5 ల కొరకు 12-డిసెంబర్-2025న సా. 05.00 గం॥లోగా సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. 10. బయానాతో బిడ్డను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్డను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్డను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు' బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్డను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల దగ్గర, మెయిన్ గేట్, విజయవాడ -520008 మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు వేయాలి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. 23. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి శ్రీ ఎం. రామకృష్ణ మూర్తి, మొబైల్ నెం. 9515154512ను సంప్రదించవలెను. 25. ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: విజయవాడ, తేది: 08.11.2025 సం/- (అధీకృత అధికారి) -హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి అకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.


## నిధులు అందుబాటులో ఉన్నా నిర్లక్ష్యమా

### అధికారుల తీరుపై డిప్యూటి సిఎం పవన్ అసహనం

**అమరావతి (నినాదం):** తన శాఖలోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వామిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితిపై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట పనులను ఈ కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కి నిధులతో పల్లె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్ మరియు స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రావిరీణ రహదారులు, గోకులాలు మరియు డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ వినోద్ మల్ల .....రుణగ్రహీత, 2. శ్రీమతి రమ్య శ్రీ మల్ల ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 8-2, తిమ్మారావు గూడెం, చేతపర్రు పంచాయతీ, ఏలూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 5340041. రుణ నెం. AP/VWD/ELRU/A000000157. | 23-12-2024, రూ. 9,48,976/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఆరు మాత్రమే) | 23-12-2024 రూ. 9,48,976/- | 04-11-2025 |
| | **ఆస్తి వివరణ:** ఏలూరు జిల్లా, ఎస్‌ఆర్‌ఓ ఏలూరు, ఏటూరు మండలం, చాటపర్రు గ్రామ పంచాయతీ, చాటపర్రు గ్రామము లో ఉన్న ఆర్‌ఎస్ నెం. 129/2లో 144 చ॥గ॥లలో ఉన్న భూమి విస్తీర్ణముతో ఆర్‌సిసి గృహము డి.నెం. 9-138 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దరం కుమారి కి చెందిన ఆర్‌సిసి ఇల్లు, దక్షిణం: కోనల భాస్కర రావ్ కు చెందిన ఆర్‌సిసి ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం కాకర్ల నాగరాజు కు చెందిన ఇల్లు. | | | |


ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: విజయవాడ, తేది: 08-11-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## మార్కెట్


### దాతృత్వంలో శివ్ నాడార్ నంబర్ 1..

### అంబానీ, అదానీ స్థానం ఎంతంటే..?



దానం చేయాలంటే డబ్బు ఒక్కటే ఉంటే సరిపోదు. మంచి మనసు కూడా ఉండాలి. ఇందులో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ కుటుంబం ముందు వరుసలో ఉంటుంది. ఏటా కోట్లది రూపాయలు దానం చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా దేశంలోనే అత్యంత దయాగుణం కలిగిన వ్యక్తిగా శివ్ నాడార్ నిలిచారు. 'ఎడెల్‌గివ్-హురున్ ఇండియా దాతల 2025' జాబితా ప్రకారం.. 2025లో దాతృత్వ కార్యక్రమాలకు అత్యధిక మొత్తం అందించిన వారి జాబితాలో శివ్ నాడార్ కుటుంబం అగ్రస్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే ఈ సారి 26 శాతం అధికంగా నాడార్ కుటుంబం రూ.2,708 కోట్లు దానం చేసింది. ఆ లిస్ట్‌లో తొలి స్థానంలో ఉండే రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబం మాత్రం ఈ జాబితాలో రెండో స్థానంలో ఉంది. రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా అంబానీ కుటుంబం రూ.626 కోట్లు దానం చేసింది. ఈ జాబితాలో బజాజ్ కుటుంబం రూ.446 కోట్లతో మూడో స్థానంలో నిలిచింది. కుమార్ మంగళం బిర్లా, కుటుంబం రూ.440 కోట్లతో నాలుగో స్థానం లో, గౌతమ్ అదానీ ఫ్యామిలీ రూ.386 కోట్లతో ఐదో స్థానంలో నిలిచారు. నందన్ నిలేకని (రూ.365 కోట్లు), హిందూజా ఫ్యామిలీ (రూ.298 కోట్లు), రోహిణి నిలేకని (రూ.204 కోట్లు), సుధీర్, సమీర్ మెహతా (రూ.189 కోట్లు), సైరస్, అదర్ పూనావాలా (రూ.173 కోట్లు) తర్వాతి స్థానాల్లో నిలిచారు. దేశంలోని టాప్ పది మంది దాతలు మొత్తం రూ.5,834 కోట్లు విరాళాలిచ్చారు. 2024తో పోలిస్తే ఇది 26 శాతం అధికం. మొత్తం విరాళాల్లో ఇది 56 శాతానికి సమానం.

# ఉద్యోగార్థులకు గూగుల్ హెచ్చరిక




టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో సైబర్ మోసగాళ్లు కూడా కొత్త కొత్త మార్గాల్లో ప్రజలను దోచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ తాజాగా ఓ హెచ్చరికను జారీ చేసింది. జెనరేటివ్ ఏఐ సాయంతో సృష్టిస్తున్న నకిలీ ఉద్యోగ ప్రకటనలు, వ్యాపార వెబ్‌సైట్లు, యాప్‌లు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపింది. అదే విధంగా పండగ సీజన్ షాపింగ్, ఇయర్-ఎండ్ జాబ్ సెర్చ్ సమయాల్లో మోసాలు మరింత పెరిగే అవకాశముందని హెచ్చరించింది. మోసగాళ్లు ప్రస్తుతం ఏఐ సాంకేతికతను వినియోగిస్తూ అధికారిక కంపెనీ బ్రాండింగ్‌ను అనుకరిస్తూ నకిలీ ఉద్యోగ ప్రకటనలు, అప్లికేషన్లు, వెబ్‌సైట్లు తయారు చేస్తున్నారని గూగుల్ ట్రస్ట్ సేఫ్టీ బృందం తెలిపింది. ఇవి అచ్చం నిజమైన ప్రకటనలుగా కనిపించడంతో ఉద్యోగార్థులు, చిన్న వ్యాపార యజమానులు సులభంగా మోసపోతున్నారని పేర్కొంది. అధికారిక సంస్థల పేర్లతో నకిలీ రిక్రూటర్లు.. అభ్యర్థుల వ్యక్తిగత వివరాలు సేకరించడం, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో డబ్బులు అడగడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని గూగుల్ తెలిపింది. కొందరు మోసగాళ్లు 'ఇంటర్వ్యూ సాఫ్ట్‌వేర్' పేరిట మోసపూరిత ఫైళ్లను పంపించి, వ్యక్తిగత సమాచారాన్ని దోచుకుంటున్నారని వెల్లడించింది. నిజమైన సంస్థలు ఉద్యోగ ప్రక్రియలో ఎప్పుడూ డబ్బులు, బ్యాంక్ వివరాలు అడగవని గూగుల్ గుర్తుచేసింది.

**వ్యాపారులూ బహు పరాక్**

అలాగే, వ్యాపార సంస్థలను లక్ష్యంగా చేసుకుని 'రివ్యూ ఎక్స్‌టార్షన్'కు పాల్పడుతున్నారని గూగుల్ పేర్కొంది. మోసగాళ్లు వ్యాపార పేజీలకు పెద్దఎత్తున సింగిల్ స్టార్ రివ్యూ ఇచ్చి వాటి ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. ఆ రివ్యూలను తొలగించాలంటే నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపింది. ఇలాంటి ఎక్స్‌టార్షన్‌ను నేరుగా బిజినెస్ ప్రొఫైల్ నుంచే రిపోర్ట్ చేసే సౌకర్యాన్ని అందుబాటులోకి గూగుల్ తీసుకొచ్చింది. అదే విధంగా ఏఐ పేరుతో నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లు సృష్టించడం ఏఐ వినియోగించి 'ఫ్రీ యాక్సెస్' లేదా 'ఎక్స్‌క్లూజివ్ వెర్షన్' అంటూ వినియోగదారులను ఆకర్షించి, మోసపూరిత సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేయించడం, ఖాతా వివరాలు దోచుకోవడం వంటివీ తమ దృష్టికొచ్చిందని పేర్కొంది. కొన్ని వీపీఎన్ యాప్‌ల్లో మాల్వేర్ దాగి ఉంటుందని హెచ్చరించింది. ఈ విధమైన స్కామ్‌లను నివారించడానికి గూగుల్ తనవంతుగా సేఫ్ బ్రౌజింగ్‌లో ఏఐ ఆధారిత ప్రొటెక్షన్‌లు, ప్లే స్టోర్‌లో కఠినమైన విధానాలు అమలు చేస్తోందని తెలిపింది. జీమెయిల్, గూగుల్ మెసేజ్‌ల్లో రియల్ టైమ్ స్కామ్ డిటెక్షన్ ఫీచర్లను అందిస్తోందని తెలిపింది.

## మూడోరోజూ నష్టాల్లో సూచీలు..


### 25,500 దిగువకు నిఫ్టీ




అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడోరోజూ నష్టాల్లో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. పీఎస్‌యూ బ్యాంకుల్లో కొనుగోళ్ల మద్దతుతో ఓ దశలో లాభాల్లోకి వచ్చి మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో వారాంతంలో సూచీలకు భారీ నష్టాలు తప్పాయి. నిఫ్టీ 25,500 దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 83,150.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,311.01) నష్టాల్లో ప్రారంభమైన సూచీ.. ఇంట్రాడేలో 82,670.95 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ 83,390.11 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 94.73 పాయింట్ల నష్టంతో 83,216.28 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 17.40 పాయింట్ల నష్టంతో 25,492.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.65గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బ్లాక్‌డీల్ కారణంగా ఎయిర్‌టెల్ దాదాపు 4 శాతానికి పైగా నష్టపోయింది. ఎయిర్‌టెల్‌లోని తన 0.8 శాతం వాటాను సింగ్‌టెల్ విక్రయించడంతో భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. టెక్ మహీంద్రా, ట్రెంట్, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4004 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## జీతం ట్రిలియన్ డాలర్లు..

### ఆనందం పట్టలేక రోబోతో కలిసి డ్యాన్స్ చేసిన మస్క్..



ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సంచలనం సృష్టించారు. కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా ఆయన రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మస్క్ ఆనందానికి అవధులు లేవు. ఈ గుడ్‌న్యూస్‌ను తన సంస్థకు చెందిన హ్యూమనాయిడ్ రోబోస్‌తో సెలబ్రేట్ చేసుకున్నారు. రోబోలతో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ మస్క్ సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదించారు. వార్షిక కంపెనీ మీటింగ్‌లో మస్క్ జీతంపై నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. కంపెనీకి చెందిన షేర్‌హోల్డర్లలో 75 శాతం ఓట్లు ఆయనకు అనుకూలంగా వచ్చాయి. ఇప్పటికే ప్రపంచ కుబేరుడైన మస్క్.. ఇప్పుడు తన సంపదను మరింత పెంచుకోనున్నారు. అయితే రాబోయే పదేళ్లలో ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా మార్కెట్ వాల్యూ ఆయన మరింత పెంచాల్సి ఉంటుంది. ఒవకేళ షేర్‌హోల్డర్లు అనుకున్నట్లు మస్క్ తన లక్ష్యాలను సాధిస్తే, అప్పుడు ఆయనకు లక్షల సంఖ్యలో షేర్లు కలిసిరానున్నాయి. మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టార్గెట్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 7 (నినాదం):** శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## శ్రీ ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్లో..
## 150 వసంతాల వందేమాతర గీతాలాపన





**కుత్బుల్లాపూర్, నవంబర్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లోని శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో పాఠశాల చైర్మన్, ఫౌండర్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యం లో 150 వ వసంతం సందర్భం గా వందేమాతర గీతాలాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శ్రీ బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న వందేమాతరంను రచించారని, అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గీతం రణనినాదంగా ఉపయోగపడిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది అని చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి విల్సన్, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ కాలనీలో వైన్స్ వద్దు

**మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ధర్నా**



**కీసర, నవంబర్ 07, (నినాదం):** కీసరమండలం, నాగారం మున్సిపల్ పరిధి సత్యనారాయణ కాలనీలో ప్రధాన రహదారి అనుకొని వైన్స్ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని పెద్ద ఎత్తున రోడ్డుపై ధర్నా చేయడం జరిగింది. వైన్స్ ఏర్పాటు చేయవద్దని కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ బిజెపి ఎమ్మెల్యే కాండేట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు, సత్యనారాయణ కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, కిషోర్, రవీందర్ రెడ్డి, చిరంజీవి, పుండరీకం, నాగరాజు, రెడ్యా నాయక్, వెంకటేశ్వరరావు, సురేందర్ రెడ్డి, జంగారెడ్డి, నరేష్, కాలనీవాసులు, మహిళలు ధర్నాలో పాల్గొనడం జరిగింది. ఒకవేళ ఈ అక్రమ నిర్మాణం ఇలానే కొనసాగితే రేపటి నుంచి టెంట్ వేసుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని, సుమారు 400 కుటుంబాలు సత్యనారాయణ కాలనీలో ప్రతి ఒక్కరు ఇక్కడే కూర్చుంటామని మహిళలు తెలపడం జరిగింది. అదేవిధంగా ఈ అక్రమ వైన్స్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబాలకు రూ.కోటి ఇవ్వాలి

**తాండూరులో ధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి**
**ప్రమాదాలకు అడ్డగా మారిన రోడ్డు విస్తరణను వేగవంతం చేయాలి**
**జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్**





**చేవెళ్ల, నవంబర్07 (నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద టిప్పర్ ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పీఎంఆర్ మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది. ఎక్కడికి వెళ్తున్నారు. వారి కుటుంబ స్థితిగతులు, అందుతున్న చికిత్సపై వాకబు చేశారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం జరిగి 19 మంది మృత్యువాత పడడం, 30మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడ్డ వారంతా నిరుపేదలేనన్నారు. గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు, విశ్రాంతి అవసరం. వీరికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రమాదానికి ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. ఎన్ హెచ్ 163 లో నిర్మాణ లోపాలు ఉన్నాయన్నారు. ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ %-% బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులు ప్రజలు రోడ్డు విస్తరణ చేపట్టాలని తాండూరు లో ధర్నా చేశారు. వీరి బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కానీ ధర్నా చేసిన 30మందిపై కేసులు నమోదు చేయడం పట్ల ఆమె మండిపడ్డారు. నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆమె బస్సు ప్రమాద సంఘటనా స్థలం కు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ముస్తఫా తదితరులు ఉన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రధానం





**వికారాబాద్, నవంబర్ 7(నినాదం ):** జిల్లా కేంద్రం వికారాబాద్ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అంతగిరిపల్లి లో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ లో శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు డి సి వో సాయిలత, విద్యాధికారి బాబూసింగ్, ప్రిన్సిపాల్ రామాదేవి లు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు. అండర్ 14 విజేతలు 100 మీటర్స్ లో మొదటి బహుమతి సిహెచ్ పవన్ శంషాబాద్ స్కూల్, ద్వితీయ బహుమతి ఎం విజయ్ పెద్దమ్మ స్కూల్. 400 మీటర్స్ పరుగు పందెంలో మొదటి బహుమతి సిహెచ్ చరణ్ శివ రెడ్డి పేట పాఠశాల, ద్వితీయ బహుమతి జి పవన్ ఇబ్రహీంపట్నం,600 మీటర్స్ లలో మొదటి బహుమతి సిహెచ్ ఉదయ్ శంషాబాద్ పాఠశాల, ద్వితీయ బహుమతి కే చరణ్ శివారెడ్డి పేట పాఠశాల, తృతీయ బహుమతి కే సురేష్ పెద్దముల్ స్ పాఠశాల, షాట్ పుట్ లో సిహెచ్ ఉదయ్ మొదటి బహుమతి శంషాబాద్ పాఠశాల, రెండవ బహుమతి ఏ లక్ష్మీనరసింహ కొడంగల్ పాఠశాల, తృతీయ బహుమతి కె సురేష్ పెద్దమల్ పాఠశాల. డిస్కస్ త్రో లో మొదటి బహుమతి ఎస్ అర్జున్ శివారెడ్డి పేట పాఠశాల, ద్వితీయ బహుమతి ఎన్ క్రాంతి వర్ధన్ ఇబ్రహీంపట్నం పాఠశాల,మూడో బహుమతి పి చరణ్ శివ రెడ్డి పేట పాఠశాల. లాంగ్ జంప్ బహుమతి ఎం విశాల్ పెద్దముల్ పాఠశాల,ఎస్ లక్ష్మణ్ రెండో బహుమతి కొడంగల్, మూడవ బహుమతి పి సందీప్ కొడంగల్ పాఠశాల, చెస్ సింగిల్ బహుమతి విజయ నందు, శివ రెడ్డిపేట పాఠశాల, రెండో బహుమతి మోక్ష నందన్ ఇబ్రహీంపట్నం పాఠశాల. క్యారమ్స్ డబుల్ మొదటి బహుమతి, వరుణ్, సతీష్చిల్కూర్,ద్వితీయ బహుమతి ప్రశాంత్, రామ్ చరణ్ శివ రెడ్డిపేట,అండర్ 17 విభాగంలో 100 మీటర్స్ విభాగంలో మొదటి బహుమతి బి మహేందర్, ద్వితీయ బహుమతి పి ప్రశాంత్ శంషాబాద్ పాఠశాల, తృతీయ బహుమతి ఎన్ విజయ్ శివ రెడ్డి పేట, 400 మీటర్స్ లో మొదటి బహుమతి ఎం మహేందర్ శివ రెడ్డిపేట, ద్వితీయబహుమతి పి వంశీకృష్ణ గౌలిదొడ్డి, తృతీయ బహుమతి డి నిఖిల్ గౌలిదొడ్డి, 800 మీటర్స్ లో ప్రథమ బహుమతి బి మహేందర్ శివ రెడ్డి పేట,తృతీయ బహుమతి పి గణేష్ పరిగి, తృతీయ బహుమతి డి నిఖిల్ గౌలిదొడ్డి. 1500 మీటర్స్ లో ప్రథమ బహుమతి బీ మహేందర్శి వరెడ్డిపేట,ద్వితీయ బహుమతి ఎల్ రుత్విక్ ఇబ్రహీంపట్నం, తృతీయ బహుమతి ఎం సిద్దార్థ ఇబ్రహీంపట్నం, 5000 మీటర్స్ లలో ప్రథమ బహుమతి బి మణి ప్రకాష్కం దుకూర్,ద్వితీయ బహుమతి డి నిఖిల్ గౌలిదొడ్డి, తృతీయ బహుమతి జి రామ్ చరణ్ పరిగి, షార్ట్ పుట్ ప్రథమ బహుమతి పి దినకర్ పరిగి, రెండో బహుమతి ఎన్ విక్రమ్ పరిగి, తృతీయ బహుమతి జి సాత్విక్ చిలుకూరు. డిస్కస్ త్రో ప్రథమ బహుమతి జి శివప్రసాద్ కొందుర్గు,ద్వితీయ బహుమతి ఎం ప్రకాష్ కొడంగల్, తృతీయ బహుమతి ఎం చరణ్ పరిగి, లాంగ్ జంప్ ప్రథమ బహుమతి బి సంతోష్ పెద్దముల్, ద్వితీయ బహుమతి తులసి నాథ్ చిల్కూర్, తృతీయ బహుమతి ఏం పవన్ శివ రెడ్డిపేట్. చెస్ సింగిల్ ప్రథమ బహుమతి పవన్ ఇబ్రహీంపట్నం, ద్వితీయ బహుమతి సురేందర్ గౌలిదొడ్డి. క్యారమ్స్ డబుల్ ప్రథమ బహుమతి బి కిరణ్, మేఘనాథ్ కొడంగల్, ద్వితీయ బహుమతి వరుణ్ తేజ్, టి సందీప్ చిల్కూర్, అండర్ 19 విభాగంలో100 మీటర్లలో ప్రథమ బహుమతి బి బన్నీ ఇబ్రహీంపట్నం, ద్వితీయ బహుమతి జై సూర్య ఇబ్రహీంపట్నం, తృతీయ బహుమతి హెచ్ అభిలాష్ చిల్కూర్, 400 మీటర్స్ లలో ప్రథమ బహుమతి బన్నీ ఇబ్రహీంపట్నం, ద్వితీయ బహుమతి సి సూర్య కిరణ్ ఇబ్రహీంపట్నం, తృతీయ బహుమతి కే ప్రకాష్ పెద్దముల్, 800 మీటర్స్ లలో జె చంద్రశేఖర్ ప్రథమ బహుమతి శంషాబాద్, ద్వితీయ బహుమతి వి నవీన్ కుమార్ కొడంగల్, తృతీయ బహుమతి జె శివాజీ కొందుర్గు,1500 మీటర్లలో ప్రథమ బహుమతి వీ బన్నీ ఇబ్రహీంపట్నం, ద్వితీయ బహుమతి జె చంద్రశేఖర్ శంషాబాద్,తృతీయ బహుమతి జె శివాజీ కొందుర్గు, 5000 మీటర్లలో ప్రథమ బహుమతి వి నవీన్ కుమార్ కొడంగల్, ద్వితీయ బహుమతి బి హర్షిత్ పెద్దముల్,తృతీయ బహుమతి జె చంద్రశేఖర్ శంషాబాద్, షాట్ పుట్ ప్రథమ బహుమతి ఎం శివకుమార్ ఇబ్రహీంపట్నం, ద్వితీయ బహుమతి ఎ సత్య నారాయణ శివరెడ్డిపేట, తృతీయ బహుమతి జి శివప్రసాద్ పెద్దిమడుగు. డిస్కస్ త్రో ప్రథమ బహుమతి ఏ సత్యనారాయణ శివ రెడ్డిపేట, ద్వితీయ బహుమతి ఎం శివ ఇబ్రహీంపట్నం, తృతీయ బహుమతి డి నరేష్ పరిగి, లాంగ్ జంప్ ప్రథమ బహుమతి సత్యనారాయణ, ద్వితీయ బహుమతి ఏ అభిలాష్ చిల్కూర్,తృతీయ బహుమతి వీ బన్నీ ఇబ్రహీంపట్నం, చెస్ సింగిల్ ప్రథమ బహుమతి శ్రీశాంత్ కందుకూరు,ద్వితీయ బహుమతి హర్షవర్ధన్ శివ రెడ్డిపేట, క్యారమ్స్ డబుల్ ప్రథమ బహుమతి ఎం శివకుమార్, సాయి కృష్ణ కందుకూర్, ద్వితీయ బహుమతి ప్రశాంత్, భాను తేజ శివరెడ్డి పేట క్రీడాకారులు విజేతలుగా నిలిచారు.

## కలెక్టరేట్‌లో వందేమాతర గీతాలాపన



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 7 (నినాదం) :** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "వందే మాతరం" గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని (కలెక్టరేట్) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతలతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఆవరణలోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్‌లో సామూహిక వందేమాతరం గానం

**పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్07,( నినాదం):** వందే మాతరం జాతీయ గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గేయాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియతో కలసి ఉదయం వందే మాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టిఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథుడి దయ ప్రజలపై ఉండాలి

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 7 (నినాదం) :** కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన నవగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా గత రెండు రోజులుగా ఋత్వికులచే మహా కుంభాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై ఏకామ్రనాథ దేవాలయంలో స్వామి వారికి , నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి మహిమాన్వితమైన శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ స్వామి దయ ప్రజలపై సంపూర్ణంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఖలీల్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నారాయణ రెడ్డి, బీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కెబిఆర్ ప్రసాద్, డి.పోచయ్య, గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భావం ఐక్యతకు ప్రతీక వందేమాతర గీతం





**ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్, నవంబర్ 7(నినాదం ):** జాతీయ భావం, ఐక్యత కు వందేమాతర గీతం ప్రతీకని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి ఐ పీ ఎస్ అన్నారు. వందేమాతరం గీతం లిఖించి 150 సంవత్సరాలు పూర్తయినా సందర్భంగా శు క్రవారం ఎస్పీ కార్యాలయంతో పాటు ఆయా కార్యాలయాల వద్ద వందేమాతరం గీతం సమిష్టిగా ఆలపించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందే మాతర జాతీయ గీతం 150 సంవత్సరాలనుండి ప్రజా ఆధ రణ పొందిన దేశ భక్తి గీతామని కొనియాడారు. వందే మాతరం గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని అన్నారు. ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేష్, ఏఓ ఖజామోహియొద్దీన్, డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు, ఆర్ఐ లు అంజాత్ పాషా,డేవిడ్, ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతర గీతం 150వ వార్షికోత్సవం






**జెఎంసి కమిషనర్ వసంత**

**జవహర్‌నగర్, నవంబర్ 7 (నినాదం):** దేశ స్వాతంత్ర సాధన సంకల్పానికి బలమైన ఊపిరి లూదింది ప్రతి భారతీయుడి గుండె లోతుల్లోంచి వచ్చిన ఈ యుద్ధ నాదం బ్రిటిష్ పాలకులకు నిద్ర లేకుండా చేసింది. ఆంగ్లేయుల ఆగడాలను ఇక ఏమాత్రం సహించబోమని స్వరాజ్యసాధనకు మూకుమ్మడిగా వేసిన అడుగులకు ఇది ఒక సరికొత్త ఉద్యమ వేదిక స్ఫూర్తి గీతిక ఈ "వందేమాతమని" జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత పేర్కొన్నారు. వందేమాతర గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నందు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వసంత హాజరై మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర సమరంలో జాతిని జాగృతం చేసిన వందేమాత గీతానికి నేటితో 150 ఏళ్లు నిండాయని ఈ వేడుక సందర్భంగా జాతీయ ఉద్యమ మహనీయులకు దేశవ్యాప్తంగా ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారని, వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనదేనని చెప్పారు. బ్రిటీషర్లను అప్పట్లో వందేమాతరం అనే మాటే భయపెట్టిందని భారతీయుల నోట మంత్రంలా మారిన ఈ వందేమాతరాన్ని పలికితే జైలు పాలు చేసేవారని ,ఈ రోజుకి వందేమాతరం ఆలపించినా విన్నా నర నరాల దేశభక్తి నిండుతుందని ఒళ్లు పులకరిస్తుందని, శ్రీ బంకించంద్ర చటర్జీ మన జాతికి అందించిన ఈ గేయంలో ఉన్న శక్తి మహా గొప్పదని పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావితరాలకు ఘనంగా తెలియజేయాలని తెలిపారు. నేటికీ ఈ గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మనమందరం వందేమాతర గీతం పట్ల స్ఫూర్తిని పొందాలని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీజి మాధవాచారి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి. లలిత, ఆర్ వో వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ఆర్పీలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడల్లో ఛాంపియన్లుగా నిలిచిన బొల్లారం నారాయణ విద్యార్థులు



**అల్వాల్, నవంబర్ 7 (నినాదం):** చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యం. ఆటలు ఆడటం వల్ల పిల్లలు మానసికంగా దృఢంగా అవ్వడానికి దోహదపడతాయి. దానిలో భాగంగా సికింద్రాబాద్ జోన్లో బొల్లారం నారాయణ పాఠశాల విద్యార్థులు తమ క్రీడా ప్రతిభతో వివిధ క్రీడలలో మొదటి స్థానంలో ఛాంపియన్ షిప్ ట్రోఫీ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎ.జి.ఎం పురుషోత్తం రెడ్డి,ప్రిన్సిపాల్ జాస్మిన్ మాథ్యూస్, జోనల్ ఈ చాంప్స్ కోఆర్డినేటర్ దీప్తి, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ అంబిక,హై స్కూల్ కోఆర్డినేట్ కిరణ్ , వి.పి మౌనిక, అకడమిక్ డీన్ ప్రదీప్ చంద్ర, ఎ.ఓ శ్రీనివాస్ పి. ఈ.టీ సంపత్, మధు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చదువుతోపాటు ఆటలు కూడా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడికి ఘన నివాళులు



**అల్వాల్, నవంబర్ 7( నినాదం):** వెంకటాపురం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలకృష్ణ (బాలి) మృతిచెందిన దుర్వార్త తెలిసిన వెంటనే మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి హుటాహుటిన సుభాష్ నగర్, అశోక్ నగర్ ప్రాంతాలకు వెళ్లి బాలకృష్ణ నివాసాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బాలకృష్ణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీకి బాలకృష్ణ దీర్ఘకాలం పాటు విశ్వసనీయ నాయకుడిగా సేవలందించారని, ఆయన మరణం పార్టీకి మరియు స్థానిక ప్రజలకు తీరని లోటు అని పేర్కొన్నారు. బాలకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ దుఃఖాన్ని తట్టుకొని ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శంకర్, స్థానిక బస్తీ వాసులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో వావిలాల

వర్షాకాలంలో ప్రాణం పోతే అంతే సంగతులు..

స్మశానానికి వెళ్లాలంటే నరకయాతన

ప్రభుత్వాలు మారిన మారని స్మశాన వాటిక దారి





**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని అతిపెద్ద గ్రామమైన వావిలాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో వైకుంఠధామం నిర్మించారు. గ్రామంలో స్థలం లేక చెరువుకు అవతల వైపున ఉన్న ఖాళీ స్థలంలో అప్పటి ప్రభుత్వం వైకుంఠధామం ఏర్పాటు చేసింది. మామూలు రోజుల్లో ఇక్కడ స్మశాన వాటికకు వెళ్లాలంటే చెరువు మత్తడి మీద నుండి వెళ్లాల్సి ఉంటుంది. కానీ వర్షాకాలంలో ఎవరైనా మృతి చెందితే స్మశాన వాటికకు వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తుంది. బుధవారం వావిలాల గ్రామానికి చెందిన పూర్ణ సంపత్ మృతి చెందగా అతని దహన సంస్కారాలు చేయాలంటే బంధువులకు గ్రామస్తులకు నరకయాతన కనిపించింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు మత్తడి పడడంతో శవాన్ని స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడ్డారు. చివరకు గ్రామస్తులు బంధువులు ధైర్యం చేసి మత్తడి పడుతున్న చెరువు మీద నుండి అతి కష్టం మీద స్మశాన వాటికకు శవాన్ని తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు చేసే క్రమంలో ఏ చిన్న పొరపాటు జరిగిన భారీ నష్టం జరిగేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వాలు మారిన మారని స్మశాన వాటిక రహదారి... టీఆర్ఎస్ నాయకులు కొండ అర్జున్..**

గత ప్రభుత్వ హయాములో వావిలాల లో వైకుంఠధామాన్ని నిర్మించారని గ్రామములో ఖాళీ స్థలం లేకపోవడంతో చెరువుకు అవతల వైపున వైకుంఠధామం ఏర్పాటు చేయడం జరిగిందని టీఆర్ఎస్ నాయకులు కొండ అర్జున్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన రైతులకు సుమారు 200 ఎకరాలు చెరువు అవతలి వైపులా వ్యవసాయం చేసుకుంటారని వారికి అక్కడికి వెళ్లాలంటే కూడా దారి ఇది ఒకటే అని అన్నారు. వర్షాకాలంలో ఎవరైనా మృతి చెందితే దహన సంస్కారాలు చేయడం ఇబ్బందికరంగా మారుతుందని చెరువు మత్తడి దూకడంతో మృతదేహాన్ని రెండు రోజుల పాటు గ్రామంలో ఉంచడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని బ్రతికున్నప్పుడు ఉన్న సమస్యలు ఒకరకమైతే చనిపోయిన తర్వాత కూడా ఇలాంటి నరకం అనుభవించడం దారుణంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అతిపెద్ద గ్రామమైన వావిలాలలో ఇలాంటి పరిస్థితి ఉండడం బాధాకరమని వెంటనే అధికారులు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పందించి స్మశాన వాటికకు దారిని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## శాతవాహన స్నాతకోత్సంలో విద్యార్థులకు పసిడి పతకాలు

విద్యార్థులకు ఆరు బంగారు పతకాలు, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పతకాల ప్రధానం

శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి



**కరీంనగర్, నవంబర్ 7(నినాదం):** శాతవాహన యూనివర్సిటీ రెండో స్నాతకోత్సవంలో కరీంనగర్ శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు 6 బంగారు పతకాలు అందుకోని విశేష ప్రతిభను చాటుకొన్నారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పతకాలు ప్రధానం చేయడం ఈ విజయానికి మరింత గౌరవాన్ని తీసుకోచ్చింది. పిజి విభాగంలో అత్యధిక మార్కులు సాధించిన 5గురు విద్యార్థులు బంగారు పతకాల అర్హత సాధించడం విశేషం అన్నారు. ఇది మా నిబద్ధతకు నాణ్యమైన బోధన క్రమశిక్షణ ఫలితం అన్నారు. మేము మార్కుల కోసం మాత్రమే కాదు జీవితానికి సిద్ధమయ్యే విద్యను అందిస్తున్నాము. విద్యార్థులు పరీక్షలలోనే కాదు సమాజంలోను అగ్రగాములు కావాలనే మాలక్ష్యం అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో నుండి వచ్చిన విద్యార్థులు కూడా ఇలాంటి విజయాలు సాధించడం మా శ్రీచైతన్య విద్యా విధానం ఎంత సమాన అవకాశాలను కల్పిస్తుందో చూపిస్తోందని అన్నారు. ఈ విజయాన్ని విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, సంస్థ నాణ్యమైన విద్యా విధానంల సమిష్టి ఫలితం అని గర్వంగా తెలిపారు. బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులు:పి. శ్రీనివాస్ కు శ్రీ యాద సురయ్య స్మారక బంగారు పతకం, యం.ఎ. (తెలుగు), ఆధునిక సాహిత్య విమర్శ 2022 2023లో జవేరియా సుల్తానాకు దివంగత శ్రీమతి గుంటి సుగుణ మెమోరియల్ బంగారు పతకం,. వాణినికేతన్ విద్యాసంస్థల శ్రీ వీటి హన్మంతరావు స్మారక బంగారు పతకం, రసాయనశాస్త్ర విభాగం అత్యధిక మార్కులు 2018-19లో ముద్దసాని లక్ష్మారెడ్డి స్మారక బంగారు పతకం, యం. ఎస్.సి, ఆర్గానిక్ రసాయన శాస్త్రం లో అందుకున్నారు. సైదా సిద్దిఖ్య హమేది కు లేట్ మదస వీరయ్య, నారాయణ మెమో రియల్ బంగారు పతకం అన్ని పిజి కోర్సులు 2017-18లో అగ్రస్థానం. నిలిచారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , శ్రీచైతన్య డిగ్రీ, పిజి కళాశాలల ప్రిన్సిపల్స్ యస్. క్రిష్ణారెడ్డి కోఎడ్, డా.వి. స్వర్ణలత ఉమెన్స్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## జమ్మికుంట మహిళకు దక్కిన అరుదైన గౌరవం



**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం)** కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి వచ్చిన రాష్ట్ర గవర్నర్ ఆర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిసి కంప్యూటర్ వర్క్‌తో తయారు చేసిన తన చిత్ర పటాన్ని బహూకరించి తన కళా నైపుణ్యాన్ని చాటుకున్న అబేదా బాను. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పల్లవి స్వశక్తి సంఘం నిర్వహిస్తున్న భాను వృత్తిరీత్యా టైలరింగ్ , ఎంబ్రాయిడరీ వర్క్ షాపు నిర్వహిస్తూ ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఆమె భాను లేడీస్ టైలర్ పేరుతో షాపును నిర్వహిస్తున్నారు. మెప్మా ఆహ్వానం మేరకు శుక్రవారం కరీంనగర్ కు వెళ్లిన ఆమె గవర్నర్ చిత్రపటాన్ని 12 గంటల పాటు శ్రమించి తయారుచేసిన చిత్రపటాన్ని కలెక్టర్ ఆడిటోరియంలో ఆయనకు అందించారు. భాను అందించిన కానుకకు గవర్నర్ సంతోషం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

**గవర్నర్‌ను కలవడం సంతోషంగా ఉంది.. -అబేదా బాను..**

రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ను కలవడం సంతోషంగా ఉందని భాను తెలిపారు. గవర్నర్ రాకను దృష్టిలో ఉంచుకొని కంప్యూటర్ మిషన్ పై ఆయన చిత్రపటాన్ని తయారు చేయడం జరిగిందని 12 గంటల పాటు శ్రమించి ఆయన చిత్రపటాన్ని తయారుచేసి వారికి బహుకరించడం జీవితంలో మర్చిపోలేని అనుభూతిని కలిగించిందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో తనతోపాటు స్వశక్తి సంఘం లో పనిచేస్తున్న ప్రతి మహిళ ఆర్థిక పురోగతి చెందేలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని వారి ఆత్మ స్థైర్యమే వారికి పెట్టుబడి అని ఆమె తెలిపారు. మాకు అన్ని విధాల సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ అలాగే మెప్మా సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.

## మున్సిపాలిటీలో ఘనంగా వందేమాతరం గీతా లాపన



**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం):** కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో శుక్రవారం వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించా లనే ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులు మున్సిపల్ అధికారు లతో ఘనంగా వందేమాతరం గీతా లాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో క్విజ్ పోటీల నిర్వహణ

జమ్మికుంట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం

బహుమతి ప్రధానం చేసిన మండల విద్యాధికారి హేమలత




**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం రోజున టి స్యాట్, టి.యస్.జి. హెచ్.ఎం.ఎ. ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉపన్యాస పోటీలు, క్విజ్ కాంపిటీషన్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. మండలంలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్, ఉపన్యాసం పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. రాజు, యం.సాయికృష్ణ, టి. సంతోష్, యస్. జయదీప్ తదితరులు క్విజ్, ఉపన్యాస పోటీలలో పాల్గొని మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చే దిశగా విద్యార్థులు నడుచు కుంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ప్రతిభా సామర్థ్యాలను, నైపుణ్యాలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే పుస్తక పఠనం, స్వీయ అభ్యసనం అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ద్వితీయ స్థానంలో బహుమతులు పొందడంపై ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు తో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది టి. సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, ఏసుమని, ప్రభాకర్ రెడ్డి, వనజ, సమ్మయ్య, యం. స్వామి, విజయ, శైలజ, యం. శ్రీనివాస్, కె. సంపత్, ప్రభాకర్, వరదరాజు, లక్ష్మి, రాం.రాజయ్య, ఎల్లయ్య, జి. తిరుమల, స్వరూప రాణి తదితరులు విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాలను ప్రయోగశాలగా మార్చుకొని, సన్మార్గమున నడుచుకోవాలని కోరుతూ విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్స్ అందజేసినారు.

## మిగిలిపోయిన పనులకు భూమి పూజ

మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, నవంబర్ 7(నినాదం):** కాశ్మీర్ గడ్డ సాయి కృష్ణ టాకీస్ రోడ్ లో ఉన్న కపిశ్వర స్వామి దేవాలయం లో ఈరోజు కళ్యాణ మండపం లో మిగిలిపోయిన పనులకు భూమి పూజ కార్యక్రమం చేసిన మాజీ మేయర్ బిజెపి నాయకులు యాదగిరి సునీల్ రావు ,కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఎంపీ లాడ్స్ నిధులను మంజూర్ చేయడంతో పనులను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ లో మిగిలిపోయిన పనులను కూడా దాతల సహకారంతో ఇతర నిధులను స్వీకరించి పూర్తిస్థాయి లో ఈ కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకోస్తామని తెలిపారు.కపిశ్వర స్వామి ఆలయంలో మిగిలిపోయిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేయనున్నట్టు తెలిపారు పూర్తిస్థాయిలో అన్ని రకాల వసతులతో కమ్యూనిటీ హాల్ ను, కళ్యాణ మండపాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు.గతంలోనే నగరంలో చాలా ఆలయాల్లో కమ్యూనిటీ హాల్స్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీదేవి-చంద్రమౌళి, ఆలయ కమిటీకి సంబంధించిన పెద్దలు కేశవరెడ్డి,బిట్ల కనకయ్య,శంకరయ్య, ఎల్లయ్య,ముత్తయ్య, శ్రీకాంత్, వేంకటేశ్వర రావు, ఇతర పెద్దలు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ నాయకుల ముందస్తు అరెస్టు



**కరీంనగర్, నవంబర్ 7(నినాదం):** బీసీ సంఘాల జేఏసీ నాయకు లను పోలీసులు ముందస్తు అరె స్టు చేశారు. బీసీ సంఘం నా యకులు గవర్నర్ కరీంనగర్ పర్యటన సందర్భంగా అడ్డుకుం టామని 42 శాతం రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ సంతకం పెట్టకుండా రిజర్వేషన్లకు రాజ్యాంగ హెూదా రానందుకు నిరసనగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనను అడ్డుకుంటాం అని హెచ్చరించిన నేపథ్యంలో పోలీసులు బీసీ, జేఏసీ నాయకులను అరెస్ట్ చేసి ఉజ్వల పార్క్ దగ్గర్లో గల సిటీ ట్రైనింగ్ సెంటర్ కు తరలించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, బీసీ ఉద్యమాన్ని అరెస్ట్ లతో ఆపలేరని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.బీసీ జాక్ నాయకులు కేసిపెద్ది శ్రీధర్ రాజ్,ఆది మల్లేశం,ఎన్నం ప్రకాష్, నర్సింగోజు శ్రీనివాస్, నాగుల కనుకయ్య గౌడ్,పెంట అజయ్ పటేల్,మాదాసు సంజీవ్, దొగ్గిలి శ్రీధర్,రాచమల్ల రాజు,కాసా రాజు,అనుమాస నితిన్ బీసీ జేఏసీ నాయకులు అరెస్ట్ అయినవారిలో ఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రాజా

శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ పాలకవర్గం



**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం) :** ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరు పొందిన జమ్మికుంట మార్కెట్ కార్యదర్శిగా ఏ రాజయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే మార్కెట్ లో ద్వితీయ శ్రేణి కార్యదర్శిగా పనిచేస్తున్న రాజాను ప్రభుత్వం ఇన్చార్జి కార్యదర్శి గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ పనిచేసిన కార్యదర్శి మల్లేశం వరంగల్ ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిగా ఇటీవల బదిలీపై వెళ్లారు. మల్లేశం బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో రాజాను సెక్రటరీగా నియమించడంతో శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి తోపాటు డైరెక్టర్లు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం మార్కెట్కు పత్తి విపరీతంగా వస్తుందని రైతులకు వ్యాపారులకు మధ్య వారధిల సెక్రటరీ పని చేస్తూ మార్కెట్ కు పాలకవర్గానికి మంచి పేరు తీసుకురావడంలో సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అనంతరం కార్యదర్శి రాజా మాట్లాడుతూ, ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహిస్తానని పాలకవర్గం సూచనతో మార్కెట్ లో కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మానుపాటి సూర్య గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నాయకుల ముందస్తు అరెస్టులు



**కరీంనగర్, నవంబర్ 7(నినాదం):** జిల్లాలో కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీకి వస్తున్నటువంటి గవర్నర్ ను అడ్డుకుంటామని బీసీ జేసీ నాయకులు నల్ల రిబ్బన్లతో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు. ఆ విషయాన్ని గుర్తించిన మమ్ములను పోలీసు వాళ్ళు ఆక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడం జరిగినది. గురువారం రోజు రాత్రి అరెస్ట్ చెసి, పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో మమ్ములను ఆధీనంలో ఉంచుకొని మాకు భంగం కలిగ చేసినారు. మా ఆవేదన మీకు పత్రిక ద్వారా తెలియజేయాలని విన్నవించుకుంటున్నాము. అరెస్ట్ అయినారిలో జిల్లా జేఏసీ బీసీ నాయకులు ఆది మల్లేశం పటేల్, నాగుల కనకయ్య గౌడ్, రాచమల్ల రాజు, పెంట అజయ్ పటేల్, మాదాద్ సంజయ్ పటేల్, కాసు రాజు పటేల్, తదితరులను అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో గురువారం రోజు రాత్రి నుండి నిర్బంధించడం జరిగినది. రాజ్యాధికారమే మా ప్రయాణం ఎన్నాళ్లు ఇంకెన్నాళ్లు మేమెంతో మాకు అంత, మా బీసీలు రాబోయే రోజుల్లో 136 కులాలు దేనికైనా సిద్ధమే రాజ్యాధికారం సాధించేవరకు పోరాడుతామని పత్రిక ముఖంగా తెలియజేసుకుంటున్నాం అని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అది మల్లేశం పటేల్ తెలిపారు.

## జర్నలిస్ట్ కూతురు సాయి చైత్రకు రెండు గోల్డ్ మెడల్స్




**కరీంనగర్, నవంబర్ 7(నినాదం):** సీనియర్ జర్నలిస్ట్ (ఆంధ్రప్రభ )కామినేని మధుసూదన్ కూతురు కామినేని సాయి చైత్ర డిగ్రీ, పీజీ లలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ద్వారా రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. కరీంనగర్లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో చదివిన కరీంనగర్ కు చెందిన కామినేని సాయి చైత్ర డిగ్రీ, బిబిఎం, పీజీ, ఎంబీఏ లో శాతవాహన యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. కళాశాల యజమాన్యం గర్వపడేలా ర్యాంకులు సాధించి రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సి టీలో శుక్రవారం జరిగిన రెండవ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా సాయి చైత్ర రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు,చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సాగర్, విద్యార్థిని చైత్రను అభినందిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా చెప్పారు. తన పేరెంట్స్ కామినేని సరిత, మధుసూదన్ సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రభ,ప్రోచ్చహం తో పట్టుదలతో చదుకోగలిగాన్నారు. సహకరించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన పొనగంటి మల్లయ్య



**జమ్మికుంట, నవంబర్ 7 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని కోరపల్లి శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో జరిగిన సాత్విక మధుకర్‌ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య. కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ రమేష్ మేనల్లుడు మధుకర్ వివాహం కోరపల్లి గ్రామానికి చెందిన సాత్విక తో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.


## ప్రకృతి వ్యవసాయ బయో రీసెర్చ్ సెంటర్లు ప్రారంభం



**జమ్మికుంట, నవం బర్ 7(నినాదం):** గ్రామ నవ నిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వ ర్యంలో అజీమ్ ప్రేమ్ జీ ఫౌండే షన్ వారి నేతృ త్వంలో జమ్మికుంట, సైదాపూర్ క్లస్టర్స్ లో పలు గ్రామాలను ప్రకృతి వ్యవసాయ ప్రకృతి వ్యవసాయ బయో రీసెర్చ్ సెంటర్లు ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి నెల్సన్ రాయల్, కండె నరేందర్ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టుని వీక్షించారు..అనంతరం.. రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటుచేసి రైతులందరూ తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి చేపట్టే విధంగా ముందుండాలని రసాయన ఎరువుల నుండి భూమిని కాపాడాలని సూచించారు. రైతన్నల ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ముందుండాలని సహజ సిద్ధంగా దొరికే వనరులచే కషాయాలు తయారు చేసుకుని రసాయనరులని పూర్తిస్థాయిలో వాడాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరావు, కె.వి.కె శాస్త్రవేత్త విజయ్, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.


## లక్ష్యంపై దృష్టి సారించి ముందుకు వెళ్లాలి

మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్



**వేములవాడ, నవంబర్ 07(నినాదం) :** యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ముందుకు సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజనోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వకృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు, ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మైనారిటీ చైర్మన్ తాజోద్దీన్



**కరీంనగర్, నవంబర్ 7(నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎల్లారెడ్డి గూడ లో ముస్లిం మైనారిటీ ల పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని ముస్లిం మైనారిటీ లను ఉద్దేశించి మాట్లాడిన జిల్లా మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ఈ మీటింగ్ కు ముఖ్య అతిధి గా విచ్చేసిన మైనారిటీ వెల్ఫేర్ మంత్రి మహమ్మద్ అజరోద్దీన్ ను సన్మానించిన తాజోద్దీన్ ఈ కార్యక్రమం లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, తెలంగాణా ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఐటీ ఇడస్ట్రీయల్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు విజయరామారావు, మఖన్ సింగ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ సన్మానం చేసినవారిలో ఉన్నారు. మొహమ్మద్ తాజో ద్దీన్ జిల్లా చైర్మన్ కాంగ్రెస్ మైనారిటీ, ఎస్కే అక్బర్ అలీ పెద్దపల్లి చైర్మన్, సిరాజోద్దీన్ మన్సూ ర్ పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంపొందించేందుకే వందేమాతరం





## కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** దేశభక్తిని మరింతగా పెంపొందించడం కోసమే వందే మాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి, భారత చరిత్రలో వందే మాతరం గీతానికి ఉన్న విశిష్ట స్థానాన్ని తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ పట్ల ప్రజల్లో ఉత్సాహం గుండెల నిండుగా జాతీయ భావం నెలకొందని ఆయన వెల్లడించారు. జాతీయ భావన, ఐక్యత, సామూహిక భావం పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఐక్యతకు దోహదపడతాయని తెలిపారు. వందేమాతర గీతం భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన గీతమని, స్వాతంత్ర్య సమరయోధులందరిలో ఉత్సాహానికి, శక్తికి ప్రతీకగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కళా ఉత్సవాల్లో పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ఈ నెల 6న హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 33 జిల్లాల కళా ఉత్సవాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు విజ్ఞ, కీర్తన, శ్రావణి, బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచింది. బంజారా సంస్కృతి సాంప్రదాయ డప్పు నృత్యాన్ని ప్రదర్శించి జిల్లాకు మొట్ట మొదటిసారి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రోత్సాహక ప్రథమ బహుమతి, పతకం సాధించింది. విద్యార్థినులకు రాష్ట్ర నాయకులు బహుమతి, ప్రశంసా పత్రాలు, పతకాలను అందించారు. జిల్లా నుంచి ఉత్తమ బంజారా డప్పు నృత్యాన్ని ప్రదర్శించి జయశంకర్ భూపాలపల్లికి మంచి పేరు తీసుకు వచ్చిన కాటారం ఉన్నత పాఠశాల బాలికలను జిల్లా విద్యాధికారి రాజేందర్, జిల్లా కళా ఉత్సవ కమిటీ డైరెక్టర్ ఏఎంఓ లక్ష్మణ్ లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కాటారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం సీనియర్



ఉపాధ్యాయులు సమ్మయ్య, విద్యార్థులను గైడ్ టీచరుగా వ్యవహరించిన తెలుగు ఉపాధ్యాయుడు భానోతు రాజు నాయక్ , వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మిలను ఉపాధ్యాయులు విద్యార్థి బృందం అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మజ, సతీష్, రజిత, కవిత, సుజాత శ్రీధర్, వెంకటస్వామి, దివాకర్, సద్గుణ, సాగర్, జుబేదాలు అభినందించారు.

# అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయకపోతే చర్యలు

## కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరిక






**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం):** జిల్లా విద్యాశాఖలో విధులు నిర్వర్తించే పై స్థాయి అధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు సమన్వయంతో పనిచేయకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో పీఎం పోషణ్, పీఎం శ్రీ పథకాల అమలు, సహా పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ పరిధిలోని అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ పథకాలను అమలు చేయడమే కాకుండా, వాటిని సంబంధిత పోర్టల్స్ లో అప్డేట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం కూడా విద్యాశాఖ అధి కారుల బాధ్యత అని గుర్తు చేశారు. జిల్లాలో అమలు చేస్తున్న పలు పథకాలు యూడైస్ పోర్టల్‌లో డేటా ఎంట్రీ చేయని కారణంగా రాష్ట్రంలో జిల్లా వెనుకబడుతోందని కాబట్టి తప్పని సరిగా ఎంఐఎస్ ఆపరేటర్ల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను డేటా ఎంట్రీ చేయించాలని ఆదేశించారు. మండల విద్యాధికారి నుంచి ఆపరేటర్ వరకు సమన్వయం చేసుకొని జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాల గణాంకాలను అప్డేట్ చేయాలన్నారు. జిల్లాలో ఇంటర్నెట్ కనెక్షన్ లేని పాఠశాలలకు వెంటనే ఇంటర్నెట్ కనెక్టివిటీ చేయించి సంబంధిత పోర్టల్‌లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. రాబోయే పది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు. అదే విధంగా మధ్యాహ్న భోజనానికి సంబంధించి గ్యాస్ సిలిండర్ ద్వారానే వంట చేయాలని, ఇందు కోసం అన్ని పాఠశాలల్లో గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ కనెక్షన్ కలెక్టర్ నిధుల నుంచి ఇప్పించడం జరుగు తుందని తదుపరి సిలిండర్లను కొన సాగించేవిధంగా హెడ్మాస్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని చాలా పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించడం జరిగిందని, పది రోజుల్లో ఆ డేటాను కూడా పోర్టల్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో టాయిలెట్స్ లేని పాఠశాలలకు సంబంధించి తప్పుగా డేటా ఎంట్రీ నమోదు చేశారని, కొన్ని పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నప్పటికిని లేనట్లుగా నమోదు చేశారని, అలాంటి వాటిని తిరిగి డేటా సరి చేయాలన్నారు. ఇక పీఎంశ్రీ కింద జిల్లాలోని పలు మండలాల్లోని ప్ర భుత్వ పాఠశాలల్లో మంజూరైన 15 పనులను త్వరగా చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ అబ్దుల్ ఘని, ఎంఈఓ లు, హెడ్మాస్టర్లు, ఏం ఐ ఎస్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# కళ్లుండి చూడలేని గుడ్డి ప్రభుత్వం : విద్యార్థి సంఘాల మండిపాటు

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం):** కళ్ళుండి చూడలేని గుడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ దని, కళ్ళు తెరిచి విద్యార్థుల గోస చూడాలని ఏఐఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం, పిడిఎస్యు, బీఆర్ఎస్, విఎంఎస్ఎఫ్, బిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరవాలని కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు జె.రమేష్, అరవింద్, గణేష్, హేమంత్ ,పరశురాములు, లక్ష్మణ్, నరేష్ లు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు గత ఐదు, ఆరు సంవత్సరాలుగా రాక ప్రైవేటు కళాశాలలు మూత వేయడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని



అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మరిచి విద్యార్థులకు చెల్లించవలసిన ఆర్టిఎఫ్ ఎంటిఎఫ్ విడుదల చేయకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమయ్యే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న రూ.8300 కోట్ల బకాయిలను చెల్లించి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలన్నారు. లేదంటే విద్యార్థులందరూ రానున్న కాలంలో రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తారని హెచ్చరించారు. ఈ కళ్ళుండి చూడలేని కబోది ప్రభుత్వం ఓట్ల కోసం, సీట్ల కోసం పాకులాడుతుంది కానీ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యారంగాన్ని విస్మరిస్తుందని పేర్కొన్నారు. దీనికి కారణమైన ప్రజాప్రతినిధులను రోడ్లమీద తిరగనియ్యరని, తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నరేష్, వంశీ, గోపాలకృష్ణ, సూర్యవంశం గిరి, అరవింద్, బన్నీ, దినేష్, ప్రదీప్ కుమార్, రాజు వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోసిన గీతం వందేమాతరం

## కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 7(నినాదం) :** భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోసిన వందేమాతర గీతాన్ని150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సమైక్యంగా ఆలపించడం ఎంతో గర్వ కారణంగా ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్స రాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఐడిఒసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా అధికారులు, ఐడిఒసి సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్యమకారులకు వందేమాతర గీతం ఒక స్ఫూర్తిని ఇచ్చిందని గుర్తు చేశారు. 150 సంవత్సరాలుగా మన సమిష్టి జీవనంలో అంతర్భాగంగా ఉన్న ఈ గీతం భావి తరానికి సైతం స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా అధికారులు, ఐడిఒసి సిబ్బంది గీతాలాపన చేశారు

# ధాన్యం కొనుగోళ్ల రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 7 (నినాదం):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతుల వివరాలు, కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించిన రికార్డులను నిర్వాహకులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ మదనాపూర్ మార్కెట్ ఐకేపీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు చేసే ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, తేమ శాతం, మట్టి పెళ్లలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తాలు ఎక్కువగా ఉంటే ప్యాడి క్లీనర్లు వినియోగించే విధంగా రైతులకు సూచించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలు నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

# యువజనోత్సవాలలో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 7 ( నినాదం) :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రిదిరిన, డ్రాయింగ్ ,సరిత కవిత్వం పోటీలలో బహుమతులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ పేరుమాళ్ల యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాలలో సైతం రాణించాలని సూచించారు. స్వామి వివేకానందుడి జీవితం ప్రతి తరానికి ఆదర్శమని ప్రతి విద్యార్థి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## గ్రామ పోలీసు అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి

## ఎస్పీ శరత్ చంద్ర పవర్



నల్లగొండ ప్రతినిధి నవంబర్ 7 (నినాదం) రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. శుక్రవారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు, స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలు, సిబ్బందికి కేటాయించిన కిట్లను పరిశీలించడం జరిగింది. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతి రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, సీఐ నవీన్ కుమార్ ఎస్.ఐ రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**మిర్యాలగూడ నవంబర్ 7 (నినాదం ):** తెలంగాణ రాష్ట్రంలో మొన్న వచ్చిన తుఫాన్ వలన వేల ఎకరాలలో కోతకు వచ్చిన పంట తడిసి ముద్దయిన సంగతి ప్రభుత్వానికి తెలిసినప్పటికీ రైతులంటే ఈ ప్రజా ప్రతినిధులకు ఎందుకంత చులకన రైతులను రైస్ మిల్లర్స్ ఇబ్బందులకు గురిచేస్తున్న పట్టించుకోరా అని మిర్యాలగూడ బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ అప్పులు చేసి పంటలు వేసి. తీరా కోతకు వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా నష్టపోయింది రైతులే కోతకు వచ్చిన పంట నేలరాలి నీటి పాలు అయిన సందర్భం లో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు ఈ వర్ష ప్రభావంతో రైతులపై తీరని నష్టం జరిగింది వారి ధాన్యం నేలకొరిగి ధాన్యం కోల్పోవడం మిషిన్స్ కోయలేని స్థితిలో వరి నేలరాలిపోవడం వలన రైతన్న తీవ్ర మనోవేద లో ఉన్నటువంటి సందర్భంలో. అంతో ఇంతో కోసిన వరి ధాన్యం రంగు మారింది అనే సాకుతో రైతుల ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు అండగా ఉండవలసినటువంటి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నేటికీ రైతుల రంగు మారిన ధాన్యం గురించి పట్టించుకోకుండా ఉండడం బాధాకరం తుఫాను ప్రభావంతో నష్టపోవడమే కాక ఇప్పుడు రైస్ మిల్లర్స్ ల పేరిట రైతులు అయోమయం అయ్యే సందర్భం లో ఉన్నారు రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే మాత్రం పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. మురళి యాదవ్, పూన్న రాములు, ఈశ్వరాచారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి : ప్రిన్సిపల్ వి.వెంకటేషులు



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 7 (నినాదం):** విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేషులు అన్నారు. వందే మాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వందేమాతరం ఆలాపన కార్యక్రమాన్ని శుక్రవారం అధ్యాపకులు విద్యార్థులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1875 నవంబర్ 7వ తేదీన బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం స్వాతంత్ర ఉద్యమానికి ఊపిరి పోసిందని అన్నారు. బ్రిటిష్ అంధకార యుగంలో బకించంద్రుడు రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీత మైందని పేర్కొన్నారు. మన సంస్కృతికి నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**మిర్యాలగూడ నవంబర్ 7(నినాదం):** మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు అవసరమైన యూనిఫామ్ దుస్తులు, సబ్బులు, నూనె, చెప్పులు అందజేయాలన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రతి రోజు బెల్లం ఇవ్వాలని కోరారు. నెలకొకసారి కార్మికులకు మెడికల్ చెకప్ లు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న పీఎఫ్ వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ఒక పూట పని చేయించుకుంటున్నారని అలా కాకుండా సెలవు రోజు పూర్తిగా సెలవు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ శ్రీనివాస్ డిసెంబర్ 15 నాటికి ఎంఎల్ఏ, సబ్ కలెక్టర్ అధ్వర్యంలో మెటీరియల్ అందజేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకన్న పాల్గొన్నారు.

# సమీకృత పాఠశాలలను త్వరగా పూర్తిచేయాలి



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 7( నినాదం ) :** నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్ బి సి కాలనీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశా ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠసాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు, విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మిని స్ట్రేటివ్ బ్లాక్ తో సహా పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇందుకు పనులను వేగ వంతం చేసి పూర్తి చేయాలనిఅలాగే పనులు నాణ్యతతో ఉండా లని చెప్పారు. ప్రతి నెల పనులను పర్యవేక్షించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌ను ఆమె ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠ శాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉం చుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

# న్యాయసేవలను ప్రతీ పౌరుడికి చేరవేయడమే లక్ష్యం

## సోదర భావంతో బతకడానికి ఉద్దేశించబడినవే చట్టాలు

## ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** మనుషులు కలసి మెలసి జీవించడానికే చట్టాలు ఏర్పడ్డాయని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో శుక్రవారం జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇద్దరి మధ్య వివాదం తలెత్తుతుందో అప్పుడు వారిని చక్కదిద్దడానికి చట్టం పనిచేయడం ప్రారంభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను వినియోగించుకోవడంతో పాటు పౌరుల బాధ్యతలను తెలుసుకోవన్నారు. న్యాయ సహాయం ముందుకు నడిపించే విధంగా ఉండాలని, సామజిక స్పృహ కలిగి వున్నప్పుడే అది సాధ్యం అవుతుంద న్నారు. కేసులు, వివాదాలు లేని సమాజ నిర్మాణం కోసమే న్యాయసేవాధికార సంస్థ పనిచేస్తుందని, లక్ష్యం నెరవేరి నప్పుడు గొప్ప సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గవర్న మెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, చీఫ్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పి. శ్రీనివాస్, కే.అక్షయ, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, కే.అఖిల, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకే జాతీయ గీతం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 7 (నినాదం) :** పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతర జాతీయ గీతం సామూహికా లాపన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రోజు చారిత్రక దినమని , బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపోతుందని అన్నారు. వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు. వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయంతో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికి



మంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుంద న్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఘనంగా వందేమాతరం గేయాలాపన




**మిర్యాలగూడ నవంబర్ 7 (నినాదం) :** వందేమాతరం గీతం రచించి శుక్రవారం నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గేయాలాపన మిర్యాలగూడ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో, కళాశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలలో వందేమాతరం గేయాలాపన చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏఓ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గేయాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీలో మాయాజాలం

**పిర్యాదులో దరఖాస్తు దారుడి సంతకం లేకున్నా పర్లేదు**

**సంతకం ఫోర్జరీ చేసి మరి మున్సిపల్ సిబ్బంది మ్యాజిక్**




**డోర్నకల్/మరిపెడ నవంబర్ 07(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీలో అధికారులు, సిబ్బంది తమ కర్తవ్య నిర్వహణలో మయాజాలం ప్రదర్శిస్తున్నారు. సామాన్యులు నెలల తరబడి మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన గాని పనులు చక్కబెట్టుకోవడం కష్ట సాధ్యముగా ఉన్న పరిస్థితుల్లో, కొందరికి మాత్రం ఆఫీస్ దారి తెలియకున్నా కూడా మున్సిపల్ సిబ్బంది పనులను మీదే వేసుకుని చాకచక్యంగా పూర్తి చేసి తమ కార్య దక్షతను చాటుకుంటున్నారు. మరిపెడ మున్సిపాలిటీలో ఓ మహిళా పేరున ద్వారా ఓ ఇంటి నెంబర్ సమాచారాన్ని ఆమె భర్త కోరాడంటూ ఫారం నింపిన ఓ బిల్ కలెక్టర్,పని పూర్తి చేసుకొని,ఆమె భర్త సంతకాన్ని ఫోర్జరీ చేసి మరి సమాచార పత్రాన్ని తీసుకోని వెళ్లి మరి వారికి ఇవ్వడం వారి పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. పత్రం పై సమాచారం కోరిన దరఖాస్తుదారుడి సంతకం లేకుండానే మున్సిపల్ కార్యాలయ సంబంధిత సహాయ పౌర సమాచార అధికారి,స్థానిక మున్సిపల్ దరఖాస్తు పత్రాన్ని అంగీకరించడం అనేక అనుమానాలకు తావిస్తుంది. అంతేకాకుండా సమాచారం ఇచ్చే సమయం లోను దరఖాస్తుదారుడికి కాకుండా, తమ సిబ్బందికి సమాచార పత్రాన్ని ఆర్ఐ ఇవ్వడం, సదరు బిల్ కలెక్టర్ ఫోర్జరీ సంతకం చేసి సమాచార పత్రాన్ని తీసుకువెళ్లడం మున్సిపల్ కార్యాలయ పనితీరుకు నిదర్శనంగా, కార్యాలయంలో జరిగే అవినీతికి పరాకాష్టగా నిలుస్తుంది.అయితే అదే ఇంటి నెంబరు విషయమై మరొక వ్యక్తి దరఖాస్తు చేయగా థర్డ్ పార్టీ అంటూ నెలల తరబడి ఇబ్బందులకు గురిచేసిన ఆర్ఐ, అదే ఇంటి సమాచారాన్ని బయట వ్యక్తులకు ఇవ్వడం కోసమేరుపు. ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ విజయానంద్ ను వివరణ కోరగా, సదరు ఆర్ ఐ, బిల్ కలెక్టర్ తమ తప్పును అంగీకరించారని,వారిపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

## వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు

**-గీతాలాపనలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 07(నినాదం):** సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం వందేమాతరం గీతా న్ని రచించి 150 సంవత్స రాలు పూర్తి చేసుకున్న నేప థ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డీ.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్ జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసుల ట్రాకింగ్‌కు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు



**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 07(నినాదం):** కోర్టు కేసుల ట్రాకింగ్ కు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశా మని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం స మీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కోర్టు కేసుల ట్రాకింగ్ పై జిల్లా అధి, కారులకు, తహసిల్దార్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కోర్టు కేసుల ట్రాకింగ్ కోసం నూతనంగా పోర్టల్ తయారు చేశామని అన్నారు. ప్రతి జిల్లా అధికారి పేరిట లాగిన్ తయారు చేసి కోర్టు కేసులు రెగ్యులర్ ఫాలో అప్ చేస్తూ ట్రాక్ చేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. సోమవారం నుంచి ఈ వ్యవస్థ పని చేయాలని, కోర్టు కేసుల సంబంధించిన సంపూర్ణ వివరాలు ఈ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రేవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, సురేష్,జిల్లా అధికారులు ,తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం బస్టాండులో ప్రయాణికుల అవస్థలు



**ధర్మారం నవంబర్ 7 (నినాదం) :** ధర్మారం మండల కేంద్రంలో ఉన్న ప్రయాణ ప్రాంగణంలో పశువుల బెడదతో ప్రయాణికులు నానా పాట్లు పడుతున్నారు. బస్టాండులో చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. దీనికి తోడు పశువులను ఇషారాజ్యంగా యజమానులు వదలడంతో బస్టాండ్ లో ప్రయాణికులను ఇబ్బంది పెడుతూ వారి వద్దన ఉన్న తినుబండాలను తింటున్నాయని చిన్న పిల్లలను వృద్ధులను తోసేసుకుంటూ తిరుగుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు బస్టాండు టూవీలర్లు పార్క్ చేసుకునే ప్రదేశంలో కూడా నీరు ఎప్పుడూ నిల్వ ఉంటుందని దీనికి తోడు పశువులు ఆ స్థలంలోపడుకుంటాయని, అలాగే బస్టాండ్కు దగ్గరలో గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న బ్రాండ్ షాపు ( వైన్స్) కూడా దగ్గరగా ఉండడంతో అక్కడ మద్యం సేవించి కొంతమంది బస్టాండ్లో వచ్చి పడుకుంటున్నారని దీని మూలంగా ప్రయాణికులకు మహిళలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయంపై ఆర్టీసీ అధికారులు పోలీసులు గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారిం చాలని ప్రయాణికులు కోరుతున్నారు. గుడిసెల వేటకు చెందిన ప్రయాణికుడు రమేష్ ఈరోజు పశువులను యధావిధిగా బస్టాండ్లో తిరగడం ప్రయాణికులకు ఇబ్బంది కలిగించడంతో పశు యజమానులను గ్రామపంచాయతీ అధికారులు గట్టిగా మందలించి వారికి నోటీసులు జారీ చేసి పశువులను జఫ్తా చేయాలని ఈరోజు అన్నాడు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**మంథని నవంబర్ 7 (నినాదం):** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాష్ట్రఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మండలం పుట్ట పాక గ్రామం లోని ఎస్ సి కాలనీలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మంథని రాకేశ్, కాంగ్రెస్ నాయకులు రూ.5లక్షలతో చేపట్టిన సి సి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి ఎస్సి సబ్ ప్లాన్ నిధులు రూ.2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇట్టి నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజి లాంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని ,రాబోయే రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతు%శీ%దని అన్నారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్, మాజీ సర్పంచులు అయిలి శ్రీనివాస్, కల్వల రాజేశం, నాయకులు సవాయి గణేష్, చాట్లపల్లి మధు, కన్నూరి రాజబాపు, ఎండి హుస్సేన్ భీ, శీలం ప్రభాకర్, కన్నూరి సుదర్శన్, కన్నూరి పోచయ్య, కన్నూరి రాజయ్య, కన్నూరి తిరుపతి, ఇల్లుటం వెంకటేష్, రొడ్డ నరేష్, మంథని శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విషాహారం తిని మూగజీవాల మృత్యువాత



**ధర్మారం నవంబర్ 7 (నినాదం)** మండలంలోని పెరికపల్లి గ్రామంలో విష ఆహారం తిని 40జీవాల మృత్యువాత పడ్డాయని మరో 50 మూగజీవాలు మృత్యువుతో కొట్టుమిట్టాడుతున్నాయి. యధావిధిగా రోజు మూగజీవాలను మేత కోసమై వారి పొలాలు కోస్తున్న పొలాలలో మేయడానికి వదిలిపెట్టారు అట్టి గడ్డి తిని మృత్యువాత పడుతున్నాయి గురువారం నుండి ఈరోజు వరకు 40 జీవాలు మృతి చెందినట్లు గొర్ల కాపరులు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న మండల పశు వైద్య అధికారి అజయ్ కుమార్ గ్రామాన్ని సందర్శించి చికిత్స వాటికి అందిస్తున్నాడు. ఇప్పటివరకు మొట్టే తిరుపతి 8 ఈర్ల మల్లయ్య 6 అచ్చే రాజయ్య 5 అప్పల శ్రీనివాస్ 5 చంద్రయ్య 4 కచ్చు పోశయ్య 3 చిమ్మళ్ళ రవి 3 ఈర్ల భూమయ్య 2 జీవాలు మృతి చెందయని గొర్ల కాపర్లు తెలిపారు వీటి విలువ సుమారు 360000 ఉంటాయని మరో 50 సనుగులు అస్వస్థకు గురై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయని డాక్టర్లు పర్యవేక్షణలో వైద్యం అందిస్తున్నారు. వీటి పైన జీవనాధారం సాగిస్తూ కుటుంబాలను పోషించు కుంటున్న వారికి గొర్రెలు మృతి చెందడంతో ఏం చేయాలో తో చగా లబోదిబో అంటున్నారు .ప్రభుత్వం ఏ విధంగానైనా తమను ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి విషయం తెలుసుకొని మంత్రి లక్ష్మి కుమార్ తో మాట్లాడి నష్టపరిహారాన్ని గొర్ల కాపరులకుఅందే విధంగా చూస్తానని వారికి భరోసా కల్పిస్తున్నాడు.

## 15న స్పెషల్ లోక్ అదాలత్

**నిర్మల్ ప్రతినిధి,నవంబర్ 7.(నినాదం):** జిల్లా ప్రజలకు త్వరిత న్యాయం అందించాలనే లక్ష్యంతో నవంబర్ 15న నిర్వహించనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. చిన్నచిన్న వివాదాలు, అంతగా తీవ్రం కాని లా అండ్ ఆర్డర్ కేసులు, కొన్ని రకాల క్రిమినల్ కేసులకు లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కారం లభిస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ డా జి. జానకి షర్మిల ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలకు తక్షణ న్యాయం అందించడమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె పునరుద్ఘాటించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులు, పెండింగ్ వారెంట్లు , లీగల్ సర్వీసులకు సంబంధించిన అంశాలను ఈ లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కరించవచ్చని ఆమె వివరించారు.?జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో లోక్ అదాలత్‌లో పరిష్కరించబడే కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, లోక్ అదాలత్‌కు సంబంధించిన సమస్త సమాచారాన్ని సంబంధిత కక్షిదారులకు తెలియజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

## జాతీయ గేయానికి 150 వసంతాలు



**మంథని టౌన్ నవంబర్ 07 (నినాదం):** భారత జాతీయ గేయమైన వందేమాతరంను రచించి 2025 నవంబర్ 7 నాటికి 150 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిశయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు ,విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం ఉదయం 10 గంటలకు వందేమాతర గీతాన్ని ఆలపించారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిశయ్య మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం నేటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు.వందేమాతర గీతం జాతిని ఏకం చేయడంలో, స్వాతంత్ర పోరాటంలో ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి సామాన్యులను సమరయోధులుగా మార్చిందని అనేక మందిని ఏకతాటిపై తీసుకురావడానికి కీలకపాత్ర పోషించినందున దానిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, ఫర్జానా,మానస ,రజిత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మారంలో వందేమాతర గీతం ఆలాపన



**ధర్మారం నవంబర్ 7 (నినాదం):** వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు నిండిన సందర్భం గా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా ఈరోజు ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఈరోజు వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ గీతాన్ని 150 సంవత్సరాల క్రితం రాసినటువంటి బకింగ్ చంద్ర చటర్జీ ని వక్తలు కొనియాడారు స్వతంత్ర ఉద్యమంలో ప్రతి పౌరుడు ఉద్యమంలో పాల్గొనడానికి ఈ గీతం కీలక పాత్ర పోషించిందని అన్నారు.

## ఆర్ఎంపీలపై అధికారుల ఆంక్షలు కరువు

**సొంతంగా ఆసుపత్రి నిర్వహించిన పట్టించుకోని ఆరోగ్యశాఖ**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**




**మంథని నవంబర్ 7 (నినాదం):** ఆర్ఎంపీలపై ఆరోగ్యశాఖ అధికారులు ఆంక్షలు కరువైనట్టు మంథని మున్సిపాలిటీలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. మున్సిపల్ పరిధిలో కొందరు ఆర్ఎంపీలు గ్రామాల్లో ప్రథమ చికిత్స చేయడం మరిచి మంథని పట్టణ కేంద్రంలో అర్హత లేకున్నా సొంతంగా ఆస్పత్రులు నిర్వహించి మెడికల్ షాపులను సైతం ఏర్పాటు చేసుకొన్నారు. తప్పుడు వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గతంలో మంథని డివిజన్ కేంద్రంలో ఆర్ఎంపీల వైద్యం వికటించి అనేకమంది యువతి,యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఓపి బిల్లు లేదంటూ నిరుపేదల రాకను ఆసరాగా చేసుకొని ఒకే రకమైన మాత్రలు ఇస్తూ అవసరం లేకున్నా సెలైన్లు పెట్టి పంపిస్తున్నారు. సదరు ఆర్ఎంపీలు తమకు ఇష్టమైన రీతిలో యాంటీబయాటిక్స్, నొప్పుల మాత్రలు అడ్డగోలుగా రాసి బలవంతంగా పేషంట్లతోని తమ మెడికల్ షాపులోనే మందులను కొనిపించి సొమ్ము చేసుకుంటున్నారు.అర్హత లేకున్నా మందులు అమ్మడం ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ ల బోర్డు పెట్టి లోపల మూడు రూములు ఐదు బెడ్లతో పేషెంట్లకు ట్రీట్మెంట్ చేస్తుండడం పట్ల అగ్రహం వ్యక్తం చేస్తూ క్లినిక్ ల పేరిట నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారు. ఆర్ఎంపీలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించాలని కాగా గత పది రోజుల క్రితం మంథని కేంద్రంలో అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీల్లో పలు ప్రైవేట్ ఆస్పత్రులకు నోటీసులు ఇవ్వడంతోనే సరిపెట్టారు. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు అర్హత లేని ఆర్ఎంపీలు ఏర్పాటుచేసిన ఆస్పత్రులను తనిఖీలు చేయడం మరిచారని మరొకసారి అనుమతులేని పలు ప్రైవేట్ హాస్పిటల్ ల తోపాటు ఆర్ఎంపీలు సొంతంగా నిర్వహించి వైద్యం చేస్తున్న ఫస్ట్ఎయిడ్ క్లినిక్ ల పేరిట వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీల హాస్పటల్ మీద సైతం తనిఖీలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు.

### యావత్ భారతాన్ని ఏకం చేసిన

## వందేమాతరం గీతాలాపన

**-బిజెపి నాయకుడు మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్**



**సుల్తానాబాద్, నవంబర్ 07(నినాదం):** వందేమాతరం గీతాలాపన యావత్ భారతాన్ని ఏకం చేసిందని బిజెపి నాయకుడు మిట్టపల్లి ప్ర వీణ్ కుమార్ స్పష్టం చేశారు.శుక్రవారం సుల్తానా బాద్ మండల కేంద్రం లోని భారతీయ జనతా పా ర్టీ కార్యాలయంలో బంకిం చంద్రచటోపాధ్యాయ వందే మాతరం గీతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా మన ప్రియతమ ప్రధాని న రేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతరం గీతం ఆలపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, వందేమాతరం అనేది ఒక నినాదమే కాదు ఇది ఒక మంత్రం అని అన్నారు. ఈ యొక్క వందే మాతరం నినాదంతో ఎందరో మహాను భావులు స్వాతంత్ర పోరాటంచేసి చరిత్రలో చిరస్మరణీయు లయ్యారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజె పి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాద వ్, కొల్లూరు సంతోష్ కుమార్, చిట్టవేణి సదయ్య, వలస సాయికిరణ్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, సంతో ష్ రెడ్డి, దేశెట్టి సాయికుమార్, భాగ్యలక్ష్మి, ఎల్లంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి



**మంథని, నవంబర్ 7 (నినాదం):** తన ఇల్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని షెడ్యూల్ ట్రైబల్ నేషనల్ కమిషనర్ మెంబర్ ఊషణ్ నాయక్ ను మంథని మాజీ కౌన్సిలర్ కుర్ర లింగయ్య శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. హైకోర్టు ఉత్తర్వులు దిక్కరించి నా ఇంటిని కూల్చి వేశారని, అక్రమ నిర్మాణం అని చెప్పి నా ఇంటి నిర్మాణం కూల్చివేసిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో అయన కోరారు. మంథని పట్టణంలోని ఎరుకల ఏకలవ్య కులస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

### శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు నోట్ బుక్కులు అందజేత



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 07 (నినాదం):** పట్టణంలోని తెలుగువాడ ఎం.పీ.పీ.ఎస్ ప్రైమరీ పాఠశాల నందు పేద విద్యార్థులు అయినటువంటి 60 మందికి పైగా విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివశక్తి ఫౌండేషన్ వారు మాట్లాడుతూ,పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని,వారి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఆశిస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగా విద్యార్థుల ఉన్నత చదువులకై మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం హెచ్.ఎం.శ్రీలత, అరుణ,నాగజ్యోతి, సుస్మిత,శివశక్తి ఫౌండేషన్ వారు రమేష్,భుజేందర్, రజిత,రాజేంద్ర ప్రసాద్,శైలజలు కార్యక్రమంలో పాల్గొన్నారు

## మున్సిపల్‌లో వందేమాతరం గీతాలాపన

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్,నవంబర్ 07 (నినాదం):** ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి వందే మాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించామని మున్సి పల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపా రు. వందేమాతర గీతం 150 సంవత్స రాలు పూర్తి అయిన సంద ర్భంగా శుక్రవారంసుల్తానాబాద్ ము న్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో సిబ్బంది సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించ డా నికి, భారత చరిత్రలో వందే మాతరం గీతానికి ఉ న్న విశిష్ట స్థానాన్ని తెలియజేయడానికి ఈ కార్య క్రమం నిర్వహించినట్లు వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ పట్ల ప్రజల్లో ఉత్సాహం గుండెల నిండుగా జాతీయ భావం నెలకొం దని ఆయన వెల్లడించారు. వందే మాతర గీతం భారత స్వాతంత్ర్య పోరా టంలో ప్రజల్లో దేశభక్తి భా వాన్ని రగిలించిన గీతమని, స్వాతంత్ర్య సమరయోధు లందరిలో ఉత్సాహానికి, శక్తికి ప్రతీకగా నిలి చింద ని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ అధికారులు,ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు


**-రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ లో సీఐ రాజు హెచ్చరిక**



**మంథని నవంబర్ 7( నినాదం):** శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మంథని సీఐ రాజు గౌడ్ హెచ్చరించారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ల సూచన మేరకు మంథని సర్కిల్ పరిధిలోని మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రౌడీ షీటర్లతో మాట్లాడుతూ రౌడీషీటర్స్ మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన తీవ్రమైన కఠిన చర్యలు ఉంటాయని, అలాంటి వారిపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, రౌడీ షీటర్ల పట్ల చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో తెలిసి తెలియక మీరు తప్పులు చేశారని, ఇప్పటికైనా మీ ప్రవర్తనలో మార్పు వస్తే పోలీస్ శాఖ మీకు సహకరిస్తుందని సూచించారు. మీరు మారకుండా మళ్లీ రౌడీషీటర్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఇబ్బందులు చేస్తే మీపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సీఐ వారిని హెచ్చరించారు.

## వందేమాతరం గీతం దేశభక్తికి నిర్వచనం

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 07(నినాదం):** వందేమాతరం గీతం దేశభక్తికి నిర్వచనం అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి కావడం సంతోషంగా ఉందని, స్వాతంత్ర ఉద్యమ కాలంలో పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిందని, దేశ ఐక్యతకు ఈ జీతం నిదర్శనమని అన్నారు. వందేమాతరం గీతాన్ని ఆలపించడం ద్వారా దేశభక్తిని చాటుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు

**1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి**



**గోదావరిఖని నవంబర్ 07 (నినాదం):** ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు ఈరోజు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి ప్రస్తుత జీవన శైలి గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, గొడవలకు, దాడులకు, బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ భూమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# గుడుల కూల్చివేతపై రాజుకున్న అగ్గి..

## 'ఖని'లో వందల ఆలయాలు ధ్వంసం

**హిందూ సంఘాల ఆగ్రహం**
**రాజకీయ, కార్మిక, కుల సంఘాల మద్దతు**
**రాజీవ్ రహదారిపై రాస్తారోకో..**
**మున్సిపల్ కార్యాలయం ముట్టడి**

**గోదావరిఖని నవంబర్ 7 (నినాదం):** గోదావరిఖని నగరంలో దారి మైసమ్మ గుడులను కూల్చి విధ్వంసాన్ని సృష్టించిన ఘటనతో తీవ్ర అగ్గి రాచుకుంది. ఆలయాల కూల్చివేతను నిరసిస్తూ.. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ పరివార క్షేత్రాలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడి ప్రాంగణం ఎదుట సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సమిష్టిగా మైసమ్మ గుడుల కూల్చివేతపై నిరసనగా భవిష్యత్తు కార్యచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం కూల్చిన మైసమ్మ గుడుల దగ్గర బస్తీ వాసులతో నిరసన చేపట్టాలని, అదేవిధంగా ఆదివారం ఎక్కడైతే గుడులు కూల్చారో అక్కడ ప్రక్షాళన కోసం పూజలు నిర్వహించి శుద్ధి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. అనంతరం హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్, కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని సంఘాల సమన్వయంతో పోచమ్మ గుడి నుండి ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మైసమ్మ గుడిలను కూల్చిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీని వెంటనే సస్పెండ్ చేయాలని, పూర్తిగా ఎమ్మెల్యే కనుసనల్లో జరిగిన ఈ విధ్వంసకాండకు రామగుండం ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించకపోవడంతో ఆగ్రహించిన హిందూ నాయకులు రాజీవ్ రహదారిపై కూర్చొని రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్, ఏసీపీ మడత రమేష్ చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ తో హిందూ ఐక్యవేదిక నాయకులతో మాట్లాడించడం, జిల్లా కలెక్టర్ స్వయంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో నిరసనను విరమించారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్ కొండపర్తి సంజీవ్ కుమార్ మాటాడుతూ.. ఒకవైపు దారి మైసమ్మ గుడులను కూల్చడమే కాకుండా అక్కడ మలమూత్ర విసర్జనలు చేస్తారని అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ చెప్పడం హిందూ సమాజాన్ని అవమానించడమేనని, చట్ట విరుద్ధంగా వ్యవహరించిన అడిషనల్ కలెక్టర్ పై హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాల్లో వివిధ హిందూ సంఘాలు, నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, కౌశిక హరి, రామ్మూర్తి గౌడ్, రసమల జనార్ధన్, ఇసంపల్లి వెంకన్న, కందుల సంధ్యారాణి, సులువ లక్ష్మీ నరసయ్య, అచ్చ వేణు, సురేష్ భవాని, దామోదర్ రెడ్డి, బక్కి కిషన్, యాదగిరి సత్తయ్య, అంబటి నరేష్ యాదవ్, అయోధ్య రవీందర్, అడిగొప్పల రాజు, పైతరి రాజు, సంతోష్ రెడ్డి, రావుల మధు, వడ్లకొండ రవీందర్, మంథని శ్రావణ్, వడ్లూరు దేవయ్య, కొండపర్తి నరహరి, ఐలన్న, లింగయ్య యాదవ్, ఎంచర్ల మహేష్, పున్నం శశికుమార్, పిడుగు కృష్ణ, ప్రవీణ్ కుమార్, సింహాచలం రత్నాకర్, అయితే పవన్, మిట్టపల్లి సతీష్, అపర్ణ, గుండెబోయిన భూమయ్య, బొబ్బిలి సతీష్ వాసర్ల జోసెఫ్, దొమ్మేటి వాసు, వందల సంఖ్యలో హిందూ బంధువులు, యువకులు పాల్గొన్నారు.

### కూల్చివేతల దొంగ ఎవరో తేల్చాలి

**– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి**



రామగుండంలో దేవాలయాల కూల్చివేతపై నిజం బయటకు రాత్రికి రాత్రే దేవాలయాలు కూల్చివేయడం వెనుక ఉన్న అసలు కారణం స్పష్టంగా ఉంది. ఇది ఎమ్మె ల్యే మక్కాన్ సింగ్ ఇచ్చిన ఆర్డర్స్ వల్లే జరిగింది. ఆరాజకీయ తప్పిదం వల్ల ఇప్పు డు అధికారులు బలి అయ్యే పరిస్థితి వచ్చిం ది. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన ఈ చర్యను హిందూ సమాజం ఎప్పటికీ మర్చిపోదు!

### పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు..

**– బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి**



పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు. గ్రామ దేవతలు అయిన మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ గుళ్ల కూల్చివేసిన కారకులను తీవ్ర స్థాయిలో శపించారు. గ్రామదేవతల గుళ్లను కూల్చిన మూరు?లంతా మట్టి కొట్టుకుపోతా రు. హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు. రామగుండంలో ఔరంగ జేబు పాలన సాగుతోంది. సంఘటనకు ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి. ఏది ఏమైనా గ్రామదేవతల గుళ్లను కూల్చడం పిచ్చి తుగ్లక్ పని.

# 100 కోట్ల కబ్జా వెనుక ఎమ్మెల్యే సంజయ్ ఉన్నారు..!

**నా రాజీనామాకు కారణం కూడా ఇదే..!**
**డివైడర్ అలైన్మెంట్ మార్చింది ఎమ్మెల్యే నే..!**
**100 కోట్ల కబ్జాపై స్పందించిన**
**మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి**



**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 7 నినాదం :** మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నా విధులకు ఆంక్షలు విధిస్తూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చారని ఇందులో పెట్రోల్ పంప్ అంశం కూడా ఒకటుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి అన్నారు. శుక్రవారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నం గా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందనిపంపు విషయం బయటకు వస్తుందని ఒత్తిడి తీసుకువచ్చారు. ఒక దశలో మొదలుపెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేసారు. కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నన్ను నడిరోడ్డు పైన నిలబెట్టి ఇది మా వ్యక్తిగత విషయం నువ్వు తలదూర్చకని ఒత్తిడి తీసుకొచ్చారన్నారు .పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు...1948 సెప్టెంబర్ 17 న నిజాం పాలనా ముగిసి 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఏ విధంగా తెరపైకి వచ్చిందో అర్థం కావడం లేదు అన్నారు.ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని అన్నారు. కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో తర్జుమా చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.. తాను చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్ లో లభించలేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి గారు ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని అయితే మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైతే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేఏసీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారం ఉంటుందని తెలిపారు. ఇక ఇటీవల అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధి చేయండి హర్షిస్తాం కానీ మందికి పుట్టిన పిల్లల్ని తమ పిల్లలని చెప్పుకోవడం బావ దరిద్రం అన్నారు.. జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు ఎంపీ అరవింద్ కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, సాంబారి కళావతి, సిరికొండ రాజన్న, గాదాసు రాజేందర్, మర్రిపల్లి సాగర్, ఇట్యాల రాము, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, బద్దెల గంగరాజం మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘన విజయం



**అల్వాల్, నవంబర్ 7 (నినాదం) :** మల్కాజ్‌గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఇటీవల జరిగిన దిశా సమావేశం సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి. కళాశాల అభివృద్ధి అవసరాలను ప్రస్తావించగా, మేడ్చల్%-%మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి కళాశాల అభివృద్ధి కోసం రూ. 2.5 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అదే సమయంలో కళాశాలకు మరో గౌరవం దక్కింది. కళాశాల విద్యార్థిని గోరెంట్ల నందిని, బీఎస్సీ (ఫిజికల్ సైన్సెస్) మొదటి సంవత్సరం విద్యార్థిని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్‌గా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎంపికైన ఐదు గురు బాలికల్లో ఒకరిగా జాతీయ స్థాయి ఎన్ ఎస్ ఎస్నేషనల్అడ్వెంచర్ ట్రైనింగ్ క్యాంప్ లో పాల్గొనడానికి ఎంపికయ్యారు.ఈ శిబిరం హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలీ లో 2025 నవంబర్ 10 నుండి 19 వరకు జరుగనుంది. ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో ధైర్యం, శారీరక సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి నందినికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ,ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు దేశాన్ని గర్వపడేలా చేస్తారు. యువతకు ఇది స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, అధ్యాపకులు డాక్టర్ నాగేంద్ర జగన్, డాక్టర్ వెంకట్ రెడ్డి, . ప్రదీప్, హరిత, అహల్య, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# నా గతాన్ని ఎందుకు గుర్తు చేస్తున్నావ్



తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లో సింగర్ చిన్మయి శ్రీపాద చాలా పాపులర్. పాటలతో పాటు మహిళా హక్కులపై కూడా తరచూ తన గొంతు వినిపిస్తుంటుంది. పురుషాధిక్య సమాజంలో మహిళలపై జరిగే వేధింపులను ఏమాత్రం ఉపేక్షించకుండా కంప్లైంట్ చేస్తుంటుంది. తాజాగా మరోసారి చిన్మయి వార్తల్లో నిలిచింది. మంగళసూత్ర ధారణ విషయంలో చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ వెల్లడించిన అభిప్రాయంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతుండగా, ఓ యూజర్ చిన్మయి గతాన్ని తోడడంతో డిబేట్ హీటెక్కింది. సింగర్ ఎదుర్కొన్న లైంగిక వేధింపులను నెటిజన్ డిస్కషన్ మధ్యలోకి తేవడంతో ఫైర్ అయ్యింది. ప్రస్తుతం ఇది ఇంటర్నెట్, సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.చిన్మయి భర్త, ఫిల్మ్ మేకర్ రాహుల్ రవీంద్రన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'మంగళసూత్రాన్ని ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా చిన్మయి ఇష్టమే' అంటూ వెల్లడించాడు. దీనిపై సోషల్ మీడియాలో చాలా చర్చలు మొదలయ్యాయి. దీనికి 'అది ఒక ఇంటర్వ్యూలో చేసిన కామెంట్. ఇందుకు ఆయన్ను పురుషులు నిందించడం మొదలు పెట్టారు. నిజం చెప్పాలంటే,నేనిక్కడ మహిళల గురించి ఆందోళన చెందుతున్నాను' అంటూ ట్వీట్‌తో చిన్మయి బదులిచ్చింది. దీనిపై 'ఎక్స్'లో %వజశీశ్రీఖఓమ్ముశ్రీశీ% అనే యూజర్ నేమ్ కలిగిన వ్యక్తి అభ్యంతరకర కామెంట్ చేశారు. గతంలో వైరముత్తు బారి నుంచి రక్షించుకోలేని నువ్వు.. ఇతర మహిళల భద్రతపై ఆందోళన చెందడమేంటని ప్రశ్నించారు. 2018లో మీటూ ఉద్యమ సమయంలో తమిళ లిరిసిస్ట్ వైరముత్తు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని చిన్మయి ఆరోపించిన విషయం తెలిసిందే.ఈ యూజర్ కామెంట్‌కి సింగర్ ఘాటుగా బదులిచ్చింది. 'అవును. ఎందుకంటే, తడుముకోవడం, లైంగిక వేధింపులకు గురికావడం నా తప్పు. మీలాంటి పురుషులు నా లైంగిక వేధింపుల ఎపిసోడ్ గురించి ఎందుకు ప్రస్తావించాలి? అర్థం లేని విషయాన్ని ప్రూవ్ చేయడానికా? దయచేసి ఢిల్లీలోని గాలిలో అదశ్యమైపోండి.. దాన్ని పీల్చాల్సిన అవసరం నాకుండదు' అని రిప్లై ఇచ్చింది. అయినా, ఆ యూజర్ తన ఆర్గుమెంట్‌ని కొనసాగిస్తూ.. లైంగిక వేధింపులకు సపోర్ట్ ఇస్తోందని, వారి పక్షాన నిలుస్తోందని ఆరోపించారు. దీనిపై 'నేనొక సాధారణ ప్రశ్న అడుగుతున్నా. మీ తెలివితక్కువ వాదనతో నా లైంగిక వేధింపుల విషయాన్ని పదే పదే ఎందుకు లేవదీస్తున్నారు' అంటూ మండిపడింది.

# అనసూయ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్!



ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మీ, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడి యాలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ పాటలో ప్రభు దేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టు కుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారం తా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరో ను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగు తుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభు దేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంత మందిని ఆశ్చర్యపరి చింది. ఆమె ఓ తాంత్రికు రాలి పాత్రలో కనిపించ బోతు న్నారని, ఆ రోల్ హర్రర్ రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అన సూయ ఎందుకు నటించింది" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తు న్నారు. కొంతమంది ఆమె పై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుం టున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది.వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.

# ఏకే 64లో లారెన్స్, విజయ్ సేతుపతి



తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తున్న తాజా యాక్షన్ చిత్రం 'ఏకే 64' గురించి మరో కీలక అప్డేట్ బయటకు వచ్చింది. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్నఈ పాన్ ఇండియా భారీ ప్రాజెక్ట్ కోసం గణనీయమైన బడ్జెట్‌ను కేటాయించినట్లు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో అజిత్‌తో పాటు మరో ఇద్దరు స్టార్ హీరోలు కూడా కీలక పాత్రల్లో నటించబోతున్నారు.వారు విజయ్ సేతుపతి,రాఘవ లారెన్స్. అయితే వీరిద్దరూ ప్రతినాయకులుగా నటిస్తున్నారా లేక అజిత్‌కు అండగా నిలిచే శక్తివంతమైన పాత్రల్లో వస్తారా అన్నది చిత్రయూనిట్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇండస్ట్రీ వర్గాల మాటల ప్రకారం, వీరి రోల్స్ మల్టీ–డైమెన్షనల్‌గా ఉండనున్నాయని,కేవలం ప్రతినాయక పాత్రలుగా మాత్రమే కాకుండా కథలో ప్రధాన మలుపులకు కారణ మవుతారని సమాచారం. ఇటీవల 'వాలిమై', 'వీరమా', 'తునివు', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకున్న అజిత్ ఈసారి మరింత స్టైలిష్, మాస్, అలాగే ఎమోషన్ కలగలిపిన పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను ఎంచుకున్నారని తెలుస్తోంది. జనవరిలో ఈ సినిమా సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని అజిత్ ఇప్పటికే స్పష్టం చేశారు. మరోవైపు విజయ్ సేతుపతి బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో వరుస సినిమాలతో శరవేగంగా దూసుకెళుతున్నారు. 'ఏకే 64' లో అజిత్, విజయ్ సేతుపతి, రాఘవ లారెన్స్ ఒకే తెరపై కనిపిస్తే.. అది కేవలం కోలీవుడ్‌కే కాదు, పాన్ ఇండియా స్థాయిలోనే అత్యంత భారీ, క్రేజీ కాంబినేషన్ గా నిలుస్తుందని సినీ విశ్లేషకుల అభిప్రాయం.


# పవన్ కళ్యాణ్‌తో 'బ్రో 2'



**పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నలే తరువాయి**

పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ నటించిన 'బ్రో' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించలేదు. అయినప్పటికీ, దర్శకుడు సముద్రఖని 'బ్రో 2' తీయడానికి సిద్ధంగా ఉన్నానని, పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే సినిమా పట్టాలెక్కుతుందని ప్రకటించారు. ఈ వార్త పవన్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. 'ఓజీ 2' వంటి భారీ ప్రాజెక్టులున్న నేపథ్యంలో 'బ్రో 2' అవసరమా అని చర్చలు మొదలయ్యాయి.పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ కాంబినేషన్‌లో వచ్చిన ఫాంటసీ కామెడీ సినిమా 'బ్రో'. ఇది మామా అల్లుళ్లు కలిసి నటించిన ఫస్ట్ మూవీ. 'వినోదయ సితం' అనే తమిళ సినిమాకి ఇది రీమేక్. మాతృకను డైరెక్ట్ చేసిన సముద్రఖని.. కొన్ని మార్పుల చేర్పులతో తెలుగులో తెరకెక్కించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దీనికి స్క్రీన్ ప్లే అందించారు. 2023 జులై నెలాఖరున రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచింది. పవర్ స్టార్ అభిమానులకు కూడా ఈ సినిమా నచ్చలేదు. అందుకే కలెక్షన్స్ రాలేదు. అయితే అలాంటి చిత్రానికి సీక్వెల్ చేయడానికి స్క్రిప్ట్ రెడీ అయింది.అవును.. మీరు విన్నది నిజమే. 'బ్రో 2' సినిమా చేయడానికి డైరెక్టర్ కమ్ యాక్టర్ సముద్రఖని సిద్ధంగా ఉన్నారు. తమిళంలో తీస్తారో లేదో తెలియదు కానీ.. తెలుగులో మాత్రం పవన్ కళ్యాణ్ తోనే ఈ సీక్వెల్ తీయాలని ఫిక్స్ అయిపోయారు.

# వింటేజ్ స్టైల్లో ప్రభాస్ ?




పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కోసం రెబల్ స్టార్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు మారుతి రూపొందిస్తున్న ఈ హార్రర్ ఎంటర్టైనర్‌లో ప్రభాస్ వింటేజ్ స్టైల్లో కనిపించను న్నాడని ఇప్పటికే ఊహాగానాలు ఉన్నాయి. ఈ సినిమాను వచ్చే సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయాలని బృందం భావిస్తోంది. అయితే కొంతకాలంగా చిత్రానికి సంబంధించిన అప్డేట్స్ రాకపోవడంతో సినిమా మళ్లీ వాయిదా పడుతుందా అనే వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ మేకర్స్ వాటిని ఖండిస్తూ స్పష్టత ఇచ్చారు. సినిమా ఫస్ట్ కాపీ డిసెంబర్ 25 నాటికి రెడీ అవుతుందని, అలాగే అమెరికాలో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నట్లు తెలిపారు. ఇప్పుడు అయితే వరుసగా అదిరిపోయే అప్డేట్స్ ఇవ్వడానికి టీమ్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మొదటగా,రాజాసాబ్ ఫస్ట్ సింగిల్ విడుదల కానుంది. తమన్ ఇప్పటికే ఒక మాస్ అండ్ మెలోడియస్ ట్రాక్‌ను కంపోజ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ పాటను ఈ నెల మూడో వారంలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఆ తరువాత ప్రతి పది రోజులకు ఒక్కో సాంగ్ విడుదల చేస్తూ ప్రమోషన్స్ ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణ యించారు. అలాగే,న్యూ ఇయర్ స్పెషల్ గిఫ్టా సినిమా ట్రైలర్ విడుదల చేయాలనే ఆలోచనలో మారుతి ఉన్నాడట. ఇందుకోసం ప్రత్యేకంగా ఇంపాక్ట్ కలిగించే పవర్‌ఫుల్ ట్రైలర్ కట్ సిద్ధం చేస్తున్నారు. ఈ ట్రైలర్‌తోనే సినిమా పై అంచనాలను మరింత ఉద్ధృతం చేయాలని టీమ్ భావిస్తోంది.క్రిస్మస్ సందర్భంగా అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్, ఆపై జనవరి మొదటి వారంలో తెలుగురాష్ట్రాలలో భారీ స్థాయి ప్రీ రిలీజ్ కార్యక్రమం ప్లాన్ చేస్తుండగా, సినిమా మాత్రం చెప్పినట్టే జనవరి 9న వరల్డ్ వైడ్గా థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది.

# తారక్‌లో మార్పు సినిమా కోసమేనా?



గతకొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చల్లో మునిగిపోయారు. దానికి ప్రధాన కారణం ఆయన కొత్త లుక్! ఇటీవల తారక్ హాజరైన కొన్ని ఈవెంట్లలో ఆయన లుక్స్ వైరల్ అయ్యాయి. అందులో ఆయన చాలా సన్నగా కనిపించారు. దీనిని చూసి ఫ్యాన్స్? ఆశ్చర్యపోతూనే కొంత ఆందోళన కూడా వ్యక్తం చేశారు. చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో "ఎందుకు తారక్ ఇంత లీన్‌గా కనిపిస్తున్నారు?" "ఈ మార్పు సినిమా కోసమేనా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం తారక్ ప్రశాంత్?నీల్?తో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. తారక్ లుక్?ను దగ్గరుండి డిజైన్ చేయించుకుంటున్నారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ప్రశాంత్ పర్యవేక్షనలో డిజైనర్ తారక్ లుక్?ను ట్రిమ్ చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఇంకో షెడ్యూల్ షురూ కానున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపించనున్నారని సమాచారం. అతని స్టైలింగ్, బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఈ సినిమాకే పరిమితమని టీమ్ చెబుతోంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787